
'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15 సంచిక: 267

ఆదివారం 18-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 18-12-2022



మెహర్ జీత్ కౌర్

మైత్రేయ నిగమ్

ఈ పైలట్లు ఫైటర్లు

పోరాటాలంటే మక్కువ ఉన్నవారు ఏ సవాల్‌నైనా ఇట్టే అధిగమిస్తారు. ఫైటర్ జెట్ పైలెట్‌గా ఎంపికైన మైత్రేయ నిగమ్, మెహర్ జీత్ కౌర్‌లను చూస్తే ఆ మాట నూటికి నూరుపాళ్లు నిజం అంటారు. 22 మంది మహిళల్లో ఫైటర్లుగా ఎంపికైన వీరి ప్రతిభ, కృషి నవతరానికి స్ఫూర్తి.

హైదరాబాద్ శివార్లలోని దుండిగల్‌లో ఉన్న ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో (ఏఎఫ్ఏ) జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పెరేడ్ అది. వాయుసేనలో ఉన్న ఖాళీలు, శిక్షణ సమయంలో అభ్యర్థులు చూపించిన ప్రతిభ ఆధారంగా వారిని ఫైటర్లుగా ఎంపిక చేస్తారు. మొత్తం 164 మంది శిక్షణ పూర్తి చేసుకున్న ఫ్లయింగ్ ఆఫీసర్లు పట్టాలు పొందారు. వీరిలో 22 మంది మహిళలు ఉండగా మైత్రేయ నిగమ్, మెహర్ జీత్ కౌర్‌లు ఫైటర్ జెట్ పైలట్లుగా నిలిచారు. మైత్రేయ నిగమ్ ఆమె కుటుంబంలో మూడో తరం ఫైటర్.

వదలని కృషి

గ్రూప్ కెప్టెన్‌గా పదవీ విరమణ పొందిన పీకే నిగమ్ ప్రస్తుతం ఏవియేషన్ డొమైన్ సంస్థలో పని చేస్తుండగా, ఆయన కుమారుడు అమిత్ నిగమ్ వింగ్ కమాండర్ హోదాలో రిటైర్ అయి ఇండిగో విమానయాన సంస్థలో సీనియర్ కెప్టెన్‌గా పని చేస్తున్నారు. మైత్రేయ నిగమ్ ఢిల్లీలోనే విద్యాభ్యాసం పూర్తి చేశారు. అక్కడి ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో విద్యనభ్యసించారు. అహ్మదాబాద్‌లోని ముద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్స్‌లో (మికా) ఎంబీఏ కోర్సులో చేరారు. అదే సమయంలో తనకు ఆసక్తి ఉన్న వైమానిక దళంలోకి ఎంపికయ్యారు. 'మా తాత, తండ్రిని చూసి స్ఫూర్తి పొందాను. ఫైటర్ జెట్ పైలట్ కావాలనే ఆశయంతో కృషి చేశా. తమ లక్ష్యాన్ని సాధించడానికి ఎవరైనా అనునిత్యం శ్రమించాల్సిందే. వెంట వెంటనే విజయాలు లభించవు. కల నెరవేరాలంటే ఎన్నో అడ్డంకులు వస్తాయి. కానీ, ఆగిపోవద్దు. కృషిని మధ్యలోనే వదిలేయకుండా కష్టపడితే విజయం తథ్యం' అని చెబుతోంది మైత్రేయ.

పోరాటాలంటే ఇష్టం

ఢిల్లీకి చెందిన మెహర్ జీత్ కౌర్ బీఎస్సీ (కెమిస్ట్రీ) పూర్తి చేశారు. ఆది నుంచీ మెహర్‌కి మిలటరీ బలగాలు చేసే పోరాటాలంటే మక్కువ. దీంతో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్... ఏదో ఒకదాంట్లో చేరాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఏఎఫ్ఏలో శిక్షణలో ప్రతిభ చూపించి ఫైటర్ జెట్ పైలట్‌గా ఎంపికయ్యారు. 'జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు వెనక్కు రాకూడదు. మహిళలు ఈ విషయంలో మరింత పట్టుదలతో ఉండాలి. ఏ సాయుధ బలగంలో అయినా అతివలు దూసుకుపోగలరని గుర్తుంచుకోండి. బీదర్‌లో అదనపు శిక్షణ అనంతరం విధుల్లో చేరుతా' అని పేర్కొన్నారు.

– శ్రీరంగం కామేష్,
సిటీబ్యూరో, హైదరాబాద్

ఈ శిక్షణలో పాల్గొన్న కోమల్‌ప్రీత్‌కౌర్, సహజ్‌ప్రీత్‌కౌర్‌లు కూడా తమ శిక్షణ అనుభవాలను పంచుకున్నారు.



కఠినమైన శిక్షణ

ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో శిక్షణ ఎంతో కఠినంగా ఉంటుంది. ఇక్కడ శిక్షణ పొందే ప్రతి ఒక్కరూ నెవర్ గివిట్ అప్ ధోరణిలోనే ఉంటారు. స్త్రీ, పురుష తేడాలు ఉండవు. ప్రతి ఒక్కరూ విధుల్లో ఉన్నట్టుగానే శిక్షణలో పాల్గొనాలి. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, త్యాగాల కారణంగానే ఈ స్థాయికి చేరా. 12వ తరగతి వరకు సైన్స్ చదివినా డిగ్రీ మాత్రం ఆర్ట్స్‌లో పూర్తి చేశాను. నా తండ్రి రణ్‌బీర్ సింగ్ ఢిల్లీ కేంద్రంగా టెరిటోరియర్ ఆర్మీలో పని చేస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత హోదా అయిన సుబేదార్ మేజర్‌గా పని చేస్తున్నారు. ఆర్మీ జీవితాన్ని వారి ద్వారా ఇప్పటికే చూశాను. అందుకే వైమానిక దళాన్ని ఎంపిక చేసుకున్నా. ఎదగాలి, ఎగరాలనే కోరిక బలంగా ఉంది.

- సహజ్‌ప్రీత్ కౌర్,
అమృత్‌సర్



నావిగేటర్..

మా నాన్న గుర్దీప్ సింగ్ గుర్‌దాస్‌పూర్ సిటీ పోలీసు విభాగంలో అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు. తాత గురుబచన్ సింగ్ ఆర్మీలో పని చేసి పదవీ విరమణ పొందారు. వారు ఇచ్చిన ప్రోత్సాహం నన్ను ఈ స్థాయికి చేర్చింది. పంజాబ్‌లోని గుర్‌దాస్‌పూర్ నుంచే పన్నెండో తరగతి పూర్తి చేశాను. 2016లో భారత వాయుసేనలోకి ముగ్గురు మహిళా ఫైటర్లు తొలిసారిగా బాధ్యతలు స్వీకరించిన వార్త చూసి వారి బాటలోనే నడవాలనుకున్నాను. ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లి ఏఎఫ్ఏలో శిక్షణ పూర్తి చేసుకుని, నావిగేటర్‌గా ఎంపికయ్యాను.

- కోమల్ ప్రీత్ కౌర్,
పంజాబ్

ముగ్గులు పంపండి



ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1,
బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్:
muggulu.sakshi@gmail.com

23 చుక్కలు
3 వరుసలు
3కి నిలువు
నరిచుక్క





ఐశ్వర్య లక్ష్మి, కడప

11 చుక్కలు
6 వచ్చేవరకు





కె.అలేఖ్య
హైదరాబాద్

పాడ్‌కాస్ట్‌లో కడుపుబ్బా నవ్వించే జోక్స్ వినవచ్చు. కమ్మని సంగీతం వినొచ్చు... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! అయితే మహిళల ఆధ్వర్యంలోని కొన్ని పాడ్‌కాస్ట్‌లు మాత్రం ఎన్నో విషయాలను నీళ్లు నమలకుండా చర్చిస్తున్నాయి. మన గురించి, సమాజం గురించి ఆలోచించడానికి అవసరమైన ప్రేరణ ఇస్తున్నాయి...

సామాజిక స్వరం

సీరియస్ విషయాలే కాస్త సరదాగా!



నవ్య నందా, జయా బచ్చన్, శ్వేతానందా

సీరియస్ విషయాలను సీరియస్‌గానే మాట్లాడుకోవాలనే నిబంధన ఏమీ లేదు. నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా కూడా మాట్లాడవచ్చు. ఈ పాయింట్ దగ్గరే విజయం సాధించింది నవ్య నవేలీ నందా. నవ్య పాడ్‌కాస్ట్ 'వాట్ ది హెల్ నవ్య' శ్రోతలకు దగ్గర కావడానికి కారణం 'సీరియస్ విషయాలైనా సరే కాస్త సరదాగా మాట్లాడుకుందాం' అనే కాన్సెప్ట్.

ఈ పాడ్‌కాస్ట్‌కి సంబంధించిన ఒక కార్యక్రమంలో మూడు తరాలకు చెందిన నవ్య నందా, శ్వేతా నందా, జయబచ్చన్‌లు జీవితానికి సంబంధించిన భిన్నమైన కోణాల గురించి మాట్లాడారు. అయితే వారేమీ ఉపదేశం ఇచ్చినట్లు, ఉపన్యాసాలు ఇచ్చినట్లు ఉండదు. సరదాగా మాట్లాడుతున్నట్లుగానే ఉంటుంది. ఇరుగుపొరుగుతో సహజంగా సంభాషిస్తున్నట్లుగానే ఉంటుంది.

'నేను నవ్య అమ్మను మాట్లాడుతున్నాను. ఒక సరదా విషయం మీకు చెప్పుకోవాలని ఉంది' అంటూ తనను తాను పరిచయం చేసుకుంటుంది శ్వేతా నందా.

'నేను నవ్య నానీని. మీకు కొన్ని రహస్యాలు చెప్పాలని ఉంది' అని ఊరిస్తుంది జయబచ్చన్.

'త్రీ లేడీస్' 'త్రీ జెనరేషన్స్' 'త్రీ పర్‌స్పెక్టివ్స్' అంటూ వచ్చిన ప్రోమో ఆకట్టుకొని ఆసక్తి పెంచింది.

వ్యాపారం అనేది అనుకున్నంత సులువు కాదు. ఎంత దిగ్గజ వ్యాపారికైనా అడుగడుగునా పరీక్షలు ఎదురవుతుంటాయి. వాటిలో ఏ మేరకు ఉత్తీర్ణత సాధించారనే దానిపైనే వారి విజయం ఆధారపడి ఉంటుంది. 'నో సుగర్ కోట్' పాడ్‌కాస్ట్ ద్వారా వ్యాపారంలో ఎదురయ్యే సవాళ్లు, పోరాటస్ఫూర్తి, అనుసరించాల్సిన వ్యూహాలు...ఇలా ఎన్నో విషయాల గురించి చర్చిస్తుంది పూజా దింగ్రా. ఔత్సాహిక ఎంటర్‌ప్రెన్యూర్‌లతో పాటు ఎంటర్‌ప్రెన్యూర్‌గా రాణించాలనుకునేవారిని ఆకట్టుకుంటున్న పాడ్‌కాస్ట్ ఇది.

చెఫ్‌గా మంచి పేరు తెచ్చుకున్న పూజా సీజన్‌వన్‌లో ఎంతో మంది సక్సెస్‌ఫుల్ చెఫ్‌లు, ఫుడ్‌రైటర్స్‌ను ఇంటర్వ్యూ చేసింది. 'నల్లేరుపై నడక అనేది వాస్తవం కాదు. భ్రమ. ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిందే' అంటోంది పూజా.



పూజా దింగ్రా

మానసిక ఆరోగ్యంలాంటి సీరియస్ విషయాలతో పాటు బ్యాచ్‌లర్ పార్టీలాంటి తేలికపాటి విషయాల గురించి మాట్లాడటానికి 'రియల్ టాక్ విత్ స్మృతి నొటాని' పాడ్‌కాస్ట్ వేదిక అవుతుంది. స్మృతి మాట్లాడుతుంటే అప్పుడే పరిచయమైన ఫ్రెండ్ గలగలమని మాట్లాడుతున్నట్లుగానే ఉంటుంది. సోషల్ మీడియా ధోరణుల గురించి కూడా తనదైన శైలిలో వ్యాఖ్యానిస్తుంటుంది స్మృతి.

'ఫ్యాట్.సో?' ....పేరు ద్వారానే తన పాడ్‌కాస్ట్ లక్ష్యం ఏమిటో తెలియజేశారు పల్లవినాథ్, అమేయ నాగరాజ్. స్థూలకాయం వల్ల నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడే అమ్మాయిలు, ఆత్మన్యూనతకు గురయ్యేవారు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు నడిపిస్తుంది ఈ పాడ్‌కాస్ట్.

'మనల్ని మనం ప్రేమించుకున్నప్పుడు ఆత్మవిశ్వాసం దగ్గరవుతుంది. అదొక ఆయుధం అవుతుంది. అద్భుతమైన విజయాలు సాధించడానికి ఇంధనం అవుతుంది'....ఇలాంటి మాటలు ఎన్నో 'ఫ్యాట్.సో'లో వినిపిస్తాయి.

హెల్త్

ముక్కు స్రావాలూ ఆరోగ్య సూచికలే!



ముక్కుస్రావాల గురించి మాట్లాడటం, జనబాహుళ్యంలో దానికి ఉండే పేరుతో పిలవడం అంత సభ్యత కాదనే అభిప్రాయంతో దాని గురించి పెద్దగా మాట్లాడరు. అయితే ముక్కుస్రావం ఏ రంగుతో ఉందనే దాన్ని బట్టి ఆ వ్యక్తి ఆరోగ్యాన్ని చెప్పవచ్చంటున్నారు నిపుణులు. స్రావం ఏ రంగుతో ఉంటే ఎలాంటి సూచన అందుతుందో తెలిపే కథనం ఇది.

ఏ రంగుతో ఏ సూచన అంటే..?

రంగులేని స్వచ్ఛమైన స్రావం

- స్రావం స్వచ్ఛంగా ఉందంటే అందులో నీరు, ప్రొటీన్లు, కొన్ని లవణాలు ఉన్నాయని అర్థం.
- అలా ఉంటే ఆరోగ్యం పూర్తిగా నార్మల్ అని సూచన (ఒకవేళ పరిమాణం ఎక్కువగా ఉంటే జలుబు లేదా అలర్జీ ఉండి ఉండవచ్చు.)
- ముక్కులో ఉండే మ్యూకస్ అక్కడి తేమను, ముక్కు లోపలి పొరల లైనింగ్‌ను రక్షిస్తుంది. మంట (ఇరిటేషన్) రాకుండా కాపాడుతుంది.

తెలుపు

- ముక్కు దిబ్బడ వేసి, ముక్కురంధ్రాలు మూసుకుపోయి (నేసల్ కంజెష్చన్) ఉండవచ్చు. ముక్కు లోపలి పొరల్లో వాపు లేదా ముక్కు లోపలి కణజాలంలో మంట (నేసల్ టిష్యూ ఇరిటేషన్) ఉండవచ్చు.
- ముక్కులో కొద్దిగా ఇన్ఫెక్షన్ ఉండి ఉండవచ్చు.
- ముక్కులో అలర్జీల కారణంగా అలా ఉండవచ్చు లేదా డీహైడ్రేషన్‌ను సూచించవచ్చు.

పసుపుపచ్చ

- జలుబు కారణంగా దేహం జలుబుతో లేదా ఇతర ఇన్ఫెక్షన్‌తో పోరాడుతుండవచ్చు. మంట (ఇరిటేషన్)కు సూచన కావచ్చు.
- ఇన్ఫెక్షన్‌తో పోరాడి నశించిన తెల్లరక్తకణాలు... ఇలా పసుపు రంగుతో బయటపడతాయి.
- కచ్చితంగా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాల్సిన అవసరం లేదుగానీ... జబ్బుతో బాధపడుతున్న (సిక్) ఫీలింగ్ ఉండవచ్చు.

ఆకుపచ్చ

- మన వ్యాధినిరోధక శక్తి చాలా ఎక్కువగా పోరాడుతోందని అర్థం. స్రావాల్లో నశించిన తెల్లరక్తకణాలూ, ఇతరత్రా మరికొన్ని నశించిన కణాల సమూహమని అర్థం.
- సైనస్ ఇన్ఫెక్షన్ ఉన్నదనడానికి సూచన కావచ్చు. ఆకుపచ్చ స్రావాలు వరసగా 12 రోజులకు పైగా కనిపిస్తే డాక్టర్‌ను కలవాలనడానికి సూచన.

పింక్ / ఎరుపు

- ముక్కు స్రావాలు ఎండినట్లుగా కావడం, మంట (ఇరిటేషన్) రావడం, అక్కడి పొర కొద్దిగా దెబ్బతిన్నదనడానికి సూచన.
- ఈ పింక్ లేదా ఎరుపు రంగు... రక్తపు చారికకు సూచన.

బ్రౌన్

- ఆ ప్రాంతాల్లో రక్తస్రావమై అది ఎండిపోయినదనడానికి సూచన.
- ఆ రంగు పదార్థాన్ని (ముక్కుపొడం లాంటిది) దేన్నైనా పీల్చి ఉండవచ్చు.
- వెంటనే ప్రమాదకరం కాకపోయినా, అప్రమత్తంగా ఉండాలి. దగ్గు సమయంలోనూ బ్రౌన్ రంగు కళ్లె/గళ్ల పడితే బ్రాంకైటిస్‌కు సూచన కావచ్చని అనుమానించాలి. డాక్టర్‌ను సంప్రదించాలి.

నలుపు

- పొగతాగే అలవాటు ఉన్నవారై ఉండవచ్చు. కాలుష్యమూ కారణం కావచ్చు. డ్రగ్స్ తీసుకుని కూడా ఉండవచ్చు. దేహంలో ఫంగల్ ఇన్ఫెక్షన్‌కి సూచన కావచ్చు. ఈ సందర్భాల్లోనూ, పై సమస్యలేవీ కానప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాలి.

సెరెబ్రో వాస్కులార్ యాక్సిడెంట్స్!
చలికాలం మెదడుకు ముప్పు..!

చలికాలంలో చాలా ముప్పులు పొంచి ఉంటాయి. దెబ్బ చిన్నగా తగిలినా నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది. అలర్జీలు కనిపిస్తాయి. చర్మం పొడిబారి పగులుతుంటుంది. కీళ్లనొప్పులు పెరుగుతాయి. నిజానికివన్నీ చాలా చిన్న సమస్యలు. కానీ చాలా పెద్ద సమస్య... అందునా మెదడుకు సంబంధించిన ముప్పు ఒకటి పొంచి ఉంటుంది. అదే మెదడుకు కలిగే రిస్క్. దాని పేరే 'సెరెబ్రో వాస్కులార్ యాక్సిడెంట్'. సంక్షిప్తంగా దీన్ని సీవీఏగా చెబుతారు. సెరిబ్రో వాస్కులార్ యాక్సిడెంట్ (సీవీఏ) అంటే ఏమిటి, అదెందుకు వస్తుంది, దాని వల్ల వచ్చే అనర్థాలు, దాని నివారణ వంటి అనేక అంశాలపై అవగాహన కోసమే ఈ కథనం.

చలికాలంలో కొన్ని సమస్యలు బాగా పెరుగుతాయి. ఉదాహరణకు వాతావరణంలో తేమ తగ్గడం... చర్మం నుంచి ఆ తేమను వాతావరణం లాక్కోవడంతో చర్మం పగుళ్లు, అలర్జీలు ఎక్కువ. అలాగే చలి కారణంగా చర్మం ఉపరితలంలో రక్తనాళాలు కుంచించుకుపోయి రక్తప్రసరణ తగ్గడం (వాసో కన్‌స్ట్రిక్షన్) మాత్రమే కాదు... చర్మంలో ఉండే నాడీ కణాలు బాగా ఎక్కువగా పనిచేయాల్సి రావడంతో చిన్న చిన్న దెబ్బలకు సైతం నొప్పి తీవ్రంగా తెలుస్తుంటుంది. ఇవన్నీ ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టని మామూలు సమస్యలు. కానీ సెరెబ్రో వాస్కులార్ యాక్సిడెంట్స్ అనే ముప్పు వల్ల మాత్రం పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్), మెదడులో రక్తస్రావం (బ్రెయిన్ హెమరేజ్) వంటి తీవ్రమైన సమస్యలు వచ్చి అరుదుగా కొన్ని సందర్భాల్లో ప్రాణాలకూ ప్రమాదం తెచ్చిపెట్టవచ్చు.

సెరెబ్రో-వాస్కులార్ యాక్సిడెంట్స్ ఎందుకంటే...?

ముందుగా చెప్పుకున్నట్లుగా వాతావరణంలో తేమ (హ్యూమిడిటీ) తగ్గిపోవడంతో దాన్ని భర్తీ చేసుకునేందుకు పర్యావరణం మన దేహాల్లోని తేమను లాగేస్తుంది. (ఈ కారణంగానే చర్మంపొడిబారినట్లుగా కనిపించడం, గీరితే చారలు పడటం వంటివి సంభవిస్తాయి). అంతేకాదు వాతావరణం చల్లగా ఉండటంతో నీళ్ల తాగడమూ తగ్గిపోతుంది. ఇంకా సాయంత్రాలు, రాత్రుళ్లు, తెల్లవారుఝామున బాగా చల్లగా ఉండటంతో రక్తం వేగంగా ప్రవహించాల్సి వస్తుంది. దాంతో రక్తపోటు పెరుగుతుంది. ఇది మెదడులో రక్తస్రావానికి (బ్రెయిన్ హెమరేజ్)కి కారణం కావచ్చు. ఇక శీతకాలం బాగా చల్లగా ఉండటం వల్ల మనం నీళ్లు తాగడం బాగా తగ్గిపోతుంది. దాంతో రక్తం పలుచగా కాకుండా, చిక్కగా మారడంతోపాటు రక్తనాళాల్లో రక్తపు ఉండలు (క్లాట్స్) పెరుగుతాయి. ఫలితంగా ఈ క్లాట్స్ రక్తప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల కొన్నిసార్లు మెదడులో రక్తస్రావం (బ్రెయిన్ హెమరేజ్), మరికొన్ని సార్లు మెదడులో కీలకమైన భాగాలకు రక్తం అందక పక్షవాతం రావచ్చు. (ఇవే క్లాట్స్ గుండెకు సరఫరా చేసే రక్తనాళాల్లో వస్తే గుండెపోటు వచ్చే ప్రమాదమూ ఉంటుంది).

ముప్పును మరింత పెంచే అంశాలు...

దీనికి తోడు 'సీవీఏ' ప్రమాదాన్ని మరింత పెంచడానికి కొన్ని అంశాలు దోహదం చేస్తాయి. అవి... డయాబెటిస్, హైబీపీ, హై కొలెస్ట్రాల్, మూత్రపిండాల జబ్బులు, పొగతాగే అలవాటు వంటివి ఈ ముప్పును మరింత పెంచే అంశాలని చెప్పవచ్చు.

రెండు రకాలుగా 'సీవీఏ' అనర్థాలు...

మెదడులో ఏయే ప్రాంతాల్లో, ఏ రకంగా అనర్థాలు ఏర్పడ్డాయనే అంశం ఆధారంగా 'సీవీఏ'ని రెండు రకాలుగా చెప్పవచ్చు. మెదడులో రక్తస్రావమైతే దాన్ని ఇంట్రాసెరెబ్రల్ హేమరేజ్ (ఐసీహెచ్) అని, మెదడులోని రక్తనాళాల్లో రక్తపు ఉండలు ఏర్పడటం వల్ల పక్షవాతం వస్తే దాన్ని ఇస్కిమిక్ స్ట్రోక్ అని అంటారు.

నివారణ / చికిత్స :

ఇంతటి ప్రాణాపాయం తెచ్చిపెట్టే ఈ 'సీవీఏ'కు నివారణ చాలా తేలిక. ఈ సీజన్‌లో అన్నిటికంటే ముఖ్యంగా చేయాల్సింది నీళ్లు బాగా తాగుతూ ఉండటమే. దీనివల్ల దేహానికి హైడ్రేషన్ సమకూరుతుంది. వాటితో పాటు... ● గదిలో వెచ్చని వాతావరణంలో ఉండటం (ఒంటిని వెచ్చగా ఉంచుకోవడం) ● సమయానికి టాబ్లెట్లు (డయాబెటిస్, హైబీపీ, కొలెస్ట్రాల్, గుండెజబ్బుకు వాడే మందులు) తీసుకోవడం ● పొగతాగే అలవాటును పూర్తిగా మానేయడం ● అన్ని పోషకాలు ఉన్న సమతులాహారం తీసుకోవడం ● చక్కెరలు చాలా తక్కువగా తీసుకోవడం ● ఉప్పు చాలా చాలా పరిమితంగా మాత్రమే వాడటం ● క్రమం తప్పకుండా డాక్టర్ ఫాలో అప్‌కు వెళ్తుండటం ● మెదడుకు సంబంధించిన ఏ లక్షణం కనిపించినా తక్షణం హాస్పిటల్‌కు వెళ్లాలి. అక్కడ లక్షణాలను గమనించి, అవసరాన్ని బట్టి వైద్యులు తగిన చికిత్స అందిస్తారు.

లక్షణాలు: ● తలలో తీవ్రమైన నొప్పి, వాంతులు ● తల తిరగడం (డిజ్జినెస్) ● పూర్తిగా స్పృహ కోల్పోవడం. ఇవేగాక మరి కొన్ని లక్షణాలను (బీఈఎఫ్ఏఎస్‌టీ) అనే ఇంగ్లిష్ అక్షరాల కలబోతతో 'బీఫాస్ట్' గా చెప్పవచ్చు. అంటే... ● 'బీ' ఫర్ బ్యాలెన్స్ అంటే సరిగ్గా నడవలేక బ్యాలెన్స్ కోల్పోవడం ● 'ఈ' ఫర్ ఐస్ (కళ్లు) అంటే కళ్లు మసకలు బారడం ● 'ఎఫ్ ఫర్ ఫేస్ అంటే... ముఖంలో ఏదో ఒక వైపు జారిపోయినట్లుగా కావడం (పక్షవాతం లక్షణాల్లో ఒకటి) ● 'ఏ' ఫర్ ఆర్మ్స్ (భుజాలు) అంటే రెండు చేతుల్లో ఏదో ఒకటి బలహీనంగా మారడం పనిచేయకపోవడం ● 'ఎస్' ఫర్ స్పీచ్ అంటే మాట్లాడలేకపోవడం లేదా మాట ముద్దగా రావడం ● 'టీ' ఫర్ టైమ్ అంటే... అది అంబులెన్స్ అవసరమైన సమయం (టైమ్) అని అర్థం.



డా॥ ఎస్.పి.మాణిక్ ప్రభు
సీనియర్ కన్సల్టెంట్
న్యూరోసర్జన్

హెల్త్ టిప్

'టాడ్లర్స్ డయేరియా' అంటే?

పారాడే వయసు పిల్లలు... అంటే ఆర్నెల్ల వయసు నుంచి రెండు, మూడేళ్ల లోపు పిల్లల్ని టాడ్లర్స్ అంటారు. ఆ వయసు పిల్లల్లో వచ్చే నీళ్లవిరేచనాల్ని 'టాడ్లర్స్ డయేరియా అంటారు. ఈ కండిషన్ చాలా వరకు దానంతట అదే తగ్గిపోతుంది. అయితే ఇలాంటి పిల్లలకు ఇచ్చే ఆహారంలో కాస్తంత పీచుపదార్థాల మోతాదులు తగ్గించాలి. వాళ్లు తాగే పాలలో తీపిదనం ఎక్కువవుతున్నందున ఇలా జరిగే అవకాశముంది. అందుకే పాలలో (జ్యూస్‌ల వంటి వాటిల్లోనూ) చక్కెరని కొంతకాలం పాటు మానేయాలి. పాలు తాగే పిల్లలకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి. ఇలాంటి పిల్లలకు సరైన ఆహారం ఇవ్వడం, జింక్, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్లు, విటమిన్-ఏ పదార్థాలు ఉండే ఆహారాలు ఇవ్వాలి. అప్పటికీ తగ్గకపోతే వారికి రొటావైరస్ వల్లగానీ లేదా ఏదైనా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఇలా అవుతుందేమోనని అనుమానించి, వైద్యనిపుణులకు చూపించాలి. అప్పుడు వారి విరేచనాల సమస్యకు తగిన కారణాన్ని కనుగొని, అందుకు అనుగుణంగా డాక్టర్లు చికిత్స అందిస్తారు.



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 267

SUNDAY Special | ఆదివారం 18-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



మెస్సీ x ఫ్రాన్స్

నేడు దోహా వేదికగా ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అందరి కళ్లూ అర్జెంటీనా కెప్టెన్ మెస్సీపైనే ఉన్నాయి. డిఫెండింగ్ చాంపియన్ ఫ్రాన్స్ మరోసారి విశ్వవిజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది.


- వివరాలు 12లో



మరో 4 వికెట్లు...

తొలి టెస్టులో విజయానికి చేరువైన టీమిండియా.. శనివారం ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 272 పరుగులు చేసిన బంగ్లాదేశ్. మూడు వికెట్లు తీసి సత్తా చాటిన అక్షర్ పటేల్.

- వివరాలు 12లో



మన సైనికులకు సెల్యూట్

'మన సైనికులను ఎంత పొగిడినా తక్కువే. చైనా సైనికులను వీరోచితంగా తరిమికొట్టారు' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ప్రశంసించారు.

వివరాలు 6లో ▸



'మహా' నిరసన ర్యాలీ

బీఎస్ కోష్యారీని గవర్నర్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి భారీ నిరసన ర్యాలీ చేసింది.

వివరాలు 6లో ▸



సత్యసాయి జిల్లాలో క్షిపణుల తయారీ

దేశ రక్షణ రంగంలో కీలకమైన అధునాతన క్షిపణుల తయారీ కేంద్రాన్ని ఏపీలోని సత్యసాయి జిల్లాలో బీఈఎల్ ఏర్పాటు చేస్తోంది.

వివరాలు 13లో ▸



విశాఖపట్నానికి 'అమెజాన్'

అమెజాన్ సంస్థ విశాఖలో సిస్టమ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్, ఐటీ ఆధారిత సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతోంది.

వివరాలు 2లో ▸

రైతుకు సంపూర్ణ 'మద్దతు'

ధాన్యం సేకరణలో నూతన విధానంతో అన్నదాతలకు లబ్ధి

- టీడీపీ హయాంలో కొందరు మిల్లర్లు, దళారుల దోపిడీ
- ఫలితంగా రైతులకు ఎకరాకు రూ.6 వేలకు పైగా నష్టం
- ఇప్పుడు మిల్లర్లతో సంబంధం లేకుండా ఆర్బీకేల ద్వారా సేకరణ
- హమాలి కూలి, గోనె సంచులు, రవాణా ఖర్చుల కింద రూ.14.80 కోట్లు జమ
- ఇప్పటికే రూ.2,303 కోట్ల విలువైన 10.91లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- ఇందులో 21 రోజుల్లోపే రూ.752 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల్లో దాదాపు 75 శాతం సేకరణ పూర్తి
- గతంతో పోలిస్తే మద్దతు ధర పొందే రైతుల సంఖ్యలో భారీ పెరుగుదల



2లో

దళారుల దోపిడీ నుంచి విముక్తి



గతంలో ధాన్యం అమ్ముకోవాలంటే ఇబ్బంది పడేవాడిని. ఆర్బీకేల ద్వారా కల్లాల్లోనే ధాన్యం కొనుగోలు చేసి రైతుల ప్రమేయం లేకుండా మిల్లుకు పంపడం ఆనందంగా ఉంది. నేను రూ.3.75 లక్షల విలువైన 245 బస్తాల ధాన్యం ఆర్బీకే ద్వారా విక్రయించాను. కొందరు రైతులు బయటి వ్యక్తులకు అమ్మి బస్తాకు రూ.300 నష్టపోయారు. ఇప్పుడు బాధ పడుతున్నారు. ప్రతి ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో సకాలంలో పంటను అమ్ముకోగలుగుతున్నాం.

– సత్తి జగదీశ్వరరెడ్డి, రైతు, కృష్ణంపాలెం, తూర్పుగోదావరి జిల్లా

పూర్తి మద్దతు ధర దక్కింది



ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ ధాన్యం సేకరణ విధానంతో రైతుగా నాకు ఎంతో మేలు జరిగింది. నేను తొలిసారి పూర్తి మద్దతు ధర పొందాను. గతంలో ఎప్పుడూ బస్తాకు రూ.100- 200 తక్కువకు అమ్ముకునేవాడిని. ఈ సారి 3.5 ఎకరాల్లో పంట సాగు చేస్తే 95 క్వింటాళ్ల పంటను ఆర్బీకేలో విక్రయించాను. రూ.1.96 లక్షలు వచ్చింది. ఐదు రోజులు తిరక్కుండానే నా ఖాతాలో నగదు జమైంది. హమాలీ, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు కూడా ప్రభుత్వం ఇచ్చింది. వచ్చే పంటకు ముందుగానే డబ్బులు చేతిలోకి వచ్చాయి. గతంలో ఇంత వ్యవస్థ లేదు. ఎవరూ పట్టించుకునేవారు కాదు. అందుకే దళారులకు అమ్ముకునే వాళ్లం.

– డి.సాయి ప్రసాద్, రైతు, కొత్తపేట, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

'వెన్నెముక'పై విషపు రాత

- బీసీల సమగ్రాభివృద్ధిని చూసి ఓర్వలేని ఎల్లో బ్యాచ్
- నాడు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకున్న చంద్రబాబు
- ఇస్త్రీ పెట్టె, కత్తెర్లు ఇచ్చి ఇదే ఆదరణ అంటూ వంచన
- ప్రశ్నించిన బీసీలపై తోకలు కత్తిరిస్తా, తోలు తీస్తా అంటూ బెదిరింపు
- నేడు వెన్నెముక వర్గాలుగా తీర్చిదిద్దిన సీఎం వైఎస్ జగన్
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలకంటే ఎక్కువగా బీసీలకు మేలు

- వివరాలు 2లో

ఆకాశమే హద్దుగా ప్రతిభ చాటండి


- కేంద్ర మంత్రి రేణుకా సింగ్
- విజయవాడలో గిరిజన విద్యార్థుల జాతీయ క్రీడలు ప్రారంభం

13లో

చంద్రబాబు డైరెక్షన్.. బ్రహ్మారెడ్డి యాక్షన్

వాళ్లే దాడులు చేసి.. వాళ్లే ఆందోళన!

ప్రశాంత పల్నాడుపై 'పచ్చ' కుట్ర



- ప్రతిదానికీ రాజకీయ రంగు పులుముతున్న చంద్రబాబు
- ఫ్యాక్షన్ నేత జూలకంటి రాకతో మారిన పరిస్థితులు
- ఏడుగురిని వెంటాడి చంపించిన కేసులో ప్రథమ నిందితుడు
- నిన్నటి ఘటనతో కలిపి ఇతనిపై మొత్తం ఏడు కేసులు
- టీడీపీ ఉనికి పాట్ల రాజకీయంపై విస్తుపోతున్న ప్రజలు
- స్థానిక సంస్థల ఎన్నికల వరకు అంతా ప్రశాంతం
- పల్నాడు అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ
- అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తున్న ప్రతిపక్షం

సాక్షి, నరసరావుపేట: దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లు మాచర్ల ఘటనలో టీడీపీ వ్యవహరిస్తున్న తీరు ప్రజలను, రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరుస్తోంది. టీడీపీ వాళ్లే రాళ్లు, మారణాయుధాలతో దాడులకు పాల్పడి.. వైఎస్సార్‌సీపీ బీసీ నేతలను తీవ్రంగా గాయపరిచి.. పట్టణ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించి.. తీరా తమపైనే వైఎస్సార్‌సీపీ వర్గాలు దాడికి దిగాయని ఆందోళనలకు తెరలేపడం దిగజారుడు రాజకీయాలకు

మిగతా 3వ పేజీలో ▶

ప్రశాంతంగా మాచర్ల

పోలీసుల ఆధీనంలో పట్టణం.. 144 సెక్షన్ కొనసాగింపు

- వివరాలు 3లో

తెలంగాణలో ఆరుగురు దళితులు సజీవ దహనం!

- మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఇద్దరు మహిళలు
- శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాల జిల్లా వెంకటాపూర్‌లో ఘటన
- వివాహేతర సంబంధమే ఘాతుకానికి కారణమనే ఆరోపణలు
- బయట గడియపెట్టి.. పెట్రోల్ పోసి నిప్పుపెట్టి ఉంటారనే అనుమానాలు
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు

2లో

క్లుప్తంగా...

భవిష్యత్ భారత్‌దే..

- మరో ఐదేళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ
- గవర్నర్ హరిచందన్



సాక్షి ప్రతినిధి, విజయనగరం: ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగానున్న భారతదేశానిదే భవిష్యత్ అని, మరో ఐదేళ్లలో ఐదు ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటుందని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ విశ్వాసం వ్యక్తం చేశారు. విజయనగరంలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన వర్చువల్ విధానంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి నైపుణ్యం కలిగిన విద్యార్థుల భాగస్వామ్యం అవసరమన్నారు. నైపుణ్య విద్యను అందించడంలో సెంచూరియన్ వర్సిటీ ముందుందని ప్రశంసించారు. సెంచూరియన్ చాన్సలర్ డాక్టర్ దేవీప్రసన్న పట్నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి సేవ్లా నాయక్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించారు. సెంచూరియన్ అధ్యక్షుడు డాక్టర్ ముక్తికాంత్ మిశ్రా, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి.ఎస్.రావు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, ఒడిశా క్యాంపస్ వైస్ చాన్సలర్ డాక్టర్ సుప్రియా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నానికి 'అమెజాన్'

సాక్షి, విశాఖపట్నం/సాక్షి, అమరావతి: విశాఖపట్నంలో మరో ప్రముఖ ఐటీ సంస్థ ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే ఇన్ఫోసిస్, రాండ్‌స్టాడ్ తదితర పలు ప్రముఖ సంస్థలు విశాఖలో కార్యకలాపాలను ప్రారంభించగా.. తాజాగా అమెజాన్ సంస్థ.. డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. విశాఖలో సిస్టమ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్, ఐటీ ఆధారిత సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అమెజాన్ దరఖాస్తు చేసుకున్నట్లు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) ప్రకటించింది. ప్రాథమిక అనుమతులు మంజూరు చేశామని.. త్వరలోనే సంస్థ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఎస్‌టీపీఐ విశాఖ డైరెక్టర్ సీవీడీ రామ్‌ప్రసాద్ 'సాక్షి'కి వివరించారు. అమెజాన్ తొలి దశలో 120 సీటింగ్ సామర్థ్యంతో ఈ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని చెప్పారు. వచ్చే మూడేళ్లలో ఈ కేంద్రం ద్వారా రూ.184.12 కోట్ల ఐటీ ఎగుమతులు జరుగుతాయని ఆ సంస్థ ప్రతిపాదనలు పంపిందని తెలిపారు. దశలవారీ విస్తరణ అనంతరం.. ఉద్యోగుల సంఖ్య భారీగా పెరిగే అవకాశముందన్నారు. అమెజాన్ వంటి ప్రముఖ సంస్థ విశాఖలో అడుగు పెట్టడమనేది.. మరిన్ని కంపెనీల ఏర్పాటుకు ఊతమిస్తుందన్నారు. అలాగే పలు పెద్ద కంపెనీలు విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించడానికి చర్చలు జరుపుతున్నాయన్నారు. జనవరిలో విశాఖ కేంద్రంగా ఐటీ సదస్సు, ఫిబ్రవరిలో గ్లోబల్ టెక్నాలజీ సదస్సు జరగనున్న నేపథ్యంలో మరిన్ని ఐటీ కంపెనీలు రాష్ట్రంలో అడుగు పెట్టే అవకాశముందన్నారు.

ఎన్టీపీసీ సీఎస్సార్ విభాగానికి ఇండియా లీడర్‌షిప్ అవార్డు



అవార్డు అందుకున్న రుమాధిశర్మ, ప్రకాశరావు

పరవాడ: గిరిజన ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించినందుకు సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్సార్ విభాగానికి ప్రతిష్టాత్మకమైన ఇండియా లీడర్‌షిప్–2022 అవార్డు లభించింది. ఈ అవార్డును సంస్థ ఏజీఎం హెచ్‌ఆర్ రుమాధిశర్మ, సీఎస్సార్ విభాగం మేనేజర్ కె.ప్రకాశరావు శనివారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అందుకున్నారు. జి.మాడుగుల మండలంలో మారుమూల ప్రాంతాల్లో సింగిల్ టీచర్ లెర్నింగ్ సెంటర్లను నిర్వహించి మొదటి బ్యాచ్‌లో 346 మంది కొండు తెగకు చెందిన చిన్నారులను తీర్చిదిద్దింది. రెండో దశ ప్రాజెక్టు కింద చింతపల్లి మండలంలో మూడు కొత్త లెర్నింగ్ సెంటర్లను సంస్థ నిర్వహిస్తుందని సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్సార్ విభాగం మేనేజర్ ప్రకాశరావు చెప్పారు.

బీసీలంటే చంద్రబాబుకు ఎంత ప్రేమంటే.. తలా ఇస్త్రీ పెట్టె, కత్తెర ఇచ్చి ఇదే ఆదరణ అంటూ అవమానించేంత. ఓటేసేంత వరకు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, అమిత ప్రేమ ఒలకబోయటం, వారి ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత ఛీదరింపులు, అవమానాల పాలు చేయడం. బాబు వంచనకు తట్టుకోలేకపోయిన బీసీలు ఇదేమి ఆదరణ అని ప్రశ్నిస్తే.. 'మీ తోకలు కత్తిరిస్తా.. పిచ్చాటలు ఆడితే తోలుతీస్తా..' అంటూ కళ్లెర్రజేసి, వేలు చూపించి బెదిరించడం. ఆ చంద్రబాబుకు ప్రజలే అధికారాన్ని కత్తిరించి దీటైన బదులిచ్చారు.

నేడు.. వెనుకబడిన కులాలను అన్ని విధాలుగా అగ్రస్థానంలో నిలబెడుతూ వెన్నెముక కులాలుగా తీర్చిదిద్దుతున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తాత్కాలిక ఉపశమనాలతో సరిపెట్టకుండా బీసీలను ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దేలా సరికొత్త విప్లవానికి నాంది పలికారు సీఎం వైఎస్ జగన్. అందుకే బీసీలంతా వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకొని ఈరోజు సీఎం వైఎస్ జగన్‌కు అండదండగా నిలుస్తున్నారు.

టీడీపీ, ఎల్లో బ్యాచ్‌కు మాత్రం ఇది ఓ దురవస్థ. వాస్తవాలను జీర్ణించుకోలేని కడుపు మంట. వైఎస్ జగన్‌కు బీసీల మద్దతు కొనసాగితే చంద్రబాబుకు, టీడీపీకి పుట్టగతులుండవన్న ఏడుపు. అందుకే టీడీపీ, దాని ఎల్లో మీడియా విషం కక్కుతోంది. పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తోంది. తాజాగా 'పైసా పనికాలేదు.. పదవీ కాలం ముగిసిపోయింది' అంటూ ఈనాడు అబద్ధాలను వండి వార్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న బీసీల సమగ్రాభివృద్ధిని గమనిస్తే పచ్చ పత్రిక వంకర రాతల వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో అవగతమవుతుంది. రాజకీయ, ఆర్థిక, సామాజిక కోణంలో బీసీల పురోగతిపై వాస్తవాలు ఇవి..

సాక్షి, అమరావతి

'వెన్నెముక'పై విషపు రాత



బీసీల సాధికారతకు వైఎస్ జగన్ ప్రభుత్వం అనేక కార్యక్రమాల అమలు

- కేబినెట్లో 11 మంది మంత్రులు బీసీలే
- 136 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు
- దేవాలయాలు, మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్
- 50 శాతానికి పైగా ఉద్యోగాలు, నామినేటెడ్ పనులు బీసీలకు
- 5,05,32,725 మంది బీసీ లబ్ధిదారులకు రూ.1,63,344 కోట్లు ప్రయోజనం
- 38 బీసీ ఉప కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్రంపై ఒత్తిడి
- ఇవి ఎల్లో బ్యాచ్ జీర్ణించుకోలేని వాస్తవాలు
- ఎప్పటికీ చంద్రబాబు పదవిలోకి రాలేరన్న ఏడుపు
- అందుకే ఈనాడు విషపు రాతలు

ఫ్యాక్ట్ చెక్

బీసీల కోసం నిలబడటం అంటే ఇదీ..

దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో, ఏ బీసీ ముఖ్యమంత్రి సైతం చేయని విధంగా బీసీల పక్షాన నిలబడింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే. ఇది ఓ రికార్డు. అధికారంలోకి రాక ముందు బీసీల సమస్యల అధ్యయానికి కమిటీ వేసి వారి సూచనలను మేనిఫెస్టోలో చేర్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి హామీనీ అమలు చేశారు సీఎం వైఎస్ జగన్. బీసీల సమస్యల పరిష్కారానికి దేశంలోనే తొలిసారిగా శాశ్వత కమిషన్ వేసి కార్యదక్షతను చాటారు. చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ పార్లమెంట్‌లో ప్రైవేటు మెంబర్ బిల్లు పెట్టించిన ఘనత జగన్‌కే దక్కింది. 38 బీసీ ఉప కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, వారి సంక్షేమానికి రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణలో సైతం కులం కాలమ్ చేర్చి కుల జనగణన చేపట్టాలని, తద్వారా జనాభా (దమాషా) ప్రాతిపదికన బీసీల వాటా బీసీలకు కేటాయించి న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి చరిత్ర సృష్టించారు. బీసీల ప్రయోజనాల పరిరక్షణ, వారి అభ్యున్నతికి పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు చేస్తున్న కృషి మరువరానిది. తిరుమల ఆలయంలో సన్నిధి గొల్లలకు తలుపులు తెరిచే సంప్రదాయ హక్కును కల్పించి ఏడుకొండలస్వామిని సేవించుకొనేలా జీవో జారీ చేయడం విశేషం.

బీసీల సామాజిక సాధికారతకు బాటలు

రాష్ట్రంలో రాజకీయంగానూ బీసీలకు ప్రముఖ స్థానం కల్పించారు సీఎం జగన్. రాష్ట్ర మంత్రివర్గంలో ఏకంగా 11 మంత్రి పదవులు బీసీలకే ఇచ్చారు. ఇందులో ఒక ఉప ముఖ్యమంత్రి పదవి ఉంది. 136 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వారి అభ్యున్నతికి బాటలు వేశారు. దేవాలయాల ట్రస్టు బోర్డులు, మార్కెట్ కమిటీల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, వారికి ఉన్నత స్థానాలు కల్పించారు. నామినేషన్ పనుల్లోనూ 50 శాతం రిజర్వేషన్ల పద్ధతిలో బీసీలకు కేటాయించేలా తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేసి మరీ అమలు చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దాదాపు 1.30 లక్షల శాశ్వత ఉద్యోగాలు, మరో 54 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు, మరోవైపు ఆరోగ్య రంగం, అవుట్‌సోర్సింగ్ విభాగంలో దాదాపు లక్ష మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 2.60 లక్షల మంది వాలంటీర్లలో సగానికిపైగా బీసీలే కావడం గమనార్హం. ఇలా అనేక రంగాల్లో వారి బీసీల అభ్యున్నతికితో డ్పడి, తలరాతలు మార్చి, సామాజిక సాధికారతను సాధించి పెట్టారు సీఎం వైఎస్ జగన్.

సంక్షేమంలోనూ సగానికి మించి..

రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న వెనుకబడిన వర్గాలకు పదవుల్లోనే కాదు. సంక్షేమంలోను సగానికిపైగా అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయ నిర్మాతగా వారి మన్ననలు అందుకుంటున్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్ నవరత్నాలతో బీసీల్లో నవోదయం తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల ద్వారా బీసీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా గణనీయమైన లబ్ధి చేకూరింది. ఏలూరు బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా బీసీ సబ్‌ప్లాన్‌కు ప్రతి యేటా రూ.15 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.75 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి అంతకు మించి ఖర్చు చేస్తున్నారు. గడిచిన మూడున్నరేళ్లలో ఒక్క బీసీలకే డీబీటీ (ప్రత్యక్షంగాను), నాన్ డీబీటీ (పరోక్షంగాను) ద్వారా ఏకంగా రూ.1.63 లక్షల కోట్లు లబ్ధిని చేకూర్చి రికార్డు సృష్టించారు.

2019 జూన్ నుంచి ఈ ఏడాది నవంబర్ వరకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ఖర్చు చేసిన మొత్తాన్ని గమనిస్తే ఏకంగా 51 శాతంపైగా నిధులు బీసీలకు దక్కడం విశేషం. రాష్ట్రంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మొత్తం 10,20,17,931 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ.3,19,227.86 కోట్ల ప్రయోజనం కలిగితే వారిలో 5,05,32,725 మంది బీసీ లబ్ధిదారులకు రూ.1,63,344 కోట్లు లబ్ధి కలిగింది. ప్రత్యక్షంగా (డీబీటీ) 7,46,80,150 లబ్ధిదారులకు రూ.1,77,585.51 కోట్లు లబ్ధి కలిగితే వారిలో బీసీలు 3,72,56,695 మందికి రూ.85,915.06 కోట్లు ప్రయోజనం కలిగింది. పరోక్షంగా 2,73,37,781 లబ్ధిదారులకు రూ.1,41,642.35 కోట్లు లబ్ధి కలిగితే వారిలో బీసీలు 1,32,76,030 మందికి రూ.77,429.10కోట్ల ప్రయోజనం కలిగింది.

దగా చేసిన బాబుకు ఈనాడు బాకా ఊదుతోంది

ఇవి ఎల్లో బ్యాచ్ జీర్ణించుకోలేని వాస్తవాలు. చంద్రబాబు 14 ఏళ్లే కాదు.. ఎన్నాళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా, బీసీలకు మేలు చేయడానికి మనసు రాదన్నది సత్యం. ఇందులో పదో వంతు మేలు కూడా చేయలేరన్నది నిజం. అందుకే చంద్రబాబు హయాంలో బీసీలు దగా పడ్డారన్నది సుస్పష్టం. మేలు చేయాలన్న చిత్తశుద్ధి లేక ఆదరణ పేరుతో ఇస్త్రీ పెట్టెలు, కుట్టు మిషన్లు, షేవింగ్ కిట్లు, పనిముట్లు ఇచ్చి బీసీలను బురిడీ కొట్టించారు. బీసీలకు 2014లో చంద్రబాబు 114 హామీలు ఇచ్చి పది శాతం కూడా అమలు చేయకుండా దగా చేశారు. వ్యవసాయ రుణాలు, డ్వాక్రా అక్క చెల్లెమ్మల రుణాలను మాఫీ చేస్తానని దగా చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఒక ప్రహసనంగా మార్చారు. కేజీ నుంచి పీజీ వరకు బీసీ పిల్లలకు ఉచిత చదువులను అటకెక్కించారు. ప్రధానంగా బీసీ సబ్‌ప్లాన్ తెచ్చి ఏడాదికి రూ.10 వేల కోట్లు చొప్పున రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తానని నమ్మించిన బాబు కనీసం రూ.20 వేల కోట్లు ఖర్చు చేయకుండా వంచించారు. అప్పట్లో ఇంటికో ఉద్యోగమని, ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి అని నమ్మబలికి మోసం చేశారు. బీసీల వెన్నెముక విరిచారు. ఇప్పుడు బడుగువర్గాల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బీసీలకు చేస్తున్న మేలు చూసి ఈనాడు వెన్నులో వణుకు పుట్టింది. జన్మలో చంద్రబాబు సీఎం కాలేరన్న నిజం నెత్తికెక్కడంతో జగన్ ప్రభుత్వంపై విషం చిమ్ముతోంది. బీసీలను అడుగడుగునా దగా చేసిన చంద్రబాబును భుజాన వేసుకుంది. మరోమారు బీసీలను మభ్యపెట్టి, సాధికారితను దెబ్బకొట్టి, చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే వారిగా మార్చాలని అబద్ధపు వార్తలు రాస్తోంది. అయినప్పటికీ, ప్రజలు వాస్తవాలు గ్రహించారు. ఈనాడు వంకర రాతలను నమ్మేస్థితిలో లేరు. ఇది పచ్చి నిజం.

రైతుకు సంపూర్ణ 'మద్దతు'

సాక్షి, అమరావతి: గత ప్రభుత్వంలో రైతులకు దక్కాల్సిన మద్దతు ధరను కాజేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం రైతు ఒక్క గింజ కూడా నష్టపోకుండా కాపు కాస్తోంది. రైతు కల్లంలో ధాన్యం ఆరబోసిన దగ్గర నుంచి మిల్లుకు తరలించేంత వరకు ప్రభుత్వమే అన్నీతానై అండగా నిలుస్తోంది. ధాన్యం సేకరణలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు రైతు చెంతకే మద్దతు ధరను తీసుకెళ్లాయి. సాగుదారుల్లో ఎక్కువగా ఉండే చిన్న, సన్నకారు రైతులకు మరింత మేలు చేస్తూ గోనె సంచుల వినియోగ చార్జీల నుంచి హమాలీల కూలి, రవాణా ఖర్చుల వరకు ప్రభుత్వమే భరిస్తోంది. వీటి కింద ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు రూ.14.80 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసి వారికి ఖర్చుల భారాన్ని తగ్గించింది.

35 లక్షల టన్నుల సేకరణ అంచనా

ఈ ఖరీఫ్‌లో 85.58 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేశారు. ఈ మొత్తం దిగుబడిలో రైతులు తమ కుటుంబ, విత్తన అవసరాల కోసం 20–30 శాతం వరకు ధాన్యాన్ని నిల్వ చేసుకుంటారు. మిగిలిన 70 శాతం మార్కెట్‌కు వస్తుంది. ఇందులో 20–30 శాతం వరకు ఫైన్ వెరైటీలు (సన్నరకాలు) ఉంటాయి. వీటికి బహిరంగ మార్కెట్‌లో మంచి రేటు దొరుకుతుంది. మిగిలిన 40–50 శాతం సాధారణ రకాలను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది. ఈ క్రమంలోనే 3,216 ఆర్బీకేల ద్వారా 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ అంచనాగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 1.93 లక్షల మంది రైతుల నుంచి రూ.2,303 కోట్ల విలువైన 10.91 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. ఇందులో 83 వేల మంది రైతులకు 21 రోజుల్లోపే రూ.752 కోట్లు చెల్లింపు చేసింది. ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు కృష్ణాలోనూ 75 శాతం వరకు ధాన్యం సేకరణ పూర్తయింది. ఇప్పుడిప్పుడే శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరులో కోతలు, నూర్పిడులు వేగం పుంజుకున్నాయి.

గతంలో కంటే మిన్నగా..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 లక్షల మంది రైతుల నుంచి రూ.43 వేల కోట్ల విలువైన 2.65 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ప్రస్తుత ప్రభుత్వం మూడున్నరేళ్లలోనే 26.63 లక్షల మంది రైతుల నుంచి రూ.50,825 కోట్ల విలువైన 2.71 కోట్ల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఇక్కడ గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రస్తుతం మద్దతు ధర పొందుతున్న రైతులు అధికంగా ఉండటం విశేషం. ప్రభుత్వ పారదర్శక విధానాలు, మిల్లర్లు, దళారుల దోపిడీకి పూర్తిగా అడ్డుకట్ట వేయడంతో రైతులు సంతోషంగా మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయిస్తున్నారు.

మిల్లర్ల ప్రమేయానికి స్వస్తి

ఇన్నేళ్ల ధాన్యం సేకరణ చరిత్రలో ప్రభుత్వం తొలిసారిగా మిల్లర్ల ప్రమేయానికి స్వస్తి పలికింది. ఆర్బీకే సిబ్బంది ఆధ్వర్యంలో ధాన్యం తూకం వేసి, ఎఫ్‌టీవో (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్) జనరేట్ చేసిన తర్వాత మద్దతు ధర ఒక్క రూపాయి కూడా తగ్గకుండా జమయ్యేలా చర్యలు చేపడుతోంది. మిల్లుకు చేరిన ధాన్యంపై మిల్లరు అభ్యంతరం వ్యక్తం చేస్తే పరిష్కరించేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఫలితంగా ఆర్బీకే ఫైనల్ చేసిన తేమ శాతానికి, బరువుకు మిల్లరు కట్టుబడాల్సిన పరిస్థితిని తీసుకొచ్చి రైతులకు పూర్తి మద్దతు ధరను అందిస్తోంది. ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు, కృష్ణాలోనూ కొన్ని చోట్ల మిలర్లు రైతులను నేరుగా పిలిపించి తేమ శాతం పేరుతో ధాన్యం కోత పెట్టే ప్రయత్నం చేయడంతో పౌర సరఫరాల సంస్థ అధికారులు వారిని కస్టమ్ మిల్లింగ్ రైస్ నుంచి బ్లాక్ లిస్టులో పెడతామని గట్టిగా హెచ్చరించారు. ధాన్యం సేకరణతో పాటు రైతులకు పూర్తి మద్దతు కల్పనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో జిల్లాల్లో కలెక్టర్లు, జేసీలు సైతం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. చాలా వరకు ధాన్యం కోతలు యంత్రాలపై చేస్తుండటంతో పంట వేగంగా బయటకు వస్తోంది. తేమ శాతం నిర్దిష్ట ప్రమాణం 17 కంటే ఎక్కువగా ఉంటే రెండు, మూడు రోజులు ఆరబెట్టాక ఆర్బీకే సిబ్బంది ధాన్యాన్ని మిల్లుకు తరలించి రైతులకు మేలు చేసేలా పని చేస్తున్నారు.

2014–15లో అప్పటి ప్రభుత్వం రెండు సీజన్లలో కలిపి 1.18 లక్షల మంది రైతుల నుంచి 40.62 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ఇందు కోసం రూ.5,583 కోట్లు చెల్లింపులు చేసింది. ఇక్కడ సగటున ఒక్కో రైతు నుంచి సేకరించిన ధాన్యం 34.42 టన్నులు. చిన్న, సన్నకారు రైతులు అధికంగా ఉన్న రాష్ట్రంలో ఒక్కో రైతు నుంచి ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయడం ఎలా సాధ్యం? అంటే ఇక్కడ దళారులే రైతుల పేరిట ప్రభుత్వానికి ధాన్యం విక్రయించి మద్దతు ధరను కొట్టేశారన్నది సుస్పష్టం. 2015–16లోనూ అంతే. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

గతంలో రైతుల పేరుతో దోపిడీ

గతంలో పేరుకే ప్రభుత్వం ధాన్యం సేకరణ జరిపేది. రైతులకు మద్దతు ధర పేరుతో దళారులకు, కొందరు మిల్లర్లకు దోచిపెట్టేవారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని బస్తాకు (75 కేజీల) మద్దతు ధర కంటే రూ.200 వరకు తగ్గించి ఇచ్చేవారు. ఇలా ఎకరానికి తక్కువలో తక్కువ 30 నుంచి 33 బస్తాల దిగుబడి వేసుకున్నా.. రూ.6వేలకు పైగా ప్రత్యేక్షంగా రైతులు నష్టపోయేవారు. తేమ శాతం పేరుతో ఇష్టమొచ్చినట్టు కోత పెట్టేవారు. ఇలా రైతుల నుంచి దళారులు కొన్న ధాన్యం తిరిగి ప్రభుత్వం దగ్గరకు వచ్చేది. మద్దతు ధరను రైతుల పేరుతో దళారులు బొక్కేసేవారు.

మద్దతు ధర పొందిన రైతులు (గత ప్రభుత్వంలో)

ఏడాది	రైతుల సంఖ్య (లక్షల్లో)
2014-15	1.18
2015-16	2.73
2016-17	5.28
2017-18	4.97
2018-19(రబీ)	3.82
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో	
2018-19(ఖరీఫ్)	1.90
2019-20	6.77
2020-21	8.03
2021-22	8.09
2022-23(ఇప్పటికి)	1.82

మిల్లర్లు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ధాన్యం సేకరణలో మిల్లర్లు నిబంధనలు అతిక్రమిస్తే బ్లాక్ లిస్టులో పెడుతున్నాం. క్షేత్ర స్థాయిలో కలెక్టర్లు, జేసీలు కూడా ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నారు. మిల్లరు దగ్గర తేమ శాతంలో తేడా వచ్చే అవకాశం లేదు. ఆర్బీకే ఫైనల్ చేసిందే మిల్లరు తీసుకోవాలి.

– వీరపాండియన్, ఎండీ, పౌర సరఫరాల సంస్థ

రైతులు మిల్లర్ల దగ్గరకు వెళ్లొద్దు



రైతులు ఆర్బీకేల్లో ధాన్యం విక్రయించిన తర్వాత మిల్లరు దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఏమైనా సమస్యలు వస్తే ఆర్బీకే సిబ్బంది, కస్టోడియన్ అధికారి చూసుకుంటారు. రైతులకు ఎఫ్‌టీవో జనరేట్ అయిన తర్వాత అందులో చూపించిన మొత్తం ఎట్టి పరిస్థితుల్లో రైతు ఖాతాలో జమవుతుంది. నిబంధనల ప్రకారం ధాన్యం ఉంటే ఎక్కడా ఒక్క రూపాయి కూడా మద్దతు ధర తగ్గనివ్వం.

– హెచ్.అరుణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ కమిషనర్

పద్మనాభం మండల మహిళా సమాఖ్యకు జాతీయ పురస్కారం

ఉత్తమ పనితీరుతో ద్వితీయ స్థానం



అవార్డు అందుకుంటున్న సమాఖ్య ప్రతినిధులు లక్ష్మి, సంతోషి, డీఆర్‌డీఏ పీడీ శోభారాణి

పద్మనాభం(భీమిలి): పద్మనాభం మండల మహిళా సమాఖ్యకు జాతీయస్థాయి పురస్కారం లభించింది. ఏటా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సమాఖ్యలకు ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ ఈ అవార్డులను ప్రదానం చేస్తుంది. 2022 ఏడాది గానూ, దేశంలోని 20 రాష్ట్రాల నుంచి 320 మహిళా సమాఖ్యలు ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో సంఘాల పనితీరు, ఆస్తులు సేకరణ, వనరుల అందుబాటు, పరిపాలన, లాభాల ఆర్జన వంటి అంశాల్లో పద్మనాభం మండల మహిళా సమాఖ్య ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. పద్మనాభం మండలంలో 1,424 స్వయం సహాయక సంఘాలు ఉండగా, వీటిలో 1,217 సంఘాలు ఏ గ్రేడులో ఉన్నాయి. గతేడాది బ్యాంక్ లింకేజీ కింద నిర్దేశించిన రూ.35 కోట్లు, స్త్రీనిధి కింద రూ.6 కోట్లు, సామాజిక పెట్టుబడి నిధి ద్వారా రూ.1.29 కోట్ల రుణాలను స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేశారు. మహిళా రైతులతో 110 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటుచేశారు. ఏడాదికి మండల మహిళా సమాఖ్యకు రూ.4.50 లక్షల మిగులు ఆదాయం సమకూరుతోంది. మరోవైపు స్త్రీ, పురుష వివక్ష లేకుండా అందరూ సమానమని గ్రామైక్య సంఘాలు ప్రత్యేక కమిటీల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఈ అంశాలను పరిగణలోని తీసుకుని జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శనివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు చేతుల మీదుగా పద్మనాభం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పొన్నాడ లక్ష్మి, కోశాధికారి సంతోషి, డీఆర్‌డీఏ పీడీ శోభారాణి, పద్మనాభం వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం వి.ప్రభాకర్ ఈ అవార్డును అందుకున్నారు.

శరత్‌చంద్రారెడ్డి బెయిల్‌పై విచారణ వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో శరత్‌చంద్రారెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. శనివారం రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో శరత్‌చంద్రారెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగ్గా.. ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబాల్, సిద్ధార్థ లూత్ర వాదనలు వినిపించారు. కేసు కీలక దశలో ఉందని.. దర్యాప్తు జరుగుతున్నందున శరత్‌చంద్రారెడ్డికి బెయిల్ ఇవ్వకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం వెనుక పెద్ద కుట్ర ఉందని.. పక్కా సాక్ష్యాలు, ఆధారాలు సేకరించామని ఈడీ న్యాయవాదులు తెలిపారు. రూ.వందల కోట్ల లంచాలు చేతులు మారాయని.. కీలక వ్యక్తుల సన్నిహితులకు ఆ ముడుపులు ముట్టాయని వివరించారు.

పరిశోధనల్లోనూ అగ్రగామి కావాలి

కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా

సాక్షి, హైదరాబాద్: ప్రపంచ ఫార్మసీ రాజధానిగా ఎదిగిన భారత్.. శాస్త్ర పరిశోధనల రంగంలోనూ అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగేందుకు కృషి చేస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా తెలిపారు. ప్రపంచ జనాభా తీసుకునే ప్రతి ఆరు మాత్రల్లో ఒకటి భారత్‌లో తయారవుతోందని.. అగ్రరాజ్యం అమెరికా విషయానికి వస్తే ప్రతి నాలుగు మాత్రల్లో ఒకటి ఇక్కడ తయారైన జెనరిక్ మాత్ర అని ఆయన వెల్లడించారు. శనివారం హైదరాబాద్ శివారులోని జినోమ్ వ్యాలీలో వంద ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ''నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయో మెడికల్ రీసెర్చ్''ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధన రంగంలో అగ్రగామిగా మారేందుకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల పరిశోధనశాలల్లో ప్రైవేట్ రంగం కూడా పరిశోధనలు నిర్వహించేందుకు అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో అవసరాన్ని బట్టి ప్రైవేట్ సంస్థల్లోని సౌకర్యాలను వాడుకునేందుకు ప్రభుత్వ సంస్థలకూ అవకాశం ఉండేలా చూస్తామని చెప్పారు. ఈ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిపారు. పరిశోధనలకు పెద్ద ఎత్తున వేర్వేరు జాతుల జంతువులు అవసరమవుతాయని, నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయో మెడికల్ రీసెర్చ్ ఈ అవసరాన్ని తీరుస్తుందని వివరించారు. ఇది దేశంలోనే అతిపెద్ద వ్యవస్థ అని, ఎలుకలు మొదలుకొని గుర్రాల వరకూ పలు రకాల జంతువులను పెంచి పోషించేందుకు ఇక్కడ ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణ

ఆరుగురు దళితులు సజీవ దహనం!

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: శుక్రవారం అర్ధరాత్రి.. అంతా గాఢనిద్రలో ఉన్నారు.. ఇంట్లో ఒక్కసారిగా మంటలు మొదలయ్యాయి.. కొద్దిసేపట్లోనే ఇల్లంతా వ్యాపించాయి. పొగ, ఊపిరాడని పరిస్థితి.. ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు సజీవదహనం అయ్యారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామక్రిష్ణాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ ఎమ్మెల్యే కాలనీలో ఈ ఘటన జరిగింది. పెంకుటింట్లో నిద్రిస్తున్న మాసు శివయ్య (47), ఆయన భార్య రాజ్యలక్ష్మి అలియాస్ పద్మ (42), సింగరేణి కార్మికుడు శనిగరపు శాంతయ్య అలియాస్ సత్తయ్య (54), నెమలికొండ మౌనిక (30), ఆమె కుమార్తెలు ప్రశాంతి (3), హిమబిందు (13నెలలు) మంటల్లో కాలిపోయారు. వీరంతా దళితులు కావడం, ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టినట్టుగా ఆధారాలు ఉండటంతో కలకలం రేగింది. వివాహేతర/సహజీవన సంబంధం నేపథ్యంలోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఇంట్లో మొత్తం మూడు గదులు ఉండగా.. ఒక గదిలో ముగ్గురి, మధ్యలో గదిలో ఒకరి, మూడో గదిలో మరో ముగ్గురి మృతదేహాలను గుర్తించారు. ఇంట్లో ఉన్న ఇనుప బీరువా, గ్యాస్ సిలిండర్, వంట సామగ్రి, వస్త్రాలు అన్నీ పూర్తిగా దహనమైపోయాయి.

పెట్రోల్ క్యాన్లు.. కారంపొడి

డీసీపీ అఖిల్ మహాజన్, ఏసీపీ తిరుపతిరెడ్డి, మందమర్రి, బెల్లంపల్లి టౌన్ సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు ఘటనా స్థలానికి వచ్చారు. ఫోరెన్సిక్, క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేయగా.. ఇంటి వెనుకాల ఉన్న రోడ్డు నుంచి జైపూర్ మండలం రసూల్‌పల్లి వైపు పరుగెత్తింది. ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. శివయ్య కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే 'డ్రీమ్ వాల్'

ఏయూ క్యాంపస్: విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన 'డ్రీమ్ వాల్'ను ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి ప్రారంభించారు. ఆయన శనివారం ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. డ్రీమ్ వాల్‌ను ప్రారంభించిన అనంతరం నారాయణమూర్తి మాట్లాడుతూ.. తాను అనేక దేశాలను సందర్శించానని, ఎక్కడా ఇలాంటిది చూడలేదన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే విధంగా.. డ్రీమ్ వాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడే జన్మించి.. విద్యాభ్యాసం చేసి.. ఉన్నతంగా ఎదిగిన జీఎంఆర్ సంస్థల చైర్మన్ జీఎం రావు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారన్నారు. అనంతరం జీఎంఆర్ సంస్థల చైర్మన్ జీఎం రావు మాట్లాడుతూ.. కష్టాలను చూసి ఎప్పుడూ భయపడవద్దని సూచించారు. తామంతా అలాంటి కష్టాలను ఎదుర్కొనే.. ఎదిగామన్నారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు.

డ్రీమ్‌వాల్ ప్రత్యేకతలు..

విద్యార్థులు భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో వైస్ చాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ డ్రీమ్ వాల్‌ను ఏర్పాటు చేశారు. 80 అడుగుల వెడల్పు, 12 అడుగుల ఎత్తు కలిగిన గోడపై.. రతన్ టాటా, సుందర్ పిచాయ్, స్టీవ్ జాబ్స్, అజీమ్ ప్రేమ్‌జీ, సత్య నాదెళ్ల, ఎలాన్ మస్క్, మార్క్ జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్, బి.వి.మోహన్‌రెడ్డి, శివ నాడార్ తదితర ప్రముఖులు, వివిధ సంస్థల సీఈవోలు, శాస్త్రవేత్తల చిత్రాలను ఏర్పాటు చేశారు. వీరి ఫొటోల మధ్యలో ఒక అద్దాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు మెట్లు ఎక్కి డ్రీమ్ వాల్ దగ్గరకు వెళ్లగానే.. ప్రపంచ ప్రముఖ వ్యక్తుల మధ్యలో ఉన్న అద్దంలో తమ ముఖాన్ని చూసుకునే విధంగా దీనిని తీర్చిదిద్దారు.



విశాఖ ఏయూలో ప్రారంభించిన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి

క్లుప్తంగా...

సుబ్బారావు కుటుంబానికి అండగా ఉంటాం

- వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుటుంబానికి రాష్ట్ర మంత్రుల భరోసా
- రూ.10 లక్షల చెక్కు అందజేత



సుబ్బారావు భార్య కనకదుర్గకు రూ.10లక్షల చెక్కు అందజేస్తున్న మంత్రులు

పెంటపాడు: ఆపదలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం పడమరవిప్పర్రు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త యడవల్లి సుబ్బారావు ఈ నెల ఏడో తేదీన విజయవాడ జయహో బీసీ గర్జన సదస్సుకు వెళ్లి అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సుబ్బారావు కుటుంబానికి వైఎస్సార్‌సీపీ తరఫున సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రులు శనివారం చెక్కును సుబ్బారావు భార్య కనకదుర్గకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్బారావు మృతితో పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందన్నారు. అన్ని విధాలా సుబ్బారావు కుటుంబానికి తాము నిత్యం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సగర్ల కార్పొరేషన్ డైరెక్టర్ కర్నాటి కన్నయ్య, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపత్‌రావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీల వెన్నుపోటుదారుడు చంద్రబాబు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి
- టీడీపీ బీసీ నేత రాచాల రవికుమార్ యాదవ్ వైఎస్సార్‌సీపీలో చేరిక



మంత్రి కాకాణి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రాచాల రవికుమార్‌యాదవ్

వెంకటాచలం: రాష్ట్రంలోని బీసీలను అన్ని విధాలా మోసం చేసి బీసీల వెన్నుపోటుదారుడిగా చంద్రబాబు గుర్తింపు తెచ్చుకున్నాడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని చెముడుగుంట వద్దనున్న ప్రిడ్స్ కల్యాణ మండపంలో శనివారం టీడీపీ సీనియర్ బీసీ నేత, మాజీ జెడ్పీటీసీ రాచాల రవికుమార్‌యాదవ్‌తోపాటు, ఆయన అనుచరులు వందలాది మంది మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి కాకాణి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు రాచాల రవికుమార్‌యాదవ్ వైఎస్సార్‌సీపీలో చేరిక సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి చెముడుగుంట ప్రిడ్స్ కల్యాణ మండపం వరకు మోటార్ బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఏపీపై కేంద్రం వివక్ష

- ప్రత్యేక హోదా ఇవ్వకుండా దాటవేస్తోంది
- ఇదే అంశంపై లోక్‌సభలో నిరసన తెలిపాం
- వైఎస్సార్‌సీపీ ఎంపీ భరత్‌రామ్



రాజమహేంద్రవరం రూరల్: ఏ రాష్ట్రంపైనా లేని విధంగా ఏపీపై కేంద్రం తీవ్ర వివక్ష చూపుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ భరత్‌రామ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజమహేంద్రవరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, రావాల్సిన నిధులు, ప్రత్యేక హోదా, ప్రత్యేక నిధులు తదితర అంశాలపై లోక్‌సభ శీతాకాల సమావేశాల్లో తమ పార్టీ ఎంపీలు ప్రస్తావించారని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్రం కావాలనే సాకులు చెబుతున్నట్లు ఉందన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేదంటున్న కేంద్రం.. దానికి గల కారణాలను పరిశీలించడం లేదని మండిపడ్డారు. గత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 14వ ఆర్థిక సంఘం నిధుల మంజూరు, వాటి దుర్వినియోగంపై నాటి టీడీపీ పాలకులను ప్రశ్నించాలన్నారు. ఈ విషయాన్ని కాగ్ కూడా బహిర్గతం చేసిందని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వం నిర్వాకం వల్లే ఏపీకి కేంద్రం ప్రత్యేక హోదా, నిధులు ఇవ్వడం లేదన్నారు. 15వ ఆర్థిక సంఘం ఏర్పాటు తర్వాత ఏపీకి ప్రత్యేక హోదాపై నిర్ణయం తీసుకోవచ్చని చెప్పినా కేంద్రం ఎందుకు తాత్సారం చేస్తోందో అర్థం కావడం లేదన్నారు. కేంద్రం స్పందించకపోవడంతోనే వైఎస్సార్‌సీపీ ఎంపీలు ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు అంశాలపై ప్రైవేటు బిల్లు పెట్టాల్సి వచ్చిందని తెలిపారు. విశాఖ–చెన్నై కోస్తా కారిడార్, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, ధాన్యానికి గిట్టుబాటు ధర, వైద్య కళాశాలల ఏర్పాటు, కడప స్టీల్‌ప్లాంట్, దుగరాజపట్నం పోర్టులపై కేంద్రాన్ని ప్రశ్నించామన్నారు.

ప్రశాంతంగా మాచర్ల

పోలీసుల ఆధీనంలో పట్టణం.. 144 సెక్షన్ కొనసాగింపు.. దాడులకు పాల్పడిన వారిపై కేసుల నమోదు

- పరిస్థితిని సమీక్షించిన గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమవర్మ
- 'జూలకంటి' పోలీసుల మాట విని ఉండాల్సింది: ఎస్పీ
- బీసీ నేతలపై టీడీపీ దాడిని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల నిరసన
- చల్లా మోహన్‌ను చంపేస్తారనుకున్నా: స్థానిక మహిళ బాలమ్మ
- పల్నాడుపై చంద్రబాబు కుట్రలు ఆపాలి: ఎమ్మెల్యే పిన్నెల్లి



నిర్మానుష్యంగా ఉన్న మాచర్ల ఆర్టీసీ బస్టాండ్



బందోబస్తులో పోలీసు సిబ్బంది

సాక్షి, నరసరావుపేట, మాచర్ల, మాచర్ల రూరల్: టీడీపీ రౌడీ మూకల స్వైర విహారంతో శుక్రవారం రాత్రి అట్టుడికిన మాచర్ల పట్టణంలో శనివారం ప్రశాంత వాతావరణం నెలకొంది. శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి పట్టణాన్ని పోలీసులు తమ ఆధీనంలో తీసుకున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు తెరవలేదు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఎదురవ్వకుండా చూశారు. ఇరు వర్గాల నేతల ఇళ్లు, కార్యాలయాలు, వ్యాపార కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. శుక్రవారం రాత్రి జరిగిన దాడికి సంబంధించి వీడియో ఫుటేజీల ఆధారంగా కేసులు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమ వర్మ శనివారం మాచర్ల పట్టణంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఎవర్నీ ఉపేక్షించవద్దని ఎస్పీ రవిశంకర్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు.

బ్రహ్మారెడ్డి వెళ్లిపోయుంటే గొడవకు తావులేదు



ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

మాచర్లలో ఉద్రిక్తత సద్దుమణిగిందని, శాంతిభద్రతలు తమ ఆధీనంలోనే ఉన్నాయని పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాచర్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వెల్దుర్తి, గుండ్లపాడు గ్రామాలకు చెందిన కొంత మంది వ్యక్తులు ర్యాలీలో పాల్గొనడం వల్లే పెద్ద ఎత్తున ఘర్షణకు కారణమైందని తెలిపారు. ఇందులో పోలీసుల వైఫల్యం ఎంతమాత్రం లేదని తెలిపారు. సంఘటన స్థలం నుంచి వెళ్లిపోవాలని పోలీసులు ఎంతగా చెప్పినా, జూలకంటి బ్రహ్మారెడ్డి వినిపించుకోకుండా ఉద్రిక్త పరిస్థితికి దారితీసేలా ప్రవర్తించారన్నారు. బ్రహ్మారెడ్డి కార్యాలయం, వీరి మనుషుల గృహాలు దగ్ధం కాలేదని, కేవలం ఫర్నీచర్‌కు మాత్రమే నష్టం జరిగిందని చెప్పారు. విజువల్స్ ద్వారా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని, బాధ్యులందరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని చెప్పారు. దాడుల్లో ముగ్గురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయని, వారిలో మోహన్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అందరూ సహకరించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉక్కుపాదంతో అణిచి వేస్తామని స్పష్టం చేశారు. బంగారం, డబ్బులు పోయినట్లు తమకు ఇంత వరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చంపేస్తారనుకున్నాను..



మా పనిలో మేము ఉండగా, కావాలనే టీడీపీ రౌడీ మూకలు మాపై విచక్షణ లేకుండా దాడి చేశారు. ముందస్తు ప్రథకం ప్రకారం రాడ్లు, కర్రలతో వచ్చారు. ప్రాణాలతో భయటపడతానని అనుకోలేదు. దాడిలో కాలికి తీవ్ర గాయమైంది.
– చన్నారావు, మందాది గ్రామం, వెల్దుర్తి మండలం

రోడ్లపై బీభత్సం సృష్టించారు..



మాచర్లలో టీడీపీ రౌడీమూకలు కత్తులు, రాడ్లతో రోడ్లపై బీభత్సం సృష్టించారు. విచక్షణారహితంగా వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులకు దిగారు. నా కళ్ల ముందే చల్లా మోహన్‌పై రాళ్లతో దాడిచేశారు. మోహన్‌ను చంపేస్తారేమోనని పక్కకు లాగి ఆటోలో ఆస్పత్రికి తరలించాను. నాపై కూడా దాడి చేశారు. – ఉప్పుతల బాలమ్మ, మాచర్ల

అంతా చంద్రబాబు సూచన మేరకే..



రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పల్నాడులోనూ గొడవలు సృష్టించి హత్యలు చేయడానికి పథకం ప్రకారం కుట్రలకు తెరలేపారు. మా కుటుంబం నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్న ఈ 20 ఏళ్లలో అంతా ప్రశాంతంగా ఉంది. మాచర్ల నియోజకవర్గానికి టీడీపీ ఇన్‌చార్జిగా 7హత్యలు చేసిన జూలకంటి బ్రహ్మారెడ్డిని నియమించడం ద్వారా పల్నాడును రావణకాష్టంగా మారుస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం నాటి ఘటన. బీసీ నాయకులపై టీడీపీ రౌడీలు ముందస్తు వ్యూహం ప్రకారం కర్రలు, రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. దౌర్భాగ్య పరిస్థితి నుంచి దౌర్జన్యంగా పుంజుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో బ్రహ్మారెడ్డి ఫ్యాక్షన్‌ కు తెరలేపారు. గుర్తుతెలియని వ్యక్తులు చేసిన అల్లర్లను వైఎస్సార్‌సీపీపై రుద్దడం సమంజసం కాదు. దోషులు ఎవరన్నది తేల్చి శిక్షలు పడేలా చూడాలని జిల్లా ఎస్పీని కోరాం. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండటమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం.
– మీడియాతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే

బీసీ నేతలపై దాడులు అమానుషం

బలహీన వర్గాలకు చెందిన కార్యకర్తలు రాజకీయంగా ఎదుగుతున్న సమయంలో టీడీపీ రౌడీమూకలు మాచర్లలో శుక్రవారం దాడి చేయడంపై బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. బీసీల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించాయి. బీసీల పార్టీ అంటూ దశాబ్దాలుగా టీడీపీ మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి బీసీలు వైఎస్సార్‌సీపీ వైపు మళ్లడంతో ఇలా దాడులకు పాల్పడుతున్నారన్నారు. మాచర్లలో బీసీలపైన తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ పిడుగురాళ్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి పాల్గొన్నారు.

టీడీపీ నేత బ్రహ్మారెడ్డిపై కేసు నమోదు

సాక్షి, నరసరావుపేట: పల్నాడు జిల్లా మాచర్లలో శుక్రవారం చోటుచేసుకున్న మారణకాండకు సంబంధించి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు మరికొంత మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బ్రహ్మారెడ్డి.. అనుచరులతో కలిసి తనను చంపడానికి మారణాయుధాలతో దాడి చేశారని, ఈ దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీకి చెందిన బీసీ నాయకుడు చల్లా మోహన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఏ–1గా బ్రహ్మారెడ్డితోపాటు మరికొంత మందిపై 307, 143, 147, 148 ,324 506, రెడ్ విత్ 149 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. కాగా, తమ ఇంటిపై దాడి చేశారని ఎర్రమ అన్నపూర్ణ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో వైఎస్సార్‌సీపీ నాయకుడు తురక కిషోర్, మరి కొంత మందిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

వడ్డెరలపై దాడులు దారుణం

గుంటూరులో ధర్నా, రాస్తారోకో



గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న వడ్డెర నాయకులు

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్)/రాజంపేట: రాష్ట్రంలో బీసీలను, ప్రత్యేకించి వడ్డెరలను అణిచివేసేందుకు చంద్రబాబు, టీడీపీ నేతలు కుట్ర పన్నారని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు మహేష్‌బాబు విమర్శించారు. మాచర్లలో వడ్డెర సంఘీయులపై టీడీపీ గూండాల దాడిని నిరసిస్తూ శనివారం గుంటూరు శంకర్ విలాస్ సెంటరులో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహేష్‌బాబు మాట్లాడుతూ మాచర్లలో వడ్డెర సంఘీయులపై టీడీపీ గూండాల దాడికి బాధ్యులైన చంద్రబాబు, లోకేశ్‌ను తక్షణమే అరెస్ట్‌చేయాలన్నారు.

వడ్డెరలపై దాడులు సిగ్గుచేటు

మాచర్లలో వడ్డెరలపై టీడీపీ గుండాలు దాడులు దిగడం సిగ్గుచేటు అని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని వడ్డెర కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేవీ రమణ వడ్డెర అన్నమయ్య జిల్లా రాజంపేటలో ప్రకటించారు.

బీసీలపై టీడీపీ గూండాల దాడికి బాబే బాధ్యుడు

బీసీల జోలికొస్తే సహించేది లేదు.. బాధ్యులను వదిలే ప్రసక్తే లేదు

- ఇలా దాడులు చేయించడం బాబుకు కొత్తేమీ కాదు
- రెండు పేపర్లు, నాలుగు చానళ్ల సాయంతో చంద్రబాబు కుట్రలు
- మంత్రులు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేల మండిపాటు

చిలకలూరిపేట/గుడివాడటౌన్/పామర్రు: పల్నాడు జిల్లా మాచర్లలో టీడీపీ గూండాలు రెచ్చిపోయిన ఘటనకు చంద్రబాబే బాధ్యుడని మంత్రులు, ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఆయన ప్రోత్సాహంతోనే వారు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక బీసీలపై దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎవరేమన్నారంటే..

బీసీలపై చంద్రబాబుకున్న కక్షకు పరాకాష్ట: మంత్రి విడదల రజిని



బీసీల జోలికి ఎవరొచ్చినా సహించేది లేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని హెచ్చరించారు. చిలకలూరిపేటలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మాచర్లలో టీడీపీ గూండాలు జరిపిన దాడిని బీసీలందరిపై జరిగిన దాడిగా భావిస్తూ.. దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. అమాయక బీసీలపై తెగబడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఎం జగన్ పాలనలో బీసీలంతా భద్రంగా ఉన్నారని, ధైర్యంగా, గర్వంగా, ఆత్మవిశ్వాసంతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. తాము చేపట్టిన జయహో బీసీ సభకు రాష్ట్రంలోని బీసీ సోదరులంతా సంఘీభావం తెలపడాన్ని చూసి ఓర్వలేని చంద్రబాబు.. బీసీలపై కక్ష తీర్చుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. చంద్రబాబు ఆటలు ఇక సాగవని, బీసీలంతా ఆయనకు బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని రజిని హెచ్చరించారు.

మాచర్ల దాడులకు బాబే స్ఫూర్తి: మాజీ మంత్రి కొడాలి నాని



మాచర్లలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ గూండాలు చేసిన దాడికి చంద్రబాబు మాటలే స్ఫూర్తి అని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చెప్పారు. కృష్ణా జిల్లా గుడివాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కర్నూలులో జరిగిన సభలో ఆయన తెలుగుదేశం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను గుడ్డలూడదీసి కొట్టాలని పిలుపునిచ్చారని, ఆ వ్యాఖ్యలను స్ఫూర్తిగా తీసుకుని మాచర్లలో టీడీపీ నేతలు దాడులకు తెగబడ్డారని విమర్శించారు. గతంలోనూ బహిరంగ సభల్లో బయటకు లాగి కొడతా, బట్టలూడదీసి కొడతా.. అంటూ ప్రసంగించారని, వాటికి ముగ్ధులైన టీడీపీ కార్యకర్తలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. 70ఏళ్ల వయసులో చంద్రబాబు చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే ఆయనకు మతి భ్రమించినట్లుందన్నారు.

సీఎం జగన్‌ను ప్రత్యక్షంగా ఎదుర్కోలేకే: మాజీ మంత్రి పేర్ని నాని



సీఎం జగన్‌ను ప్రత్యక్షంగా ఎదుర్కోలేక చంద్రబాబు కుళ్లు రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని మండిపడ్డారు. రెండు పేపర్లు, నాలుగు చానళ్లతో ముసుగు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. కృష్ణా జిల్లా పామర్రులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం జగన్‌ను ఏమీ చేయలేరని స్పష్టంచేశారు. ప్రతిపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ సీఎం జగన్ గత మూడున్నరేళ్లుగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు అనేక నీచమైన పనులు చేస్తూ.. అర్హత ఉన్నా కనీసం పింఛన్లు కూడా ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టాయని గుర్తుచేశారు. వలంటీర్లు ఉద్యోగస్తులు మాత్రమేనని, వారికి పార్టీతో ఎలాంటి సంబంధమూ లేదన్నారు. మోదీకి చంద్రబాబు లవ్ లెటర్లు పంపుతున్నారని, మోదీ తిరస్కరిస్తున్నా.. పవన్‌కళ్యాణ్, సుజనాచౌదరితో రాయబారాలు నడుపుతున్నారని ఎద్దేవా చేశారు.

మాచర్ల స్కెచ్ చంద్రబాబుదే...

- పిన్నెల్లి సోదరుల అడ్డు తప్పించాలన్నదే బాబు ఉద్దేశం
- రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రతిరూపమే మాచర్ల మారణకాండ
- హత్యా రాజకీయాలు చేసేందుకే బ్రహ్మారెడ్డికి ఇన్‌చార్జి పదవి
- మీడియాతో మంత్రి అంబటి, ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, కాసు మహేష్
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు పరామర్శ



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అంబటి, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, కాసు

నరసరావుపేట: పల్నాడు జిల్లా మాచర్లలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విప్‌గా వ్యవహరిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిని హత్య చేసి.. అడ్డు తొలగించడం ద్వారా ఆ నియోజకవర్గంలో పాగా వేయాలని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కుట్ర పన్నారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. అయితే ప్రజాబలం ఉన్న పిన్నెల్లిని బాబు వీసమెత్తు కూడా కదిలించలేరని స్పష్టంచేశారు. శుక్రవారం రాత్రి మాచర్లలో జరిగిన ఘర్షణలో గాయపడి, నరసరావుపేట పట్టణంలోని జీబీఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీసీ వర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మోహన్‌రావు, వీరయ్య, శ్రీనివాసరావులను శనివారం ఆయన ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డితో కలిసి పరామర్శించారు. వైద్యులను అడిగి వారి పరిస్థితి తెలుసుకున్నారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని వైద్యులు తెలిపారు. అనంతరం మంత్రి అంబటి మీడియాతో మాట్లాడుతూ పిన్నెల్లి కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియక హత్యా రాజకీయాలకు తెరలేపారన్నారు. కొంత కాలంగా 'కోపం రాదా తమ్ముళ్లూ మీకు..' లాంటి చంద్రబాబు ఉపన్యాసాలు పరిశీలిస్తే అతను వారి నాయకులను రెచ్చగొడుతున్నారని స్పష్టంగా తెలుస్తోందని చెప్పారు. ఏడుగురి హత్య కేసులో నిందితుడైన బ్రహ్మారెడ్డిని టీడీపీ ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా చంద్రబాబు, లోకేశ్‌లు మాచర్లలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అందులో భాగమే ఈ సంఘటన అని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా పల్నాడులో చంద్రబాబు పాచికలు పారవని స్పష్టం చేశారు.

రాళ్లు, కర్రలతో ఎందుకొచ్చారు?

పిన్నెల్లి సోదరులను ఎలా ఎదుర్కోవాలో తెలియక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, వీటికి భయపడేది లేదని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇదేం ఖర్మ కార్యక్రమం చేపట్టిన టీడీపీ నేతలు, కార్యకర్తలు.. రాళ్లు, కర్రలు ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలని నిలదీశారు. 'ఇరవై కేసులు లేకపోతే టీడీపీ నాయకులు కాలేరు' అని చంద్రబాబు, లోకేశ్ చెప్పడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు డైరెక్షన్.. బ్రహ్మారెడ్డి యాక్షన్

▶ మొదటి పేజీ తరువాయి

పరాకాష్టగా నిలిచింది. గత ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ, ఎంపీ స్థానాలను వైఎస్సార్‌సీపీ గెలుచుకుంది. గతేడాది జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే ఊపు కొనసాగింది. ఈ నేపథ్యంలో క్యాడర్‌ను కాపాడుకునేందుకు ప్రతిపక్ష పార్టీ పడరాని పాట్లు పడుతోంది. ఇందులో భాగంగా ఏదో ఒక వివాదం సృష్టించి.. చంద్రబాబు మొదలు కార్యకర్త వరకు రచ్చ చేస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు. వ్యక్తిగత కారణాలతో ఏడాది కిందట హత్యకు గురైన చంద్రయ్య, జాలయ్య ఘటనలో సైతం ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేకపోయినా టీడీపీ నానా యాగీ చేసింది. ఇంత చేసినా ఫలితం లేకపోవడంతో టీడీపీ ఉనికి కాపాడుకోవాలనే దింపుడు కల్లం ఆశతో కుట్ర రాజకీయాలకు తెర లేపింది. ఇలాంటి రాజకీయాలను పెంచి పోషించడంలో ఆరితేరిన ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఇందుకు మాచర్లను వేదికగా ఎంచుకున్నారు. తను అనుకున్నది అనుకున్నట్లు చేయడానికి సరిగ్గా పనికొస్తాడని గమనించి ఫ్యాక్షన్ నేత జూలకంటి బ్రహ్మారెడ్డి భుజంపై చేయి వేశారు. ఒక పథకం ప్రకారం బాబు డైరెక్షన్ చేస్తుంటే.. జూలకంటి అమలు చేస్తున్నారు. ఇతన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా నియమించినప్పటి నుంచి చోటుచేసుకున్న వరుస సంఘటనలు చూసి స్థానికులు 'ఇదేం ఖర్మ మనకు' అని వాపోతున్నారు. ప్రతి దానికీ రాజకీయ రంగు పులుముతున్న టీడీపీ, చంద్రబాబు ఉనికి పాట్ల రాజకీయం చూసి విశ్లేషకులు సైతం విస్తుపోతున్నారు.

పల్నాడు అభివృద్ధికి అడ్డంకులు

చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో ఏనాడు పల్నాడు అభివృద్ధికి పని చేయలేదు. మూడున్నరేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసింది. పల్నాడు ప్రత్యేక జిల్లా, వరికపూడిసెల ప్రాజెక్టు, మెడికల్ కళాశాల, జాతీయ, రాష్ట్ర రహదారులు, పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల మన్నన అందుకుంటోంది. దీంతో టీడీపీ ఉనికి కోల్పోతుండటంతో ప్రభుత్వంపై కక్షకట్టిన చంద్రబాబు, టీడీపీ నేతలు దుష్ప్రచారానికి తెరలేపారు. అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న ప్రజలు.. మాచర్లపై ఏమాత్రం చంద్రబాబుకు ప్రేమ, బాధ్యత ఉన్నా, ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న బ్రహ్మారెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జిగా తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బ్రహ్మారెడ్డికి నెల నెలా ఖర్చులకు డబ్బులు ఇచ్చి మరీ చంద్రబాబు పల్నాడులో ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

ఇదీ జూలకంటి నేపథ్యం..

2001 మార్చి 10న దుర్గి పోలీస్‌స్టేషన్‌లో కండీషన్ బెయిల్‌పై సంతకాలు చేసేందుకు వెళ్తున్న పులుసు నాగిరెడ్డి, సాంబిరెడ్డి, అతని కొడుకు కోటిరెడ్డి, మరో నలుగురిని లారీతో ఢీకొట్టించి.. కత్తులు, బాంబులతో దాడి చేయించి వెంటాడి మరీ బ్రహ్మారెడ్డి హత్య చేయించారు. ఏడుగురిని హత్య చేసిన కేసులో బ్రహ్మారెడ్డి ప్రధాన నిందితుడిగా కేసు నమోదైంది. ఈ నెల 14వ తేదీన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ముందు తాగి రాష్ డ్రైవింగ్ చేస్తున్న యువకులపై కేసు నమోదు చేసినందుకు బ్రహ్మారెడ్డి తన వర్గంతో వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లోకి దూసుకువెళ్లి, సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారు. పోలీస్‌స్టేషన్, రహదారిపై వెళుతున్న వాహనాలు అడ్డగించి, భయాందోళన కలిగించి ప్రజలకు ఇబ్బంది కలిగించిన నేపథ్యంలో కేసు నమోదు చేశారు. 2009, 2014, 2019, 2021లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బ్రహ్మారెడ్డి ప్రవర్తించడంతో మరో నాలుగు కేసులు నమోదయ్యాయి. నిన్నటి ఘటనతో కలిపి మొత్తంగా ఏడు కేసులున్నాయి. ఫ్యాక్షన్ నేపథ్యం ఉండి కొన్ని ఏళ్లపాటు నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉన్న బ్రహ్మారెడ్డిని చంద్రబాబు తిరిగి రప్పించడంతో, మాచర్ల ప్రాంతంలో తిరిగి ఫ్యాక్షన్‌కు తెరలేపుతున్నారు. బ్రహ్మారెడ్డి తన పాత అనుచరులతో వర్గాలను ప్రోత్సహిస్తున్నాడు. నిత్యం ఉద్రిక్తత నెలకొనేలా ఇతని వ్యవహారం ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. 20 ఏళ్లుగా ఒక్క ఫ్యాక్షన్ హత్య జరగని మాచర్లలో బ్రహ్మారెడ్డి ఇన్‌చార్జిగా వచ్చిన ఏడాది కాలంలోనే నిత్యం ఏదో ఒక అలజడి రేగుతోందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రజాసేవలపై జీఎస్టీ తొలగించండి

జీఎస్టీ కౌన్సిల్‌ను కోరిన మంత్రి బుగ్గన

సాక్షి, అమరావతి: భారత రాజ్యాంగంలోని 11, 12వ షెడ్యూళ్లలో పేర్కొన్న పారిశుధ్యం, ఆరోగ్యం, అటవీ వంటి ప్రజా సౌకర్యాల సేవలపై జీఎస్టీ మినహాయించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కేంద్ర జీఎస్టీ కౌన్సిల్‌ను కోరారు. శనివారం ఢిల్లీలో జరిగిన 48వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. మ్యాన్ పవర్ సేవలందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆప్కాస్ ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ సంస్థల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ అందించే మానవ వనరుల సేవలను జీఎస్టీ మినహాయింపు జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఆదాయాల లీకేజీని అరికట్టేందుకు, మెరుగైన డేటా అనలిటిక్స్ కోసం ఇతర ప్రభుత్వ శాఖల నుంచి సమాచారాన్ని పంచుకోవడంపై ఆయన పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ కౌన్సిల్ సదస్సులో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎస్.గుల్జార్ (ఆదాయపు పన్నులు), రాష్ట్ర పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ ఎం.గిరిజాశంకర్ పాల్గొన్నారు.

ఆల్‌సమీ గ్రూప్‌పై ఐటీ దాడులు

రూ.4 కోట్లు స్వాధీనం.. రాజమండ్రి, విజయవాడ ప్రాంతాల్లో సోదాలు

సాక్షి, విశాఖపట్నం: రాజమండ్రి కేంద్రంగా అంతర్జాతీయంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆల్‌సమీ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై విశాఖపట్నం ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు విభాగం దాడులు నిర్వహించింది. బిల్లుల పరిమితికి మించి రూ.4 కోట్ల అదనపు నగదును స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి కేంద్రంగా బఫెలో మాంసాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థ ఎగుమతులు చేస్తుంటుంది. ఇన్‌వాయిస్‌లో నగదు తక్కువగా చూపిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఈ నెల 15 నుంచి మొత్తం 20 బృందాలు రాజమండ్రి, విజయవాడ ప్రాంతాల్లోని సంస్థ కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు.

గుంటను త్రవ్వువాడే అందులో పడును.
రాతిని పొర్లించువానిమీదికి అది తిరిగి వచ్చును.
– క్రైస్తవ ధర్మం

ఫోకస్

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం, **తిథి:** బ.దశమి రా.10.46 వరకు, తదుపరి ఏకాదశి, **నక్షత్రం:** హస్త ఉ.6.31 వరకు, తదుపరి చిత్త, **వర్జ్యం:** ప.2.43 నుండి 4.19 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.56 నుండి 4.40 వరకు, **అమృతఘడియలు:** రా.12.54 నుండి 1.44 వరకు.

సూర్యోదయం : 6.28
సూర్యాస్తమయం : 5.25
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

బసవరాజు బొమ్మై (కర్ణాటక సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

పార్లమెంటు లైబ్రరీలో అమిత్‌షాకు కుడివైపున నేను, మా హోం మంత్రి జ్ఞానేంద్ర; అమిత్‌షాకు ఎడమవైపున ఏక్‌నాథ్ షిండే, ఆయన డిప్యూటీ దేవేంద్ర ఫడ్నవిస్ కూర్చొని ఉన్నాం.

"కర్ణాటకలో జ్ఞానేంద్ర, మహారాష్ట్రలో దేవేంద్ర.." అని నవ్వారు అమిత్‌షా!

అమిత్‌షా అంతే. ఎవరి మీదైనా కోపంగా ఉంటే, వాళ్లు ముఖ్యమంత్రులైనా సరే, వాళ్లకు అటెన్షన్ ఇవ్వకుండా.. వాళ్ల పక్కన ఉన్న డిప్యూటీలకు, కేబినెట్ మినిస్టర్‌లకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేస్తుంటారు.

'కర్ణాటకలో జ్ఞానేంద్ర, మహారాష్ట్రలో దేవేంద్ర..' అనే మాటకు.. జ్ఞానేంద్ర, దేవేంద్ర ఆయన వైపు నవ్వుతూ చూశారు.

"ఏం చదివారు మీరు?" అని అడిగారు అమిత్‌షా.

"అమిత్‌జీ నేను బీకాం.." అని చెప్పారు జ్ఞానేంద్ర. "అమిత్‌జీ నేను న్యాయశాస్త్రం.." అన్నారు దేవేంద్ర.

"నేను అడిగింది మీ ఇద్దర్నీ కాదు. మన ఇద్దరు ముఖ్యమంత్రుల్ని.." అన్నారు అమిత్‌షా.. నా వైపు, షిండే వైపు కన్నెత్తయినా



చూడకుండా! ఆ నిర్లక్ష్యం నన్ను బాధించింది. షిండేను కూడా బాధించే ఉండాలి.

అమిత్‌షా తన కన్నెత్తని నిర్లక్ష్యంతో మాకు ఏం చెప్పదలిచారు? మేమిద్దరం సక్రమంగా ముఖ్యమంత్రులం అయిన వాళ్లం కాదని గుర్తు చేస్తున్నారా?! యడ్యూరప్పని లేపి నేను కూర్చున్నానా, ఠాక్రేని లేపి షిండే కూర్చున్నారా? అమిత్‌షా, మోదీజీలే కదా వాళ్ల కుర్చీలు లాగి మమ్మల్ని కూర్చోబెట్టింది!

"ఏం చదివారు మీరు?" అని అమిత్‌షా మళ్లీ అడిగే అవసరం లేకుండా.. "అమిత్‌జీ! నేను ఇంజినీరింగ్ చేశాను" అని చెప్పాను నేను. "అమిత్‌జీ! నేను బి.ఎ.." అన్నారు షిండే.

"మీలో ఒక్కరైనా రాజనీతి శాస్త్రం చదవలేదా...:" అన్నారు అమిత్‌షా!

లేదన్నట్లుగా నేను నవ్వు ముఖం పెట్టాను. షిండే కూడా నవ్వు ముఖం పెట్టే ఉండాలి.

"నేనూ చదవలేదు రాజనీతిశాస్త్రం. బయోకెమిస్ట్రీ నాది. కానీ చదవకపోయినా ఒంటబట్టాల్సిన శాస్త్రం కదా రాజనీతి అన్నది.." అన్నారు అమిత్‌షా!

జ్ఞానేంద్ర, దేవేంద్ర – ఆయన వైపు ఆరాధనగా చూశారు.

"భారత్–పాక్ సరిహద్దుల్లో ఘర్షణలు. భారత్–చైనా సరిహద్దుల్లో ఘర్షణలు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌జీ ఆ రెండు ఘర్షణల్ని చక్కగా డీల్ చేస్తున్నారు. మహారాష్ట్ర–కర్ణాటక సరిహద్దుల్లోని ఘర్షణలను మాత్రం కేంద్ర హోమ్ మంత్రిగా నేను డీల్ చేయలేకపోతున్నాను.." అన్నారు అమిత్‌షా!

షిండే వైపు చూశాన్నేను. మా రెండు రాష్ట్రాల తాజా ఘర్షణలకు షిండేనే కారణం! మొదట ఆయనే... కర్ణాటకలోని మరాఠీ మాట్లాడే ప్రాంతాల వారికి పింఛన్లు ప్రకటించారు. నేనూ ఏదో ఒకటి ప్రకటించాలి కనుక మహారాష్ట్రలోని కన్నడ స్కూళ్లకు గ్రాంట్లు ఇస్తానని ప్రకటించాను. 'పింఛన్లు, గ్రాంట్లు కాదు. ఏ భాష మాట్లాడేవాళ్లను ఆ భాష మాట్లాడే స్టేట్‌లోకి మార్చేయండి' అని ఒక్క ఉదుటున ప్రజలు సరిహద్దుల్లోకి వచ్చేశారు!

"ఒకే దేశంలో ఉన్నారు. ఒకే పార్టీలో ఉన్నారు. ఒకే హోదాలో ఉన్నారు. మీ ప్రజల్ని మీరు హద్దుల్లో పెట్టుకోలేకపోతున్నారు.." అన్నారు అమిత్‌షా.

"కానీ అమిత్‌జీ.. ఇంతలా అవుతుందని అనుకోలేదు.." అన్నారు షిండే.

"అనుకోవాలి షిండేజీ! అదే రాజనీతి. బార్డర్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు మిమ్మల్నేం మాట్లాడొద్దని చెప్పడానికే సింబాలిక్‌గా లైబ్రరీకి పిలిపించాను. సమస్యని రోడ్డు మీదకు తేకండి. రాజ్యాంగాన్ని తేల్చనివ్వండి" అన్నారు అమిత్‌షా.

జ్ఞానేంద్ర, దేవేంద్ర మరోసారి ఆయన వైపు ఆరాధనగా చూశారు.

రోడ్డే సమస్య అయినప్పుడు.. సమస్యను రోడ్డు మీదకు తీసుకురాకండి అని చెప్పడంలోని అమిత్‌షా రాజనీతి... వాళ్లిద్దర్నీ మంత్రముగ్ధులను చేసినట్లే ఉంది!!

టార్చ్ బేరర్!

జనతంత్రం



వర్ధెల్లి మురళి



మనదేశంలో ఐడియాలజీ అనే 'పదార్థం' అంతర్ధానమైనట్టేనా? సిద్ధాంతం అనే పేరుతో ఓ వెలుగు వెలిగిన భావసంచయానికి మన రాజకీయ వ్యవస్థ పాడె కట్టేసిందా? రాజకీయ నాయకులను ఈ ప్రశ్నలు అడిగితే వారు ఔననే సమాధానం చెబుతారు. అవకాశవాదులకు ఈ పరిస్థితి అయాచిత వరంగా పరిణమించింది. శషభిషలకు తావులేకుండా అవలీలగా వారు అధికార పీఠం పంచన చేరగలుగుతున్నారు. లౌకిక రాజకీయాల్లో దశాబ్దాల తరబడి తలపండిన నేతలు కూడా సునాయాసంగా మతపార్టీల్లో చేరగలుగుతున్నారు. బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో ఎర్రజెండాలు మోసిన వందలాది భుజాలపై ఇప్పుడు కాషాయ జెండాలు ఎగురుతున్నాయి.

ఈ ధోరణి ఇప్పుడు వేగం పుంజుకున్నది కానీ, పాతికేళ్ల కిందనే ప్రారంభమైంది. అంతకుముందు కూడా అడపాదడపా ఫిరాయింపులు ఉన్నా అవి సిద్ధాంత పరిధుల్ని దాటేవి కావు. కమ్యూనిస్టులు బీజేపీలో చేరడం, బీజేపీ వారు కమ్యూనిస్టుల్లో కలవడం ఊహాతీతమైన విషయం. అలాగే లౌకికవాదులు మత పార్టీల్లో చేరడం కూడా! నిరక్షరాస్యులైన పల్లెప్రజల్లో కూడా ఈ కట్టుబాటు బలంగా ఉండేది. ఒక తండ్రికి పుట్టి మరో తండ్రి పేరు ఎట్లా చెప్పుకుంటామని వారు ప్రశ్నించేవారు. కష్టాలెదురైనా, నష్టాలెదురైనా నమ్ముకున్న పార్టీలోనే జీవితాంతం కొనసాగేవారు. ఆ పార్టీ ఐడియాలజీకి కట్టుబడి ఉండేవారు.

కమ్యూనిజానికి కాలం చెల్లిందనీ, ఇప్పుడున్న సిద్ధాంతమల్లా టూరిజం మాత్రమేననీ పాతికేళ్ల కిందనే చంద్రబాబు ప్రకటించారు. కమ్యూనిజం అనేది ఒక ప్రత్యామ్నాయ సిద్ధాంతం. వంద సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేసిన భావజాలం. ఆ సిద్ధాంతం వెదజల్లిన విత్తనాలు మొలకెత్తని నేల భూగోళం మీద ఏ ఖండంలోనూ లేదు. అటువంటి ఉజ్జ్వల చరితకు చావుడప్పు కొట్టడం ద్వారా చంద్రబాబు సిద్ధాంత రహిత రాజకీయాలకు స్వాగతం పలికాడు. కమ్యూనిస్టు చెట్టుకే కాసిన కుక్కమూతి పిందెలు కొన్ని అదే చంద్రబాబు పల్లకీ మోయడానికి బోయీలుగా ముందువరసలో నిలబడటాన్ని కూడా ఇప్పుడు మనం చూస్తున్నాము. ఈ దౌర్భాగ్యాన్ని కూడా సిద్ధాంత రహిత రాజకీయాల్లో భాగంగానే గుర్తించాలి.

సోవియట్ యూనియన్ పతనం (1991) తర్వాత ప్రపంచ వ్యాప్తంగా కొంతమంది ఇక సిద్ధాంతాలకు కాలం చెల్లినట్టేనని భావించారు. అప్పటివరకూ రెండు ప్రధాన సిద్ధాంతాలైన కమ్యూనిజం – కేపిటలిజమ్ ప్రపంచాన్ని రెండుగా చీల్చాయి. ఒక వ్యవస్థ పతనమయింది కనుక ఇక సిద్ధాంతాలతో పనేముంది అనేది ఒక వాదన. ఇది పూర్తిగా అవకాశవాద ధోరణి. కేపిటలిస్టు ఆర్థిక వ్యవస్థకు ప్రజాస్వామ్యమే ఆలంబన. ప్రజాస్వామ్యమూ, సైద్ధాంతికత అనేవి అవిభాజ్యమైన అంశాలు. తత్త్వవేత్తలు సిద్ధాంతీకరించిన ప్రమాణాల పునాదుల పైనే ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్మాణం జరిగింది. జాన్‌లాక్, మాంటెస్క్యూ, రూసో వంటి తత్త్వవేత్తలు ప్రతిపాదించిన సిద్ధాంతాలు ఫ్రెంచి, అమెరికా విప్లవాలను మండించాయని మనకు తెలుసు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలు ఆ విప్లవాల్లోనే ప్రభవించాయన్న సంగతి కూడా తెలిసిందే.

కేపిటలిస్ట్ మార్కెట్ ఎకానమీని అనుసరించే 'ప్రజాస్వామ్య' దేశాల్లో కూడా క్రమంగా కొన్ని మార్పులు వచ్చాయి. అది కమ్యూనిస్టు శిబిరంతో ప్రచ్ఛన్నయుద్ధం ప్రభావం వల్ల కావచ్చు. ఆయా దేశాల్లోని సోషలిస్టు రాజకీయ శక్తుల ఒత్తిడి వల్ల కావచ్చు. వాటికంటే ముఖ్యమైనది – నియంత్రణ లేని మార్కెట్ ఎకానమీ వల్ల అసమానతలు పెరిగి అన్నార్తులు తిరుగుబాటు చేసే ప్రమాదం పొంచి ఉండటం. ఈ కారణంగా పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య దేశాలన్నీ క్రమంగా ఉదారవాద ప్రజాస్వామిక వ్యవస్థలుగా పరావర్తనం చెందాయి. కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టడం, లౌకిక విధానాలు, బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ తదితర సంస్కరణలతో సైద్ధాంతిక విభజనకు దారితీసే అవకాశాలను తగ్గించే ప్రయత్నం చేశారు.

ఈ సంస్కరణల వల్ల అసమానతలేమీ తగ్గలేదు. ఆకలి కేకలను తగ్గించగలిగారు. కానీ, అవకాశాల్లో సమానత్వం సిద్ధించలేదు. ఆధునిక ప్రజాస్వామ్య సిద్ధాంతానికి మూల స్తంభాలైన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనేవి సంపన్నులకే దఖలుపడ్డాయి. సమాజంలోని మెజారిటీ ప్రజలు పేదరికం చెరలో ఉండగా, వెనుకబాటుతనంలో ఉండగా ఈ ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రాలు నిరర్థకాలుగానే మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలో ఇంతకంటే మెరుగైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం కొన్ని ప్రతిపాదనలూ, ప్రయత్నాలూ ప్రారంభమయ్యాయి. ఈ ప్రయత్నాల్లోంచి పుట్టిన భావనే 'సోషల్ కేపిటలిజమ్' అనే ఆర్థిక వ్యవస్థ. ఇక్కడా ప్రైవేట్ పెట్టుబడి ఉంటుంది. చైనా వంటి కమ్యూనిస్టు దేశంలో కూడా ప్రైవేట్ పెట్టుబడి అనివార్యమైనప్పుడు అది లేని వ్యవస్థను ఊహించడం అసాధ్యం. అయితే ఇక్కడ ప్రైవేట్ పెట్టుబడితోపాటు మానవ వనరులను, ప్రకృతి వనరులను కూడా పెట్టుబడిగానే పరిగణిస్తారు. ప్రస్తుత లిబరల్ డెమోక్రసీ అనుసరిస్తున్న పెట్టుబడిదారీ విధానంలో ఈ రెండు వనరులనూ పెట్టుబడులుగా కాకుండా

ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిణామాలకు మనదేశం కూడా దూరంగా ఏమీ లేదు. స్వాతంత్య్రం వచ్చిన దగ్గర నుంచి మనదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలను అమలు చేసింది. నెహ్రూ ప్రవచించిన సోషలిస్టు తరహా లౌకిక సూత్రాలను అనుసరించింది. స్వాతంత్య్రోద్యమ ఆకాంక్షలను, రాజ్యాంగ ఆశయాలను సాకారం చేసే ప్రయత్నాలు చేసింది. అంతర్జాతీయంగానూ, జాతీయంగానూ సిద్ధాంతబద్ధమైన వైఖరిని అనుసరించింది. సోవియట్ యూనియన్ పతనమైన సమయం, మన దేశం ఆర్థిక సంస్కరణలను తలకెత్తుకున్న సమయం కాకతాళీయంగా ఒక్కటే. ఉదారవాద ఆర్థిక విధానాలు దేశంలో సంపదను పెంచిన మాట నిజం. అదే సమయంలో అసమానతలు మునుపటి కంటే పెరిగిన మాట కూడా యథార్థం. ప్రభుత్వం ఏ పార్టీదైనా కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం రివాజైంది కనుక ఇక సిద్ధాంతాలతో పనేమిటి అనే అవకాశవాద ఆలోచన ఆ రోజుల్లోనే తెరపైకి వచ్చింది. ఈ ఆలోచనకు ఆద్యుడు చంద్రబాబునాయుడు. కమ్యూనిజం కంటే టూరిజం గొప్ప తరహా వాక్యాలు ఆయన నోటి వెంట జాలువారాయి. ఆయన వ్యతిరేకత కేవలం కమ్యూనిజంపై మాత్రమే కాదు, సిద్ధాంత నిబద్ధత మీదనే ఆయన వ్యతిరేకత. సైద్ధాంతిక నిబద్ధత విలువల్ని కూడా కోరుకుంటుంది. విలువల్ని తుంగలో తొక్కడం ద్వారానే ఆయన అధికారంలోకి రాగలిగారు. కొనసాగగలిగారు. కనుక సిద్ధాంత నిబద్ధత, విలువలు ఆయనతో మ్యాచ్ కాలేని విషయాలు.

సరుకులుగా పరిగణిస్తున్నారు. మానవ వనరులు పెట్టుబడిగా పరివర్తన చెందడానికి వీలుగా వారి నైపుణ్యాన్నీ, సామర్థ్యాన్నీ పెంచవలసి ఉంటుంది. వారిని పేదరికం నుంచి వెలికితీయవలసి ఉంటుంది. అందుకోసం ప్రజాస్వామ్య వ్యవస్థ కొంత పెట్టుబడిని పెట్టవలసి ఉంటుంది. అప్పుడే మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నట్టు అర్థం.

ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిణామాలకు మనదేశం కూడా దూరంగా ఏమీ లేదు. స్వాతంత్య్రం వచ్చిన దగ్గర నుంచి మనదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలను అమలు చేసింది. నెహ్రూ ప్రవచించిన సోషలిస్టు తరహా లౌకిక సూత్రాలను అనుసరించింది. స్వాతంత్య్రోద్యమ ఆకాంక్షలను, రాజ్యాంగ ఆశయాలను సాకారం చేసే ప్రయత్నాలు చేసింది. అంతర్జాతీయంగానూ, జాతీయంగానూ సిద్ధాంతబద్ధమైన వైఖరిని అనుసరించింది. సోవియట్ యూనియన్ పతనమైన సమయం, మన దేశం ఆర్థిక సంస్కరణలను తలకెత్తుకున్న సమయం కాకతాళీయంగా ఒక్కటే. ఉదారవాద ఆర్థిక విధానాలు దేశంలో సంపదను పెంచిన మాట నిజం. అదే సమయంలో అసమానతలు మునుపటి కంటే పెరిగిన మాట కూడా యథార్థం. ప్రభుత్వం ఏ పార్టీదైనా కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం రివాజైంది కనుక ఇక సిద్ధాంతాలతో పనేమిటి అనే అవకాశవాద ఆలోచన ఆ రోజుల్లోనే తెరపైకి వచ్చింది. ఈ ఆలోచనకు ఆద్యుడు చంద్రబాబునాయుడు. కమ్యూనిజం కంటే టూరిజం గొప్ప తరహా వాక్యాలు ఆయన నోటి వెంట జాలువారాయి. ఆయన వ్యతిరేకత కేవలం కమ్యూనిజంపై మాత్రమే కాదు, సిద్ధాంత నిబద్ధత మీదనే ఆయన వ్యతిరేకత. సైద్ధాంతిక నిబద్ధత విలువల్ని కూడా కోరుకుంటుంది. విలువల్ని తుంగలో తొక్కడం ద్వారానే ఆయన అధికారంలోకి రాగలిగారు. కొనసాగగలిగారు. కనుక సిద్ధాంత నిబద్ధత, విలువలు ఆయనతో మ్యాచ్ కాలేని విషయాలు.

సిద్ధాంత రాహిత్యం అనేది అవకాశవాదానికి, స్వార్థపరత్వానికి, అవధుల్లేని దోపిడీకి అద్భుతంగా ఉపయోగపడే సాధనం. దాదాపుగా ఆ తరం రాజకీయ నాయకులందరికీ ఈ సిద్ధాంత రాహిత్య వైరస్ అంతో ఇంతో సోకింది. ఫలితంగా దేశంలో అసమానతలు ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. సంపద పెరిగిన సంతృప్తిని ఈ అసమానతలు మింగేస్తున్నాయి. ఒక్కశాతం కుబేరుల చేతిలో 55 శాతం దేశ సంపద బందీగా ఉండటం ఎవరికి గర్వకారణం? 10 శాతం శ్రీమంతుల కుటుంబాల్లో 70 శాతం జాతి సంపద పోగుబడటం ఎవరికి గొప్ప? 119 మంది బిలియనీర్ల సంపద మనదేశ వార్షిక బడ్జెట్ కంటే ఎక్కువగా ఉన్నందువల్ల మనం సిగ్గుపడాలా? ఆనందపడాలా? ఏటా ఆరున్నర కోట్లమంది ప్రజలు ఆస్పత్రి ఖర్చుల ఫలితంగా అప్పులపాలై దారిద్య్రంలో జారిపోవడం దుఃఖదాయకం కాదా? సంపన్న పెట్టుబడిదారులూ – పేదప్రజల మధ్య వ్యత్యాసం మాత్రమే కాదు. వేతన జీవుల మధ్య వ్యత్యాసం కూడా కలవరం కలిగించే మరో అంశం. ఒక పెద్ద గార్మెంట్ పరిశ్రమలో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌కు ఒక సంవత్సర కాలంలో వచ్చే వేతనం మొత్తాన్ని సంపాదించాలంటే, కనీస వేతనం పొందే గ్రామీణ కార్మికునికి 961 సంవత్సరాలు పడుతుందట! ఎన్ని తరాలు గడిచిపోవాలి? మన డెమోక్రసీ సృష్టించిన ఈ అసమానతలను తొలగించి మానవీయ సమాజానికి పునాదులు వేయగల సోషల్ డెమోక్రసీ వైపు ఈ వ్యవస్థను ఎవరు నడిపించాలి?

అటువంటి మార్పులకు టార్చ్ బేరర్‌గా నిలబడగలిగిన నాయకుడెవరైనా ఉన్నారేమో చూడాలంటే మనం నవతరం నాయకత్వాన్ని పరిశీలించవలసి ఉంటుంది. పార్టీ వ్యవస్థల ప్రభావం తగ్గుతూ, నాయకుల ప్రాబల్యం పెరుగుతున్న దశ కనుక నాయకత్వ పరిశీలనే సమంజసమైనది. అందులోనూ ప్రభావవంతమైన నాయకత్వ దక్షత గలిగిన వారిని పరికించడమే ఉచితం. అరవై నుంచి ఎనభై యేళ్ల వయసున్న నేతలంతా సంప్రదాయ రాజకీయ విధానాల్లోంచి వచ్చినవారే. కొందరికి ఉద్యమాల నేపథ్యం ఉన్నది. కానీ, ప్రజలందరినీ సాధికారం చేయడం, వ్యవస్థను సోషల్ డెమోక్రసీ వైపు మళ్లించడం వంటి ఎజెండాను చేపట్టలేదు. నవతరం నేతల్లో ఫిఫ్టీ (50) క్లబ్, ఆ క్లబ్‌కు చేరువవుతున్న నాయకులున్నారు.

ఫిఫ్టీ క్లబ్‌లో ప్రభావం చూపగల నాయకుల్లో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్, ఆదిత్యనాథ్ ఉన్నారు. అమిత్ షా (58) అరవైకి చేరువలో ఉన్నారు. రాహుల్‌గాంధీ తనకు జాతీయ స్థాయిలో క్రియాశీల పాత్ర పోషించే అవకాశం లభించినప్పటికీ సిద్ధాంత రాహిత్య పరిపాలనలోనే కొనసాగారు. పేదలకు ఉపకరించిన ఒక్క 'నరేగా' కార్యక్రమం తప్ప మహిళా సాధికారతకు గానీ, విద్యా, వైద్య రంగాల పటిష్ఠతకు గానీ చేపట్టిన మరో కార్యక్రమం లేదు. కేజ్రీవాల్ కొంత భిన్నమైన నాయకుడు. విద్య – వైద్య రంగాల్లో ఆయన తన మార్కును ప్రదర్శించాడు. అయితే 70 శాతం గ్రామీణ ప్రజలున్న దేశంలో ఆయన పూర్తి పట్టణ ప్రాంతమైన ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. పంజాబ్ పాలనా ఫలితాలను చూసిన తర్వాతనే ఆయనను అంచనా వేయగలం. ఆదిత్యనాథ్‌కు సిద్ధాంతాలున్నాయి. ఆయనవి

ఫిఫ్టీ క్లబ్‌కు చేరువవుతున్న ప్రభావశీల నేతల్లో అఖిలేశ్ యాదవ్, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేటీ రామారావు తదితరులున్నారు. అఖిలేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్ల కాలంలో క్యాస్ట్ (కుల) పోలరైజేషన్ తీసుకు రాగలిగారు గానీ క్లాస్ (వర్గ) పోలరైజేషన్‌ను సాధించలేకపోయారు. పేదవర్గాల సాధికారత సాధనకు వర్గ చైతన్యం కూడా అవసరం. కేటీఆర్ నాయకత్వ పటిమను చాటుకుంటున్నప్పటికీ ఇంకా తండ్రిచాటు బిడ్డకిందే లెక్క. ఆయన సొంతంగా పగ్గాలు చేపట్టిన తర్వాతనే సోషల్ డెమోక్రసీ పట్ల ఆయనకున్న అభిప్రాయాలు వ్యక్తమయ్యేది.

ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం అనే త్రిరత్నాలకు జగన్ మోహన్‌రెడ్డి తన పరిపాలనలో పెద్దపీట వేశారు. పౌరులకు నిజమైన స్వేచ్ఛ, సమానత్వం అనేవి వారిని పేదరికం నుంచి విముక్తి చేసినప్పుడే సాధ్యమవుతాయనే తన విశ్వాసాన్ని ఆయన బహిరంగంగా ప్రకటించారు. అంబేడ్కర్ ఆలోచనా విధానం తమ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకున్నదని ప్రకటించారు. రాజ్యాంగ పీఠికలోని అంశాలతోపాటు ప్రపంచ బ్యాంకు సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను కూడా గమనంలోకి తీసుకుంటూ బడ్జెట్‌లకూ, ప్రభుత్వ విధానాలకూ రూపకల్పన చేస్తున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు ఇప్పటికే పలు రాష్ట్రాల బృందాలను ఆకర్షించాయి. మహిళా సాధికారతకు చేపట్టిన కార్యక్రమాలు ప్రత్యేకంగా అధ్యయనం చేయదగినవి.

హిందూ రాష్ట్ర సిద్ధాంతాలు. లౌకికత్వానికి చోటు లేని డెమోక్రసీ అసలు డెమోక్రసీగానే పరిగణించలేము. ఇక సోషల్ డెమోక్రసీ గురించి ఆలోచించడం వృథా!

ఫిఫ్టీ క్లబ్‌కు చేరువవుతున్న ప్రభావశీల నేతల్లో అఖిలేశ్ యాదవ్, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేటీ రామారావు తదితరులున్నారు. అఖిలేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్ల కాలంలో క్యాస్ట్ (కుల) పోలరైజేషన్ తీసుకురాగలిగారు గానీ క్లాస్ (వర్గ) పోలరైజేషన్‌ను సాధించలేకపోయారు. పేదవర్గాల సాధికారత సాధనకు వర్గ చైతన్యం కూడా అవసరం. కేటీఆర్ నాయకత్వ పటిమను చాటుకుంటున్నప్పటికీ ఇంకా తండ్రిచాటు బిడ్డకిందే లెక్క. ఆయన సొంతంగా పగ్గాలు చేపట్టిన తర్వాతనే సోషల్ డెమోక్రసీ పట్ల ఆయనకున్న అభిప్రాయాలు వ్యక్తమయ్యేది.

ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం అనే త్రిరత్నాలకు జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలనలో పెద్దపీట వేశారు. పౌరులకు నిజమైన స్వేచ్ఛ, సమానత్వం అనేవి వారిని పేదరికం నుంచి విముక్తి చేసినప్పుడే సాధ్యమవుతాయనే తన విశ్వాసాన్ని ఆయన బహిరంగంగా ప్రకటించారు. అంబేడ్కర్ ఆలోచనా విధానం తమ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకున్నదని ప్రకటించారు. రాజ్యాంగ పీఠికలోని అంశాలతోపాటు ప్రపంచ బ్యాంకు సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను కూడా గమనంలోకి తీసుకుంటూ బడ్జెట్‌లకూ, ప్రభుత్వ విధానాలకూ రూపకల్పన చేస్తున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు ఇప్పటికే పలు రాష్ట్రాల బృందాలను ఆకర్షించాయి. మహిళా సాధికారతకు చేపట్టిన కార్యక్రమాలు ప్రత్యేకంగా అధ్యయనం చేయదగినవి. పరిపాలన వికేంద్రీకరణ, పారదర్శక పాలనకు సంబంధించి ఇంతకంటే ఇంకా ముందుకు వెళ్లడం అసాధ్యం.

నిన్ననే జరిగిన ఒక కార్యక్రమంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ పేదల అనుకూల విధానాలపై పెత్తందార్లు యుద్ధం చేస్తున్నారనీ, మనం ఓడిపోతే పేద ప్రజలు నష్టపోతారనీ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇది నిజం. సాధికారత కోరుకుంటున్న పేద ప్రజల మీద, సోషల్ డెమోక్రసీని కాంక్షిస్తున్న వర్గాల మీద, పేదరికం నుంచి విముక్తిని కోరుకుంటున్న ప్రజల మీద ఆంధ్రప్రదేశ్‌లో పెత్తందార్లు యుద్ధం చేస్తున్నారు. పేద పిల్లలు ఇంగ్లిషు మీడియంలో చదవడాన్ని వారు ఈసడించుకుంటున్నారు. రాజధాని ప్రాంతాల్లో పేదలకు ఇళ్లు ఇస్తే 'కుల' సమతౌల్యం దెబ్బతింటుందని చీదరించుకుంటున్నారు. 'మీ వర్గాల్లో ఎవరు పుడతార'ని అసహ్యించుకుంటున్నారు. 'మగపిల్లాడు పుట్టాలి గానీ ఆడపిల్ల పుట్టడమేమిట'ని ఎకసెక్కాలు చేస్తున్నారు. 'దళితులకు మీకెందుకురా అధికారాలు, పదవులూ' అంటూ దబాయిస్తున్నారు. పేద మహిళలు 30 లక్షలమందికి ఇళ్లు కట్టించడాన్ని ఆక్షేపిస్తూ కోర్టుల మెట్లెక్కుతున్నారు. ఈ వర్గాలకు అండగా నిలబడిన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం మీద కత్తిగట్టారు. 'కట్టుకథకూ – పెట్టుబడికీ పుట్టిన విషపుత్రిక... ఆంధ్రపత్రిక' అని అప్పుడెప్పుడో శ్రీశ్రీ అన్నారు. ఇప్పుడు 'రంకుతనానికీ – బొంకుతనానికీ పుట్టిన మాఫియా... ఎల్లో మీడియా' అనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇన్ని దాడులకు గురవుతున్న సోషల్ డెమోక్రసీ వైపు జరుగుతున్న ప్రయాణానికి వైఎస్ జగన్ టార్చ్ బేరర్‌గా నిలబడ్డారు. ఆ రాష్ట్ర పేద ప్రజలు మరో మూడు రోజుల్లో ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి ఎదురుచూస్తున్నారు.

vardhelli1959@gmail.com

ఆయన చెప్పాలనుకున్నది చెప్పారు

అభిప్రాయం




డాక్టర్ దేవరాజు మహారాజు

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ (1861–1941) సాహిత్యంలో నోబెల్ బహుమతి సాధించిన భారతీయుడిగా మనందరికీ తెలుసు. గీతాంజలి రచనకు 1913లో ఆ గౌరవం ఆయనకు దక్కింది. ఆయన హేతువాదో, నిరీశ్వరవాదో కాదు. అయినా కూడా, దేవుడిపట్ల ఆయన తన అభిప్రాయం స్పష్టంగానే చెప్పారు. 'నేను దేవుణ్ణి ప్రేమిస్తాను. ఎందుకంటే, ఆయనను తిరస్కరించే స్వేచ్ఛ ఆయన నాకు ఇస్తాడు కాబట్టి' అని మార్మికంగా చెప్పారు. ఇదే విషయం మీద ఆయన రాసిన చిన్న కథను తెలుగులో పొందుపరుస్తున్నాను.

'గుళ్ళో దేవుడు లేడు' అని అన్నాడు సాధువు. రాజుకు కోపం వచ్చింది. 'ఏమిటీ? గుళ్ళో దేవుడు లేడా? ఏమిటీ? మీరు నాస్తికుడిలా మాట్లాడుతున్నారా? మహాత్మా! అమూల్యమైన వజ్ర వైఢూర్యాలతో పొదగబడిన సింహాసనంపై మెరుస్తున్న ఆ బంగారు ప్రతిమను చూసి కూడా మీరు దేవుడు లేడు అని అంటే నేనేమి చెప్పేదీ?'

'నిజమే! అది రాచరికపు ఆర్భాటాలతో, రాజసంతో విరాజిల్లుతూ ఉంది. కాదనను కానీ, అది ప్రతిమ మాత్రమే! దేవుడు అనేవాడు ఎక్కడా లేడు' సౌమ్యంగా బదులిచ్చాడు సాధువు. రాజు కోపంతో ఊగిపోయాడు. '20 లక్షల బంగారు నాణేలు ధారపోసి ఆకాశాన్నంటే అద్భుతమైన ఈ భారీ కట్టడం కట్టించాను కదా? అన్ని ఆచారాలు పాటించాకే సంప్రదాయబద్ధంగా విగ్రహ ప్రతిష్ఠ చేయించాను కదా? అయినా మీరు గుడిలో దేవుడు లేడని అంటున్నారే? మీ వివేకం ఏమయ్యింది మహాత్మా? ఎందుకు అలా మాట్లాడుతున్నారూ?' కసిగా పెద్ద గొంతుతో అన్నాడు రాజు. అందుకు సాధువు ప్రశాంత వదనంతో ఇలా అన్నాడు:

'ఇదే సంవత్సరం రెండు కోట్ల మంది నీ ప్రజలు కరువులో విలవిలలాడారే! వేలమంది భిక్ష కోసం నీ ఇంటి ముందు నిలబడి అర్థించారే! అయినా వట్టి చేతులతో నిరాశతో తిరిగి పోయారే – గుర్తుంది కదా? అప్పుడే దేవుడు ఈ ఆలయం వదిలి వెళ్ళి పోయాడు. కష్ట కాలంలో తన వారికి అండగా నిలబడని ఓ లోభి నాకు ఇల్లు కట్టిస్తే – అందులో నేను ఎలా ఉండగలనూ? ప్రేమ, కరుణ, అహింసలు లేనిచోట నేనెలా ఉండగలనూ?– అంటూ దేవుడు ఈ దేవాలయం వదిలి వెళ్ళిన విషయం నువ్వు గమనించలేదా రాజా' అన్నాడు సాధువు.



రవీంద్రనాథ్ టాగూర్

'అవునా? అయితే ఆయన ఎక్కడికి వెళ్ళాడూ?' కంగారుగా అడిగాడు రాజు.

'రహదారికి ఇరువైపులా పడి ఆకలితో తల్లడిల్లుతున్న పేదల వద్దకు పోయాడు. సముద్రపు నురగవలె నువ్వు కట్టించిన గుడి అంతా శూన్యం. అందులో ఇక ఏమీ లేదు. ఏమీ ఉండదు' నింపాదిగా చెప్పాడు సాధువు. 'నువ్వో మోసగాడివని గ్రహించాను. నీకు దేశ బహిష్కరణ శిక్ష విధిస్తున్నాను' అని అరిచాడు రాజు.


'అక్కర లేదు. నేనే నీ రాజ్యం వదిలి వెళుతున్నాను. దయ, మానవత్వం లేని ఈ చోటును దేవుడే విడిచి వెళ్ళాడు. నువ్వు కట్టించిన గుడినీ, నీ రాజ్యాన్నీ వదిలి వెళ్ళిపోయాడు. మరి, నేను మాత్రం ఇక్కడ ఎలా ఉండగలనూ? నీ సంపదను చూసుకుని మురిసిపోతున్నావ్. అహంకారంతో దేవుణ్ణి వెళ్ళగొట్టినవాడివి. దయచేసి నీ భక్తిని కూడా వదిలేయ్. బాగుపడతావ్' అని చెబుతూ సాధువు అక్కడి నుంచి కదిలాడు. 'దేవుడంటే ప్రతిమ కాదు, సేవా భావం! మానవత్వం!! అవి లేని వాడి దగ్గర నేను మాత్రం ఎందుకుంటానూ?' అని అనుకుంటూ సాధువు వెళ్ళిపోయాడు.

రవీంద్రుడు విశ్వకవి కనుక, ప్రపంచ స్థాయి రచయిత గనుక, ఆయన చెప్పాలనుకున్నది ఈ కథలో స్పష్టంగానే చెప్పారు. ఎవరైనా అర్థం చేసుకోలేకపోతే అది వారి తప్పు. రవీంద్రుడిది కాదు. 2022 జూలై చివరలో 'నేనంటే ఎవరు?' రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు స్వీకరించడానికి నేను కలకత్తా వెళ్ళినప్పుడు జూరసంకో – తాకూర్‌బారి (రవీంద్రుడి ఇల్లు) వెళ్ళి చూశాం. ఇల్లంతా తిరుగుతూ ఉంటే, గదులన్నీ పరిశీలిస్తూ ఉంటే ఒక చిత్రమైన అనుభూతికి లోనయ్యాను. ఆ ఇంట్లో ఆయన పుట్టిన గది, పెరిగి తిరుగాడిన వరండాలు, అతిథులను కలిసే హాలు, రాసుకునే బల్ల, ఆయన పడక గది, దాని పక్కనే ఆయన కన్నుమూసిన గది – చూసేసరికి అవన్నీ అప్పుడే నా కళ్ళముందు జరిగిపోయాయన్న భావన! భావుకతను కాలం అడ్డుకోలేదు కదా? సముద్రంలోంచి విడివడ్డ ఒక నీటి చుక్క వలె నేను బయటికి నడుస్తున్నప్పుడు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఎందుకో బరువెక్కాయి.

వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

ఉపయోగపడనిది ఏది?

ఒక యువకుడు ఓ గురువు దగ్గరకు వెళ్ళి "గురువు గారూ! నన్నందరూ దేనికీ పనికిరాని వాడినని అంటున్నారు. కనుక నన్ను మీ శిష్యుడిగా స్వీకరించి నాకేదన్నా మంచి మార్గం చెప్పండి" అన్నాడు. అతని మాటలన్నీ విన్న గురువుగారు, "సరే! ఇక్కడి పెరట్లో ఉపయోగపడని వస్తువంటూ ఏదైనా నీకు కనిపిస్తే తీసుకురా" అన్నారు. అతను అలాగే అని పెరట్లోకి వెళ్లి ఓ మూల ఉన్న



జ్యోతిర్మయం

రంపపు పొట్టును తీసుకొచ్చాడు. అయితే గురువు గారు "నీకిది పనికి రానిదిగా కనిపించిందా... కానీ ఈ పొట్టంతా పొయ్యి మండటానికి ఉపయోగ పడుతుందిగా" అన్నారు.

ఆ మాటతో అతను అక్కడి నుంచి బయటకు వచ్చాడు. పనికిరానిది చెత్త కదా అనుకున్నాడు. కానీ దానిని అమ్ముకుని తిండికి కావలసిన డబ్బు సంపాదించింది ఒక ముదుసలి. ఓ రోడ్డు పక్కన గడ్డిపరకలు, రాలిన ఈకలు కనిపించాయి. అవి ఎందుకూ పనికిరావనుకుని వాటిని తీసుకుందామనుకున్న వేళ ఓ పక్షి వాటితో గూడు కట్టుకోవడం చూశాడు. ఇలా మరి కొన్ని ఉదాహరణలు చూసిన తర్వాత చివరికి ఈ ప్రపంచంలో ఉపయోగపడనిదంటూ ఏదీ లేదని గ్రహించాడు. ఆ నిజాన్ని గ్రహించేలా చేసిన గురువుగారి పాదాలకు నమస్కరించాడు.

– యామిజాల జగదీశ్

19, 20 తేదీల్లో జగనన్న సాంస్కృతిక సంబరాలు

విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర సృజనాత్మక సమితి, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 19, 20 తేదీల్లో 'జగనన్న సాంస్కృతిక సంబరాలు' నిర్వహిస్తున్నట్లు సృజనాత్మక సమితి సీఈవో ఆర్.మల్లికార్జునరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండురోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, శాస్త్రీయ సంగీతం, డప్పులు, గరగలు, తప్పెట గుళ్లు, చెక్కభజన, పులివేషాలు, బుట్టబొమ్మలు, కాళికా వేషాలు, ఉరుములు, థింసా, కొమ్ముకోయ, సవర, లంబాడీ నృత్యం తదితర విభాగాల్లో జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి విభాగంలో జోనల్ స్థాయి గ్రూప్ విజేతలకు రూ.25 వేలు, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.లక్ష చొప్పున బహుమతులు అందజేస్తామని తెలిపారు.

స్టీల్ ప్లాంట్ కోసం తిరుమలకు కాలినడకన

ఉక్కునగరం (గాజువాక): తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొండకు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు ముగ్గురు శనివారం కాలినడకన బయల్దేరారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నుంచి కాపాడాలని వేంకటేశ్వరస్వామికి విన్నవించేందుకు స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగం ఉద్యోగులు గంటల రామారావు, రాపర్తి శ్రీనివాసరావు, బ్లాస్ట్‌ఫర్నేస్ ఉద్యోగి నరహరిశెట్టి విష్ణుషైన్ బాబు శనివారం కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాష్ట్రంలో ఉన్న పెద్ద సంస్థ విశాఖ స్టీల్‌ప్లాంట్ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులుగా తమపై కూడా ఉందన్నారు.

దేశంలో విద్యుత్ వాహనాల జోరు

2030 నాటికి దేశంలోని రోడ్లపై సగం ఎలక్ట్రిక్ టూ వీలర్లే!

- టూ వీలర్ సెగ్మెంట్‌లో 40–45 శాతం వాటాను ఆక్రమించనున్న విద్యుత్ వాహనాలు
- వచ్చే ఎనిమిదేళ్లలో 66 శాతం మంది చేతుల్లోకి ఈవీలు



సాక్షి, అమరావతి: దేశంలో విద్యుత్ వాహనాల(ఈవీ) అమ్మకాలు జోరందుకున్నాయి. వీటిని ఉపయోగించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2030 నాటికల్లా దేశంలోని టూ వీలర్ సెగ్మెంట్‌లో ఏకంగా 40–45 శాతం విద్యుత్ వాహనాలే ఉంటాయని బైన్–కో అనే సంస్థ అధ్యయనంలో వెల్లడయ్యింది. రాబోయే ఎనిమిదేళ్లలో మొత్తంగా 66 శాతం మంది విద్యుత్ వాహనాలనే వాడతారని ఈ అధ్యయనం తేల్చింది. విద్యుత్ వాహనాలు తక్కువ ధరకే అందుబాటులో ఉండటం, రిపేర్లకు అవకాశం తక్కువ కావడం, మెయింటనెన్స్ ఖర్చు కూడా చాలా తక్కువ ఉండటంతో వాహనదారులు వీటిని ఎంచుకుంటున్నారని అధ్యయనంలో వెల్లడైంది. అలాగే వాయు, శబ్ద కాలుష్యాలు లేకపోవడం కూడా అమ్మకాల పెరుగుదలకు ఒక కారణంగా తేలింది. కేంద్ర ప్రభుత్వం కూడా కాలుష్యానికి చెక్ పెట్టేందుకు 2030 నాటికి 30 శాతం ఈవీ కార్లు, 80 శాతం ఈవీ టూ వీలర్లు, 70 శాతం ఈవీ కమర్షియల్ వాహనాలను మార్కెట్‌లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

వేగంగా పెరుగుతున్న అమ్మకాలు..

మన దేశంలో మొదటి విద్యుత్ వాహనాన్ని స్కూటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 1996లోనే తయారు చేసింది. 'విక్రమ్ సఫా' అనే పేరుతో త్రీ వీలర్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. దాదాపు 400 వాహనాలను విక్రయించారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో బీహెచ్ఈఎల్ 18 సీట్లున్న ఎలక్ట్రిక్ బస్సును రూపొందించింది. 2001లో బెంగళూరుకు చెందిన 'రెవా' అనే సంస్థ కూడా ఈవీ కార్ల పరిశ్రమలోకి ప్రవేశించింది. 2012 నుంచి ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల్లో పెరుగుదల మొదలైంది. ఆ ఏడాది 6 వేల వాహనాలకు రిజిస్ట్రేషన్లవ్వగా.. 2015లో 9 వేలు, 2016లో 50 వేల మార్కును దాటేసింది. 2016–2019 మధ్యలో ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్ 51,129 నుంచి 1.61 లక్షలకు పెరిగింది. 2020లో కోవిడ్ వల్ల 1.19 లక్షల ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలే జరిగాయి. 2021 నుంచి మళ్లీ ఊపందుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 13.34 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు తిరుగుతుండగా.. ఇతర వాహనాల సంఖ్య 27.81 కోట్లుగా ఉంది. 2030 నాటికి ఈ సంఖ్యలో సగభాగం ఎలక్ట్రిక్ వాహనాలే ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి.



- 500 మందికిపైగా నృత్యకళాకారులతో 13.5 నిమిషాల ప్రదర్శన

విజయవాడ కల్చరల్: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో ఇంటర్నేషనల్ కర్నాటిక్ మ్యూజిక్ అండ్ డాన్స్ అసోసియేషన్ (ఐసీఎండీఏ) ఆధ్వర్యంలో శనివారం 500 మందికిపైగా నృత్యకళాకారులు 13.5 నిమిషాల పాటు చేసిన నృత్య ప్రదర్శన కనువిందు చేసింది. భారతీయ నృత్య సంప్రదాయ రీతులను ప్రపంచానికి చాటి చెప్పాలనే ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసీఎండీఏ ప్రధాన కార్యదర్శి జనార్దన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ రికార్డ్ సంస్థల ప్రతినిధుల నుంచి సర్టిఫికెట్లు అందుకున్నట్లు చెప్పారు. ప్రముఖ సంగీత వాయిలీన్ విద్వాంసులు అవసరాల కన్యాకుమారి, ప్రముఖ నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, నాట్యాచార్యులు డాక్టర్ కృష్ణకుమార్, భాగవతుల వెంకట్రామశర్మ, సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.గోవిందరాజన్ పాల్గొన్నారు.

గల్లంతైన మరో ముగ్గురు మృతదేహాలు లభ్యం


మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

పెనమలూరు: కృష్ణానదిలో ఈతకు వెళ్లి గల్లంతైన చిన్నారుల మృతుల సంఖ్య ఐదుకు చేరింది. శుక్రవారం రెండు మృతదేహాలు లభ్యం కాగా, శనివారం మరో మూడు లభ్యమయ్యాయి. విజయవాడ పటమట ప్రాంతానికి చెందిన 7గురు చిన్నారుల్లో శుక్రవారం ఐదుగురు గల్లంతయ్యారు. వారిలో ఇద్దరి మృతదేహాలను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. అధికారులు రాత్రి గాలింపు చర్యలు నిలిపివేయగా శనివారం ఉదయం ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దింపింది. షేక్ బాజీ, మద్దాల బాలు, షేక్ హుస్సేన్ మృతదేహాలను సిబ్బంది వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా మృతదేహాలను చూసి చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు.

అందరికీ ఇళ్లు ప్రభుత్వ లక్ష్యం: మంత్రి రజిని

- చిలకలూరిపేటలో 2,272 టిడ్కో గృహాలు పంపిణీ

చిలకలూరిపేట: పేదలందరికీ ఇళ్లు ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఏపీ టిడ్కో ద్వారా నిర్మించిన 2,272 గృహాలను మంత్రి శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా చిలకలూరిపేటలో ఫేజ్–1 కింద నిర్మించిన 4,512 టిడ్కో గృహాల్లో తొలి విడతగా 2,272 గృహాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో మిగిలిన గృహాలు కూడా పంపిణీ చేస్తామన్నారు. ఫేజ్–2 కింద నిర్మిస్తున్న మరో 1,008 గృహాల పనులు త్వరగా పూర్తి చేసి పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో పేదలకు మేలు చేస్తుంటే చంద్రబాబు, దుష్టచతుష్టయం ఓర్వలేక విషం


టిడ్కో గృహాల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి విడదల రజిని

కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, పేదలకు అండగా ఉన్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, టిడ్కో ఎస్ఈ కోటేశ్వరరావు, ఈఈ జి.ప్రసాదరావు, మెప్మా పీడీ వెంకటనారాయణ, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై రెండు ఆర్టీసీ బస్సులు దగ్ధం

- సుమారు రూ.30 లక్షల నష్టం
- విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ డిపోలో ఘటన


మంటల్లో దగ్ధం అవుతున్న బస్సులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): కంప్రెషర్ నేచురల్ (సీఎన్‌జీ) గ్యాస్ లీకయిన కారణంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ డిపోలో రెండు బస్సులు దగ్ధం అయ్యాయి. ఒకటి పూర్తిగా దగ్ధం కాగా పక్కనే ఉన్న మరో బస్ పాక్షికంగా కాలిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ 11 జడ్ 7482 నంబర్‌గల మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ శుక్రవారం రాజమండ్రిలో ఏకలవ్య మోడల్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిమిత్తం స్పెషల్ సర్వీస్‌గా వెళ్లింది. తిరిగి రాత్రి సుమారు 2.30 గంటల సమయానికి డిపోకు చేరుకుంది. డిపో ఆవరణలోనే ఉన్న సీఎన్‌జీ గ్యాస్ బంక్‌లో గ్యాస్ నింపుకుని మెయింటెనెన్స్ కోసం గ్యారేజీలో పెట్టారు. అనంతరం గ్యారేజీ వెనుక భాగంలో పార్కింగ్ చేసేందుకు వెళుతుండగా గ్యాస్ సిలెండర్ల నుంచి గ్యాస్ లీకవ్వటాన్ని గమనించిన సిబ్బంది దగ్గరకు వెళ్లి చూసేలోపే మంటలు చెలరేగి బస్‌కు అంటుకున్నాయి. దీంతో అది పూర్తిగా దగ్ధం అయ్యింది. దాని పక్కనే పార్క్ చేసి ఉన్న ఏపీ జడ్ 7430 నంబర్‌గల మరో మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్‌కు మంటలు అంటుకుని పాక్షికంగా (డ్రైవర్ క్యాబిన్ తోపాటు వెనుక భాగాన కొన్ని సీట్లు) కాలిపోయింది. ఘటన జరిగిన విధానాన్ని ఆర్టీసీ ఉన్నతాధికారులు పరిశీలించారు.

ఢిల్లీలో అమరావతి రైతుల ధర్నా

సాక్షి, న్యూఢిల్లీ: అమరావతిని ఏపీ రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అమరావతి ప్రాంత రైతులు ధర్నా నిర్వహించారు. ధరణికోట నుంచి ఎర్రకోట పేరుతో ఢిల్లీకి చేరుకున్న రైతులు చేపట్టిన ఈ నిరసనకు సీపీఐ, కాంగ్రెస్, టీడీపీ, జనసేన నాయకులు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ కార్యదర్శి జేడీ శీలం, టీడీపీ ఎంపీలు రామ్మోహన్ నాయుడు, గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్రకుమార్, జనసేన నాయకుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో దిక్కులేదు.. ఢిల్లీలో దీక్షలా?

- 811వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: అమరావతిలో రైతుల మద్దతు లేక దొంగ యాత్రలు నిలిపి పలాయనం చిత్తగించిన కులవాదులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేస్తుండటం సిగ్గుచేటని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 811వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. రైతులు లేకుండా అమరావతి పేరుతో టీడీపీ నాయకులు, బాబు అండ్ కో బినామీలను వెంటేసుకుని ఢిల్లీలో నిరసన తెలపడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో అందరికీ ఎరుకేనన్నారు. రాజధాని అనేది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని కేం


రిలే నిరాహార దీక్షలో బహుజన నేతలు

ద్రం ఎప్పుడో కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, సుప్రీంకోర్టు కూడా ఇటీవల చీవాట్లు పెట్టినప్పటికీ వీరి వైఖరిలో మార్పు రాకపోవడం దుర్మార్గమని చెప్పారు. వీరంతా ఆడుతున్న డ్రామా కంపెనీని చూసి నేడు ఢిల్లీ వీధుల్లో నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పేదరికానికి అడ్డుకట్ట వేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద వర్గాలకు అండగా నిలుస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.నాయకులు నూతక్కి జోషి, పులిదాసు, ఈపూరి ఆదాం పాల్గొన్నారు.

శ్రీవారికి తిరుప్పావై నివేదన

తిరుమల/తిరుపతి కల్చరల్: ధనుర్మాసం ప్రారంభం కావడంతో తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం ఉదయం సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదించారు. జనవరి 14వ తేదీ వరకు తిరుప్పావై పారాయణం కొనసాగుతుంది. పవిత్ర ధనుర్మాసం సందర్భంగా పెద్దజీయర్ మఠంలో తిరుప్పావై పారాయణం ప్రారంభమైంది. పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి పాల్గొన్నారు.

వేదాల సారమే తిరుప్పావై :
వేదాల సారమే తిరుప్పావై అని తిరుమల చిన్నజీయర్‌స్వామి ఉద్ఘాటించారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అన్నమాచార్య కళామందిరంలో తిరుప్పావై ప్రవచనాల ప్రారంభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం ప్రవచన కర్త చక్రవర్తి రంగనాథన్‌స్వామి ధనుర్మాసం గురించి వివరించారు. శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, హెచ్‌డీపీపీ ఏఈవో సత్యనారాయణ, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ప్రోగ్రాం అధికారి పురుషోత్తం పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 14 గంటలు :
తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్లు ఒకటి నిండింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 48,928 మంది స్వామి వారిని దర్శించుకోగా, 23,322 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామికి కానుకల రూపంలో హుండీలో రూ.3.61 కోట్లు సమర్పించారు. శ్రీవారి దర్శన టోకెన్లు లేని భక్తులకు 14 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

- గ్రంథాలయ ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై హర్షం

సాక్షి, అమరావతి: జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచడంపై రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయం వద్ద రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు ఆధ్వర్యంలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో సమానంగా జిల్లా గ్రంథాలయ ఉద్యోగులకు కూడా ఉద్యోగ విరమణ వయస్సు పెంచడం సీఎం గొప్ప మనస్సుకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు వెన్నుదన్నుగా ఉంటామని గ్రంథాలయ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పూర్ణమ్మ, కార్యదర్శి రవికుమార్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కళ్లేపల్లి మధుసూదనరాజు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రంథాలయ ఉద్యోగులు

సామాన్యులకు వెలుగు రేఖ పద్మనాభరెడ్డి

- హైకోర్టు న్యాయమూర్తులు

విశాఖ లీగల్: హైకోర్టు సీనియర్ న్యాయవాది, దివంగత సి.పద్మనాభరెడ్డి సామాన్యుల జీవితాల్లో వెలుగు రేఖగా నిలిచారని హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. శనివారం విశాఖలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో పద్మనాభరెడ్డి స్మారక ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పద్మనాభరెడ్డి తనయుడు, హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ చాగరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. న్యాయవాదిగా తన తండ్రి నుంచి నేర్చుకున్న అనుభవ పాఠాల గురించి వివరించారు. న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య సత్సంబంధాలు అవసరమన్నారు. న్యాయవాదులు కోర్టులో ప్రవర్తించే తీరు చాలా ముఖ్యమన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి.శేషసాయి మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయపరమైన అంశాలు, చట్టాల గురించి వివరించారు. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం వల్ల నేడు అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. చట్టం అందరికీ సమానమేనన్నారు. మహిళల చట్టాలు సమర్థవంతంగా అమలు జరగాలన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్.. ఎన్నికల నేరాలు, తప్పుడు హామీలు తదితరాల గురించి వివరించారు. పద్మనాభరెడ్డి భారత న్యాయవ్యవస్థకు కరదీపిక అని చెప్పారు. న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ మన్మథరావు మాట్లాడుతూ.. పద్మనాభరెడ్డి 60 వేలకు పైగా కేసులను వాదించారని చెప్పారు. న్యాయమూర్తి జస్టిస్ బి.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ.. సత్వర న్యాయం పొందాలంటే.. కేసు దాఖలు చేసే సమయంలో సీనియర్ల సలహాలు, సరైన ధ్రువీకరణ పత్రాలు అవసరమన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.నగేష్ మాట్లాడుతూ.. కులాలు, మతాలు వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి ప్రభాకర్, ముప్పాళ్ల సుబ్బారావు, చెలసాని అజయ్‌కుమార్, వి.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు

విజయవాడ పుస్తక మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

- ఫిబ్రవరి 9 నుంచి 19వ తేదీ వరకు నిర్వహణ

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): విజయవాడ పుస్తక మహోత్సవం ఫిబ్రవరి తొమ్మిది నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షుడు బెల్లపు బాబ్జీ తెలిపారు. సొసైటీ లైబ్రరీ హాల్‌లో శనివారం విజయవాడ పుస్తక మహోత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా విజయవాడ పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది రింగ్‌రోడ్డును అనుకొని ఉన్న పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఇతర ఉన్నతాధికారులు సహకరిస్తున్నారని చెప్పారు. సుమారు 250 నుంచి 275 స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎమెస్కో ప్రచురణ కర్త విజయకుమార్, అధ్యక్షులు టి.మనోహర్ నాయుడు, కోశాధికారి కె.రవి, సహాయ కార్యదర్శి ఎ.బి.ఎస్.సాయిరామ్ పాల్గొన్నారు.

క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను శిక్షించవద్దు

- హైకోర్టు జడ్జి చీమలపాటి రవి

మెరకముడిదాం: విద్యార్థులను క్రమశిక్షణ పేరుతో శిక్షించవద్దని హైకోర్టు జడ్జి చీమలపాటి రవి అన్నారు. తన స్వగ్రామమైన విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బైరిపురంలో తన తల్లిదండ్రుల 60వ వివాహ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రేమతో కూడిన విద్యను అందించిన నాడే చక్కగా విద్యాబుద్ధులు నేర్చుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి సాయికళ్యాణ చక్రవర్తి, చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి విజయ రామేశ్వరి పాల్గొన్నారు.



బైరిపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో ముచ్చటిస్తున్న హైకోర్టు జడ్జి చీమలపాటి రవి

చైనాలో వచ్చే ఏడాది కోవిడ్‌తో 10 లక్షల మంది మృతి?

అమెరికా సంస్థ తాజా హెచ్చరికలు

బీజింగ్: చైనా జీరో కోవిడ్ విధానాలను ఎత్తివేయడంతో ఆ దేశంలో కరోనా విలయతాండవం చేస్తుందని అమెరికాకు చెందిన ఓ సంస్థ అంచనా వేసింది. కేసుల సంఖ్య ఇలాగే పెరుగుతూ పోతే 2023లో కరోనాతో ఏకంగా 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉందని అమెరికాకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ ఎవాల్యుయేషన్ (ఐహెచ్‌ఎంఈ) హెచ్చరించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి చైనాలో కరోనా తారా స్థాయికి చేరుకుంటుందని దేశ జనాభాలో మూడో వంతు మంది కరోనా బారిన పడతారని ఐహెచ్‌ఎంఈ డైరెక్టర్ క్రిస్టోఫర్ ముర్రే తెలిపారు. చైనా అనుసరించిన కఠినమైన జీరో కోవిడ్ విధానాలపై ప్రజా నిరసన వెల్లువెత్తడంతో ప్రభు త్వం వాటిని పూర్తిగా ఎత్తేసింది. రోజుకి లక్షల్లో కేసులు వెలుగులోకి వస్తున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. చైనాలో ప్రస్తుతం వ్యాపిస్తు న్న ఒమిక్రాన్ వేరియెంట్‌కు చాపకింద నీరులా విస్తరించే గుణం ఉండడంతో ఎన్ని కఠినమైన నిబంధనలు విధించినా మహమ్మారికి అడ్డుకట్ట వేయడం సాధ్యం కాదని ముర్రే పేర్కొన్నారు.

మార్మిక వృత్తాల గుట్టు వీడింది



వాషింగ్టన్: అంతరిక్షంలో సుదూరాల్లో అప్పుడప్పుడూ తళుక్కుమనే మార్మిక వృత్తాల గుట్టును భారత జెయింట్ మీటర్‌వేవ్ రేడియో టెలిస్కోప్ (జీఎంఆర్‌టీ) తాజాగా ఛేదించింది. భారత్‌తో పాటు పలు ఇతర దేశాలకు చెందిన అంతర్జాతీయ సైంటిస్టుల బృందం జీఎంఆర్‌టీ సాయంతో వీటిపై లోతుగా పరిశోధనలు చేసింది. ఆడ్ రేడియో సర్కిల్స్ (ఓఆర్‌సీ)గా పిలిచే ఇవి థర్మో న్యూక్లియర్ సూపర్‌నోవా తాలూకు అవశేషాలు అయ్యుంటాయని అత్యంత శక్తిమంతమైన రేడియో టెలిస్కోప్‌ల సాయంతో తేల్చింది. విశ్వంలో సంభవించే అతి పెద్ద పేలుళ్లను సూపర్‌నోవాగా పిలుస్తారన్నది తెలిసిందే. ఈ ఓఆర్‌సీల నుంచి నిరంతరం భారీగా రేడియో ధార్మికత వెలువడుతూ ఉంటుంది. వీటిలో కొన్ని ఏకంగా 10 లక్షల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయంటారు. అంతేగాక అసంఖ్యాక గ్రహాలకు నిలయమైన మన పాలపుంత కంటే కూడా 10 రెట్లు పెద్దవట! ఈ పరిశోధనకు నైనిటాల్‌లోని ఆర్యభట్ట రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్ (ఏఆర్ఐఈఎస్) సైంటిస్టు డాక్టర్ అమితేశ్ ఒమర్ సారథ్యం వహించారు. పాలపుంతల్లో ఏదైనా తార అతి భారీ కృష్ణబిలాల సమీపానికి వెళ్లినప్పుడు దాని అనంతమైన ఆకర్షణశక్తి ప్రవాహాల ధాటికి ముక్కచెక్కలుగా విచ్ఛిన్నమై నశిస్తుంది. ఆ క్రమంలో దాని తాలూకు సగం శక్తిని ఊహాతీత వేగంతో కృష్ణబిలం సుదూరాలకు చిమ్ముతుంది. దాంతో సూపర్‌నోవా పేలుడును తలపిస్తూ భారీ పరిమాణంలో శక్తి విడుదలవుతుంది. హఠాత్తుగా పుట్టుకొచ్చే ఈ శక్తే భారీ వలయాల రూపంలో కనువిందు చేస్తుంటుందని పరిశోధన తేల్చింది. ఇది రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ జర్నల్‌లో పబ్లిషైంది.

క్లుప్తంగా...

భుట్టోపై భగ్గుమన్న బీజేపీ

దేశవ్యాప్తంగా నిరసనలు



న్యూఢిల్లీ: ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టోపై బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తంచేశాయి. భుట్టో వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ దేశవ్యాప్తంగా శనివారం పలు నగరాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. బిలావల్ దిష్టిబొమ్మలను దగ్ధంచేశారు. శనివారం దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలు, పట్టణాల్లోనూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ' భారత ప్రధానిపై అనాగరిక, హేయమైన నిందలు వేస్తున్న పాక్ మంత్రికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనల్లో ప్రజలంతా పాల్గొనాలి' అంటూ బీజేపీ ఒక ప్రకటన చేసింది.

మహా వికాస్ అఘాడీ భారీ నిరసన ర్యాలీ




ముంబై: ఏక్‌నాథ్ షిండే- బీజేపీ నేతృత్వంలోని రాష్ట్రపాలనను వ్యతిరేకిస్తూ ఉద్ధవ్ ఠాక్రే శివసేన వర్గం, నేషనలిస్ట్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ (మహా వికాస్ అఘాడీ–ఎంవీఏ) కూటమి ఆధ్వర్యంలో ముంబైలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఛత్రపతి శివాజీ మహరాజ్, మహాత్మా పూలే వంటి మహనీయులను మహారాష్ట్ర గవర్నర్ బీఎస్ కోష్యారీ అవమానించడాన్ని ఎంవీఏ కూటమి తీవ్రంగా తప్పుబట్టింది. కోష్యారీని గవర్నర్ పదవి నుంచి వెంటనే తప్పించాలని కూటమి అగ్రనేతలు డిమాండ్‌చేశారు. ముంబైలోని బైకుల్లాలో ప్రారంభమైన 'హల్లా బోల్' నిరసన ర్యాలీ.. నాలుగు కిలోమీటర్లు కొనసాగి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ వద్దకు చేరుకున్నాక ఉద్ధవ్ ఠాక్రేసహా కూటమి నేతలు ర్యాలీ వేదికపై ప్రసంగించారు. ' గవర్నర్‌ను పదవి నుంచి వెంటనే తప్పించాలి. లేదంటే మీకు గుణపాఠం నేర్పిస్తాం' అని ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్ హెచ్చరించారు.

జమాతె ఆస్తులు సీల్

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని నిషేధిత జమాతె ఇస్లామీ(జేఈఐ) సంస్థకు చెందిన కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను శనివారం రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) సీల్ వేసింది. బారాముల్లా, బందిపొరా, గందేర్‌బల్, కుప్వారా జిల్లాల్లోని సుమారు 12 ప్రాంతాల్లో ఉన్న రూ.100 కోట్ల విలువైన ఈ ఆస్తుల్లోకి ప్రవేశించడానికి గానీ, ఎవరూ వినియోగించుకోవడానికి ఇక వీలుండదని అధికారులు తెలిపారు. జేఈఐ తన నిధులను వేర్పాటు వాద కార్యకలాపాల కోసం, జాతి వ్యతిరేక, ఉగ్రవాద కార్యకలాపాల కోసం వినియోగించకుండా ఈ చర్య తీసుకున్నట్లు చెప్పారు. జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా జేఈఐకి సుమారు 188 ఆస్తులున్నట్లు ఎస్ఐఏ గుర్తించింది. వీటిపై విడతల వారీగా చర్యలు తీసుకుంటోంది.

కుమారస్వామి తనయుడికి జేడీయూ అసెంబ్లీ టికెట్



రామనగర: కర్ణాటక మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి కొడుకు, జేడీయూ యువజన విభాగం అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నిఖిల్‌ను దేవెగౌడ కుటుంబానికి కంచుకోటగా ఉన్న రామనగర స్థానం నుంచి నిలబెట్టనున్నట్లు జేడీయూ అధిష్టానం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్/మే నెలల్లో జరగాల్సిన ఎన్నికలకు అభ్యర్థిని ప్రకటించిన మొదటి రాజకీయ పార్టీగా జేడీయూ నిలిచింది. కుమారస్వామి భార్య అనిత ప్రస్తుతం రామనగర ఎమ్మెల్యేగా ఉన్నారు.

పౌర హక్కులకు... మేమే సంరక్షకులం

ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడింది కోర్టుల స్వతంత్రతే: జస్టిస్ చంద్రచూడ్



ముంబై: దేశంలో పౌరుల స్వేచ్ఛ తదితర హక్కులకు న్యాయస్థానాలే శ్రీరామరక్ష అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పునరుద్ఘాటించారు. ప్రజలు కూడా ఈ విషయంలో న్యాయవ్యవస్థపైనే అపారమైన నమ్మకం పెట్టుకున్నారని స్పష్టం చేశారు. శనివారం బాంబే బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జస్టిస్ అశోక్ హెచ్.దేశాయ్ స్మారకోపన్యాసం చేశారు. దేశంలో స్వేచ్ఛా దీపిక నేటికీ సమున్నతంగా వెలుగుతోందంటే దాని వెనక ఎందరో గొప్ప న్యాయవాదుల జీవితకాల కృషి దాగి ఉందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తన మనోగతాన్ని కుండబద్దలు కొట్టారు. ''ఏ కేసూ చిన్నది కాదు, పెద్దదీ కాదు. నిన్న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన ఒక సామాన్య కేసే ఇందుకు తాజా ఉదాహరణ. విద్యుత్ పరికరాల దొంగతనం కేసులో యూపీకి చెందిన ఒక వ్యక్తికి ట్రయల్ కోర్టు తొమ్మిది కేసుల్లో రెండేసి సంవత్సరాల చొప్పున జైలు శిక్ష విధించింది. కానీ అది ఏకకాలంలో, అంటే రెండేళ్లలోనే పూర్తి కావాలని స్పష్టమైన ఆదేశాలివ్వడం మర్చిపోయింది. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ తప్పిదాన్ని సరిదిద్దాల్సి వచ్చింది. లేదంటే చిన్న దొంగతనం కేసులో దోషి ఏకంగా 18 ఏళ్ల జైల్లో మగ్గాల్సి వచ్చేది. అందుకే మరోసారి చెప్తున్నా. జిల్లా కోర్టు మొదలుకుని హైకోర్టు, సుప్రీంకోర్టు దాకా ఏ కోర్టుకైనా చిన్న కేసు, పెద్ద కేసు అని విడిగా ఏమీ ఉండవు. అన్ని కేసులూ ముఖ్యమైనవే'' అన్నారు. పౌర హక్కుల్ని అంతిమంగా న్యాయవ్యవస్థే పరిరక్షిస్తుందని ఈ కేసుతో మరోసారి తేటతెల్లమైందని అభిప్రాయపడ్డారు. సదరు కేసులో అలహాబాద్ హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. దాంతో శిక్షను రెండేళ్లకు తగ్గిస్తూ సీజేఐ సారథ్యంలోని ధర్మాసనమే శుక్రవారం తీర్పు వెలువరించడం తెలిసిందే. ''మనిషి ప్రవర్తన సజావుగా ఉండేలా చూడటంలో చట్టంతో పాటు నైతికతది కూడా కీలక పాత్ర. మన బయటి ప్రవర్తనను చట్టం నియంత్రిస్తే మనోభావపరమైన లోపలి ప్రవర్తనను నైతికత దారిలో ఉంచుతుంది'' అని ఈ సందర్భంగా సీజేఐ అభిప్రాయపడ్డారు.

కోర్టుల వల్లే సుస్థిర ప్రజాస్వామ్యం

ఎమర్జెన్సీ సమయంలో కోర్టుల స్వతంత్ర వ్యవహార శైలే దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. సీజేఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు బాంబే హైకోర్టులో సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 నాటి ఎమర్జెన్సీ పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. ''ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కొంటూ స్వతంత్రంగా, నిర్భీతిగా వ్యవహరించే న్యాయస్థానాలే నాడు దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాయి. మనకబారిన ప్రజాస్వామ్య స్వేచ్ఛా ప్రమిద పూర్తిగా కొడిగట్టిపోకుండా జస్టిస్ రాణే వంటి న్యాయమూర్తులే కాపాడారు. బార్ నుంచి వచ్చిన న్యాయమూర్తులు కూడా ఇందులో కీలక పాత్ర పోషించి ప్రజాస్వామ్య పతాకాన్ని సమున్నతంగా నిలిపారు. మన ప్రజాస్వామ్యం ఇప్పటికీ సుస్థిరంగా నిలిచి ఉందంటే అదే కారణం'' అన్నారు. పలువురు న్యాయమూర్తులతో తాను పని చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. ''యువత న్యాయవాద వృత్తిని చేపట్టేలా ప్రోత్సహించడంలో బాంబే బార్ అసోసియేషన్ చురుకైన పాత్ర పోషించాలి. ఈ విషయంలో న్యాయమూర్తులపైనా గురుతరమైన బాధ్యత ఉంది'' అని అభిప్రాయపడ్డారు.

రూ.2 కోట్లు దాటితేనే 'జీఎస్టీ'నేరం

జీఎస్టీ అత్యున్నత మండలి నిర్ణయం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) నేర విచారణ విషయంలో అత్యున్నత స్థాయి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు కనీస పన్ను పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.1 కోటి నుంచి రూ.2 కోట్లకు పెంచింది. నకిలీ ఇన్వాయిస్‌లకు మాత్రం పన్ను పరిమితి రూ.1 కోటి కొనసాగించాలని శనివారం జరిగిన 48వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాకు ఈ విషయాలను వెల్లడించారు. దేశంలో జీఎస్టీ పన్ను చెల్లింపుదార్ల సంఖ్య 1.4 కోట్లు కాగా నెలకు సగటున రూ.1.4 లక్షల కోట్లు వసూలవుతున్నాయని వివరించారు. అధికారి విధులకు ఆటంకం కలిగించడం, ఉద్దేశపూర్వకంగా సాక్ష్యాల తారుమారు, సరఫరా సమాచారాన్ని ఇవ్వకపోవడం వంటి మూడు అంశాలను నేర జాబితా నుంచి తొలగించాలని కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. రిఫైనరీలకు సరఫరా చేసే ఇథైల్ ఆల్కహాల్‌పై పన్ను 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. అదనపు సుంకాల శాతాన్ని ప్రస్తుతం ఉన్న 50–150 శాతం శ్రేణి నుంచి 25–100 శాతం శ్రేణికి కుదించారు. పరిహార (కంపెన్సేషన్) పన్ను 22 శాతం విధించడానికి స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్స్ (ఎస్‌యూవీ) నిర్వచనంపై కూడా కౌన్సిల్ స్పష్టత ఇచ్చింది. ఇకపై 1,500 సీసీ ఆపైన ఇంజిన్ సామర్థ్యం, 4,000 మిల్లీమీటర్ల కంటే పొడవు, 170 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ గ్రౌండ్ క్లియరెన్స్ ఉంటే ఎస్‌యూవీగా పరిగణిస్తామని సీతారామన్ తెలిపారు. అదేవిధంగా, ఆన్‌లైన్ గేమ్‌లు గెలవడం అనేది ఒక నిర్దిష్ట ఫలితంపై ఆధారపడి ఉంటే పూర్తి పందెం విలువపై 28 శాతం జీఎస్టీ ఉంటుందన్నారు.

బిల్కిస్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ: బిల్కిస్ బానో అత్యాచారం, హత్య కేసు నిందితుని ముందస్తు విడుదల దరఖాస్తును పరిశీలించే అధికార పరిధి గుజరాత్ ప్రభుత్వానిదేన్న తీర్పును సమీక్షించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ కేసుకు సంబంధించిన 11 మంది దోషుల్లో ఒకరు ముందస్తు విడుదల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అది గుజరాత్ ప్రభుత్వ అధికార పరిధిలోని అంశమంటూ మే 13న కోర్టు తీర్పు వెలువరించింది. దానిపై సమీక్షకు బానో పెట్టుకున్న పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ విక్రం నాథ్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల ఇన్–చాంబర్ విచారణ జరిపింది. ఈ అంశంపై ఇప్పటికే సమీక్ష జరిగిందని అభిప్రాయపడుతూ దాన్ని తోసిపుచ్చింది. దీనిపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతీ మలీవాల్ అసంతృప్తి వెలిబుచ్చారు. 'హంతకులను గుజరాత్ ప్రభుత్వం స్వేచ్ఛగా వదిలేసింది. దీనిపై సుప్రీంకోర్టులోనే న్యాయం జరగకపోతే ఇక పౌరులు ఇంకెవరిని ఆశ్రయించాలి?' అని ప్రశ్నించారు. తీర్పు కాపీ చూశాక భావి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని బానో తరఫు న్యాయవాది శోభా గుప్తా తెలిపారు. అయితే మొత్తం 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాలు చేస్తూ బానో విడిగా వేసిన మరో పిటిషన్ సుప్రీంకోర్టు విచారణలో ఉంది. జీవిత ఖైదు అనుభవిస్తున్న వారిని గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడం తెలిసిందే.

'చైనా పే చర్చ' ఎప్పుడు ?

మోదీకి ఖర్గే సూటి ప్రశ్న



న్యూఢిల్లీ: ఛాయ్ పే చర్చా అంటూ ప్రతీసారి మాట్లాడే ప్రధాని మోదీ.. కీలకమైన చైనా అంశంపై 'చైనా పే చర్చ' ఎప్పుడు నిర్వహిస్తారంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు. 'అరుణాచల్‌లో వాస్తవాధీన రేఖ వెంట చైనా సైనికుల చొరబాటు యత్నంతో దేశ ప్రజల్లో నెలకొన్న భయాలను తొలగించి వారిలో విశ్వాసం పాదుకొల్పేలా ఎప్పుడు మాట్లాడతారు ? అని ప్రధాని మోదీకి ఖర్గే సూటి ప్రశ్నవేశారు. ' దేశ ప్రధాన భూభాగంతో ఈశాన్య రాష్ట్రాలను కలిపే సింహద్వారం 'సిలిగురి కారిడార్' భద్రతకు మరింత ముప్పు వాటిల్లేలా చైనా డోక్లామ్‌లో శాశ్వత నిర్మాణాలు పూర్తిచేసినట్లు వార్తలొచ్చాయి. డోక్లామ్ నుంచి జంపేరీ రిట్జ్ వరకు నిర్మాణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది దేశ భద్రతను మరింత ప్రమాదంలోకి నెట్టేయడమే. ఇలాంటి కీలక తరుణంలో 'చైనా పే చర్చ' ఎప్పుడు నిర్వహిస్తారు?' అని ఖర్గే శనివారం ట్వీట్‌చేశారు. కాగా, ప్రధాని వీటికి సమాధానాలు చెప్పాల్సిందేనంటూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పలు ప్రశ్నలు ట్వీట్‌చేశారు.

1. తూర్పు లద్దాఖ్‌లో 2020 జూన్ 20న భారత భూభాగంలోకి చైనా చొరబడలేదని ఎందుకు చెప్పారు ?
2. 2020 మే నెల ముందువరకు అక్కడి వేలాది కి.మీ.ల విస్తీర్ణంలో పహారా కాసే మన సేనలను ఆ తర్వాత చైనా సైన్యం అడ్డుకుంటే మీరేం చేశారు ?
3. కేబినెట్ ఆమోదించిన 'పర్వతప్రాంత మెరుపు దాడి దళం' కార్యరూపం ఎందుకు దాల్చలేదు?



ఇది బృహస్పతి తాలూకు ఉపగ్రహం అయో. ఉపరితలంపై అతి భారీ పరిమాణంలో పరుచుకున్న లావా ప్రవాహాల కారణంగా ఇలా ఎర్రగా వెలిగిపోతూ కనువిందు చేస్తోంది. ఎర్రని చుక్కలా కన్పిస్తున్నవి అగ్నిపర్వతాలు. అవి కొన్ని మైళ్ల ఎత్తుదాకా లావాను విరజిమ్ముతున్నాయట. జూనో స్పేస్‌క్రాఫ్ట్ క్లిక్‌మనిపించిన ఈ కళ్లు చెదిరే ఫొటోను నాసా తాజాగా విడుదల చేసింది. జూనో ఇలా 2025 దాకా బృహస్పతి, అయో చుట్టూ చక్కర్లు కొడుతూ మరింత సమాచారం చేరవేయనుంది.

మన సైనికులకు సెల్యూట్: రాజ్‌నాథ్

- చైనా సైనికులను మనవాళ్లు వీరోచితంగా తరిమికొట్టారు
- గాల్వాన్, తవాంగ్ ఘటనల్లో సాయుధ బలగాల పోరాట పటిమను ప్రశంసించిన రక్షణ మంత్రి



న్యూఢిల్లీ: జగడాల చైనాతో సరిహద్దు వెంట ఆ దేశ సైనికుల చొరబాటు యత్నాలను విజయవంతంగా అడ్డుకుంటూ భారత సైనికులు చూపించిన ధైర్యసాహసాలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ ఘన కీర్తులందించారు. పరిశ్రమల సమాఖ్య(ఫిక్కీ) ఆధ్వర్యంలో జరిగిన ''ఇండియా @ 100 : అమృతకాలం: సస్టెయినబుల్, ఇన్‌క్లూజివ్'' అనే కార్యక్రమంలో రాజ్‌నాథ్ ప్రసంగించారు. ' ప్రపంచం మరింత పురోగమించాలంటే భారత్ బలీయశక్తి(సూపర్ పవర్)గా ఎదగాలి. సూపర్‌పవర్‌గా ఎదగడమంటే ప్రపంచదేశాలపై ఏకఛత్రాధిపత్యం కాదు. వేరే దేశాల ఒక్క అంగుళం భూభాగాన్ని కూడా భారత్ ఆక్రమించుకోబోదు. ప్రపంచ శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తాం. ప్రపంచం మా కుటుంబమే. అంతేగాని సూపర్ పవర్ అంటే సామ్రాజ్య విస్తరణ కాదు' అని చైనాను పరోక్షంగా విమర్శించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్ట్సేలో చైనా సైనికుల చొరబాటు యత్నాన్ని భారత సైనికులు భగ్నంచేసిన అంశాన్ని రాజ్‌నాథ్ ప్రస్తావించారు. ' గాల్వాన్, తవాంగ్‌లలో మన సైనికుల తెగువ, దేశభక్తి, ధైర్యసాహసాలను ఎంత గొప్పగా పొగిడినా తక్కువే అవుతుంది. ఇక సరిహద్దు వెంట చైనాతో యుద్ధముప్పు పొంచి ఉన్నా, మోదీ సర్కార్ మొద్దు నిద్ర పోతోందంటూ విపక్ష నేతలు చేస్తున్న ప్రకటనలు పూర్తిగా నిరాధార ఆరోపణలు. జీఎస్‌టీ, ఉత్పత్తి ఆధారిత రాయితీ పథకం, సాగు సంస్కరణలు ఇలా ప్రతీ ప్రభుత్వ విధాననిర్ణయాలను విపక్షాలు తప్పుబట్టే ధోరణి ఆరోగ్యవంత ప్రజాస్వామ్యానికి శుభసూచకం కాదు' అని రాజ్‌నాథ్ విమర్శించారు. ' 1980ల వరకు ఆర్థికాభివృద్ధి విషయంలో చైనా, భారత్ ఒకే వేగంతో ముందుకెళ్లాయి. 1991లో భారత్‌లో ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్నాయి. కానీ చైనా దాదాపు అన్ని దేశాలను వెనక్కి నెట్టి లాంగ్ జంప్ చేసి అభివృద్ధిలో ముందుకు దూసుకుపోయింది. మళ్లీ 21వ శతాబ్దంలో జరగాల్సిన స్థాయిలో భారత్‌లో అభివృద్ధి వేగంగా జరగలేదు. 2014లో మోదీ ప్రభుత్వం కొలువుతీరాకే మళ్లీ అభివృద్ధి శకం ఆరంభమైంది. గతంలో ఆర్థికవ్యవస్థ పరంగా పెళుసు దేశాలుగా అపకీర్తి మూటగట్టుకున్న 'టర్కీ, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇండోనేసియాల' జాబితాలో ఉన్న మన దేశం ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగిందన్నారు. కోవిడ్ కారణంగా దెబ్బతిన్న సరకు రవాణా గొలుసు అతుక్కునేలోపే ఉక్రెయిన్ యుద్ధం దానిని దారుణంగా దెబ్బకొట్టిందని అందుకే ద్రవ్యోల్బణ సమస్య దాపురించిందన్నారు.

చైనా, పాక్ భాష

రాహుల్‌పై నడ్డా మండిపాటు

బహిష్కరించాలని కాంగ్రెస్‌కు డిమాండ్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చైనా వ్యాఖ్యలపై రాజకీయ రగడ కొనసాగుతోంది. అరుణాచల్‌లోని తవాంగ్‌లో భారత జవాన్లను చైనా సైనికులు కొట్టారని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. రాహుల్ నిరంతరం చైనా, పాకిస్తాన్ భాష మాట్లాడుతూ ఉంటారని బీజేపీ అధ్యక్షుడు నడ్డా ఆరోపించారు. శనివారం నడ్డా మీడియాతో మాట్లాడారు. రాహుల్‌ను కాంగ్రెస్ నుంచి వెంటనే బహిష్కరించాలని డిమాండ్‌చేశారు. సర్జికల్ దాడులు, బాలాకోట్ వైమానిక దాడులపై గతంలో రాహుల్ సందేహాలు వ్యక్తం చేశారని, ఇవన్నీ చూస్తుంటే ఆయనకున్న దేశభక్తి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాహుల్ తన వ్యాఖ్యలతో సైనికుల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు. పార్టీని ఖర్గే తన నియంత్రణలోకి తీసుకొని రాహుల్‌ని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చైనా కమ్యూనిస్టు పార్టీతో అవగాహన ఒప్పందం చేసుకున్నారని, అందుకే ఆ దేశ భాష రాహుల్ మాట్లాడుతూ ఉంటారని ఆరోపించారు. ఆర్మీపై రాహుల్‌కు నమ్మకం లేదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు.

సరిహద్దు భద్రతలో రాష్ట్రాలకూ బాధ్యత

కేంద్ర హోం మంత్రి అమిత్ షా

కోల్‌కతా: దేశ సరిహద్దు ప్రాంతాల్లో భద్రతలో బీఎస్ఎఫ్‌తోపాటు సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు బాధ్యత పంచుకోవాలని హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. శనివారం కోల్‌కతాలోని పశ్చిమబెంగాల్ సెక్రటేరియట్‌లో జరిగిన 25వ ఈస్టర్న్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ మాట్లాడారు. సరిహద్దు ప్రాంతాల్లో బీఎస్ఎఫ్ పరిధిని విస్తరించిన నేపథ్యంలో ఆయా చోట్ల భద్రతపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భేటీలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, జార్ఖండ్ సీఎం సోరెన్, బిహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ, ఒడిశా మంత్రి పాల్గొన్నారు.



అమిత్ షాకు స్వాగతం పలుకుతున్న మమత

ఉక్రెయిన్‌పై క్షిపణుల వర్షం



ఉక్రెయిన్‌లో యుద్ధ బీభత్సం మధ్యే క్రిస్మస్ వేడుకలకు సిద్ధమవుతున్న కీవ్‌వాసులు

కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా 76 క్షిపణులతో జరిపిన దాడుల బీభత్సం అంతా ఇంతా కాదు. విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని రష్యా చేసిన దాడులతో పలు నగరాలు అంధకారంలో మగ్గిపోయాయి. గడ్డకట్టించే చలిలో విద్యుత్ సదుపాయం లేకుండా చేస్తే ఆ చలిని తట్టుకోలేక సైనికులు, పౌరులు ఉక్రెయిన్ వీడి వెళ్లిపోతారన్న వ్యూహంతో రష్యా ఈ దాడులకు దిగింది. 76 క్షిపణుల్లో ఎన్నింటిని ఉక్రెయిన్ వాయు సేన అడ్డుకోగలిగిందో స్పష్టమైన అంచనాలు లేవు. క్రీవీయ్ రియా ప్రాంతంలో రాకెట్ దాడిలో ఒక ఇల్లుపూర్తిగా ధ్వంసం కావడంతో అందులో ఉన్న కుటుంబసభ్యులు నలుగురు మరణించారు. వారిలో ఏడాదిన్నర వయసున్న బాలుడు ఉండడం అందరినీ కంట తడి పెట్టిస్తోంది. నికోపోల్, మార్హానెట్స్, చెర్వోనోహ్రిహోర్విక్కా వంటి నగరాల్లో విద్యుత్ లైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. చాలా నగరాల్లో జీరో కంటే తక్కువకి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. విపరీతమైన చలి వణికిస్తూ ఉన్న సమయంలో విద్యుత్ లేకపోవడంతో హీటర్లు పని చేయక ప్రజలు గడ్డకట్టుకుపోతున్నారు. ప్రస్తుతం అధికారులు విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. మరోవైపు రష్యా మరిన్ని క్షిపణి దాడులు చేస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు.

పురుగుమందుల వాడకంపై టార్గెట్లు వద్దు

కాప్15 సదస్సులో భారత్

మాంట్రియల్: ప్రపంచవ్యాప్తంగా పంట సాగులో పురుగుమందుల వాడకాన్ని తగ్గించే క్రమంలో లక్ష్యాలు విధించడం సరికాదని భారత్ పేర్కొంది. పెస్టిసైడ్స్ వాడకంపై విచక్షణను ఆయా దేశాలకే వదిలివేయాలని సూచించింది. వ్యవసాయరంగానికి సబ్సిడీలు ఇవ్వడాన్ని సమర్థించింది. జీవ వైవిధ్యంపై కెనడాలోని మాంట్రియెల్‌లో జరుగుతున్న 15వ కాన్ఫరెన్స్ ఆన్ పార్టీస్(కాప్15) ఉన్నత స్థాయి సదస్సులో శుక్రవారం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ మాట్లాడారు. పురుగుమందుల వాడకం తగ్గింపు విషయంలో ప్రపంచ దేశాలపై సంఖ్యాత్మక లక్ష్యాలను విధించడం తగదన్నారు. ఆ అంశాన్ని ఆయా దేశాలకే వదిలివేయాలని అభిప్రాయపడ్డారు. 2030 నాటికి పంటలపై పురుగు మందుల వాడకాన్ని మూడింట రెండొంతులకు తగ్గించాలన్న గ్లోబల్ బయో డైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్ లక్ష్యంపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ జనాభాలో 17% భారత్‌లోనే ఉండగా, కేవలం 2.4% భూభాగం, 4% నీటి వనరులు మాత్రమే ఉన్నాయన్నారు. అయినప్పటికీ, జీవవైవిధ్యాన్ని పరిరక్షించే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నామన్నారు. ఎరువులు, పురుగుమందులు సహా వ్యవసాయ రంగంపై భారత ప్రభుత్వం ఏటా 2.2 లక్షల కోట్లను సబ్సిడీగా ఇస్తున్నట్లు ఒక అంచనా. కాప్15 సదస్సుకు 196 దేశాల నుంచి 20 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు.



మెరుపులు మూకుమ్మడిగా దాడికి దిగినట్లుంది కదా. అల్బేనియా దేశ రాజధాని నగరం తిరానాలో శనివారం రాత్రి ఆకాశంలో ఈ దృశ్యం కనువిందు చేసింది.

మార్పు స్పష్టం..
అంతటా 'ఏకరూపం'

విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చేందుకు, వారిలో న్యూనతాభావం తొలగి, ఆత్మవిశ్వాసం పెరిగేవిధంగా యూనిఫామ్‌తో పాటు బూట్లు, బెల్టు, సాక్స్‌లు వంటి వాటిని ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యాసంవత్సరం ప్రారంభంనాటికే పంపిణీ చేసింది. అయితే కొందరు ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో అవి విద్యార్థులకు అందకుండానే అటకెక్కాయి.. కొన్ని చోట్ల అరకొరగా పంపిణీ జరిగింది. మరికొన్ని చోట్ల పంపిణీ జరిగినా పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు ధరించడం మానేశారు. ఇలా ఉన్నతమైన ప్రభుత్వ ఆశయం నీరుగారింది. ఈక్రమంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి పర్యవేక్షణ, ప్రత్యేక తనిఖీలతో పరిస్థితిలో మార్పువచ్చింది...



మంగళగిరి మండలం నూతక్కి జెడ్పీ హైస్కూల్లో పూర్తిస్థాయిలో యూనిఫాం, బూట్లను ధరించి వచ్చిన విద్యార్థులు

- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆకస్మిక తనిఖీలతో వచ్చిన మార్పు
- పాఠశాలల సందర్శనలో లోపాలను గుర్తించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్
- జేవీకే కిట్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాం, బూట్లు, సాక్సుల పంపిణీలో నిర్లక్ష్యం
- హెచ్‌ఎంలకు డీఈఓ ఆదేశాలు
- వివిధ మండలాల్లో ఆగమేఘాలపై విద్యార్థులకు యూనిఫాం, బూట్లు పంపిణీ చేసిన హెచ్‌ఎంలు

గుంటూరు ఎడ్యుకేషన్‌: విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రవీణ్ ప్రకాష్ ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో ఆకస్మిక సందర్శనకు శ్రీకారం చుట్టారు. నాలుగు రోజుల క్రితం మంగళగిరి మండలం ఆత్మకూరులోని జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన సమయంలో ఎక్కువ మంది విద్యార్థులు యూనిఫాం, బూట్లు లేకుండా పాఠశాలకు రావడాన్ని గమనించిన ప్రవీణ్ ప్రకాష్ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేసినదీ, లేనిదీ ఆరా తీశారు. విద్యార్థులందరూ జేవీకే కిట్లు పొందినప్పటికీ యూనిఫాం, బూట్లు, టై, బెల్టు ధరించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పరిస్థితులు తక్షణమే మారాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి మంగళగిరి మండలం నూతక్కిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన సమయంలో అక్కడా ఇదే పరిస్థితులు ఎదురు కావడంతో తక్షణమే పరిస్థితులు మారాలని డీఈఓ పి.శైలజను ఆదేశించారు.

తనిఖీలతో వచ్చిన మార్పు

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో పాటు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శనల్లో పాఠశాలల్లో ఎదురైన సంఘటనలతో విద్యాశాఖ యంత్రాంగంలో కదలిక వచ్చింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జేవీకే కిట్లు పొందిన విద్యార్థులందరూ ప్రతి రోజూ విధిగా యూనిఫాం, సాక్సులు, బూట్లు, టై, బెల్టు ఖచ్చితంగా ధరించి, బ్యాగులతో పాటు పాఠశాలకు వచ్చేలా పర్యవేక్షించాలని డీఈఓ పి.శైలజ హెచ్‌ఎంలతో పాటు ఉపాధ్యాయులకు స్పష్టంగా ఆదేశాలిచ్చారు. వీటితో పాటు జగనన్న గోరుముద్ద మెనూ పక్కాగా పాటించేలా చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో ఎటువంటి పొరపాట్లు జరిగినా ఉన్నతాధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలతో ప్రస్తుతం అత్మకూరు, నూతక్కి పాఠశాలలతో పాటు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయమైన మార్పు వచ్చింది. విద్యార్థులు ఫుల్ యూనిఫాంతో పాఠశాలలకు వచ్చే విధంగా వ్యక్తిగత పర్యవేక్షణ జరుపుతున్నారు. యూనిఫాం ధరించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందనేది వాస్తవాన్ని గుర్తించాలని విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు.

ఆగమేఘాలపై పంపిణీ

విద్యాసంవత్సరం ప్రారంభమైన ఆర్నెల్లు గడిచినప్పటికీ పలు మండలాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్‌ను పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదు. విద్యార్థులకు ఇవ్వాల్సిన సామగ్రిని పలు చోట్ల మండలాల్లోనే నిల్వ ఉంచగా, మరి కొన్ని చోట్ల పాఠశాలల బీరువాల్లో కుక్కిపడేసి, విద్యార్థులకు మొండి చెయ్యి చూపుతున్నారు. తాజా సంఘటనలతో నిద్రమత్తు వీడిన విద్యాశాఖాధికారులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పక్కన పెట్టేసిన జేవీకే కిట్లలోని సామగ్రిని ఆగమేఘాలపై విద్యార్థులకు పంపిణీ చేశారు. జగనన్న విద్యాకానుక కిట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా హెచ్‌ఎంలకు డీఈఓ శైలజ రెండు రోజుల క్రితం గుంటూరులో పని సర్దుబాటుపై హెచ్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆదేశించారు. మొత్తం మీద విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పర్యటనలతో విద్యాశాఖ యంత్రాంగం, ఉపాధ్యాయుల్లో కదలిక తీసుకు వచ్చింది.



కొండవీడు కొండలపైన ఏర్పాటు చేసిన రెండోఘాట్ రోడ్డు

సహజ సిద్ధ జీవవైవిధ్యాల ప్రకృతి.. చారిత్రక ఘనకీర్తి వెరసి నయన మనోహర విహార ప్రాంతాల సమాహారం కొండవీడు. పచ్చదనంతో నిండిన తిరుపతి కొండలు.. సుందర లోయలున్న ఊటీ.. ప్రాచీన కట్టడాలు కలిగిన గోల్కొండకు ప్రతీకలా ఈప్రాంతం దర్శనమిస్తుంది. ద్వాపరయుగంలో కుండీనాపురంగా.. మహమ్మదీయుల పాలనలో ముర్తీజానగరంగా వర్ధిల్లిన ఈ గిరిదుర్గం చారిత్రక ప్రాభవానికి.. తెలుగువారి పాలనా వైభవానికి సజీవసాక్ష్యం. ఏడు శతాబ్దాల రాచరిక పాలనకు నిలువెత్తు నిదర్శనం. బౌద్ధులు, శాతవాహనులు, రెడ్డి రాజులు, గజపతులు, కుతుబ్‌షాహీలు, విజయనగర రాజులు, మొఘలులు, నిజాం చక్రవర్తులు, ఫ్రెంచ్ దేశస్తులు, బ్రిటిష్ పాలకుల వరకూ కొండవీడు రాజ్యాన్ని మోహించి పాలించిన వారే. ఈ గిరిదుర్గాన్ని శత్రుదుర్భేద్యంగా మలిచి తమ రెండో రాజధానిగా 105 ఏళ్ల సుదీర్ఘ పరిపాలన చేసింది అద్దంకి రెడ్డిరాజులే. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో సందర్శించడానికి పర్యాటకులకు అత్యంత ఇష్టమైన ప్రదేశాలలో కొండవీడు ఉంటుంది. –గుంటూరు డెస్క్

ఆంధ్రా గోల్కొండ

పల్నాడు జిల్లాకు పర్యాటక మణిహారం కొండవీడు

- రూ.100 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- అన్ని శాఖల సమన్వయంతో నదుపాయాలు
- నగరవనంతో సుందరీకరణ పనులు చకచకా
- పర్యాటకులకు ఆరోగ్యం.. ఆహ్లాదం..ఆనందం
- నాడు రాజన్న శ్రీకారం.. నేడు జగనన్నతో అది సాకారం
- ఫలిస్తున్న మంత్రి విడదల రజిని కృషి



కొండవీడు కొండపై మంత్రి బుగ్గనతో కలసి అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి విడదల రజిని(ఫైల్)

కొండవీడు రిజర్వ్ ఫారెస్టు భూములు మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామం నుంచి గుంటూరు జిల్లా పలకలూరు వరకు విస్తరించి ఉన్నాయి. ఇవి పునర్విభజన నేపథ్యంలో కొత్త జిల్లాగా ఏర్పడి, విశిష్ట చరిత్ర కలిగిన పల్నాడులోకి వచ్చాయి. గతంలో ఉమ్మడి గుంటూరులో ఉన్న ఈ అటవీ ప్రాంతం ప్రస్తుతం నకరికల్లు సెక్షన్ నరసరావుపేట రేంజ్ పరిధిలోకి మారింది. 127, 128, 129, 130 సంఖ్యతో నాలుగు కంపార్ట్‌మెంట్స్‌గా ఉన్న కొండవీడు ఫారెస్టు బ్లాక్‌లో మొత్తం 5202.30 హెక్టార్ల అటవీ సంపద విస్తరించి ఉంది. వీటిలో చివరి రెండు కంపార్ట్‌మెంట్స్‌లోని 76 ఎకరాల్లో రాష్ట్ర ప్రభుత్వం 'కొండవీడు–నగరవనం' ప్రాజెక్టును చేపట్టింది.

అభివృద్ధికి తొలిసంతకం మహానేతదే..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రాచీన వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు కానుకగా అందించాలని భావించారు. 2004 నుంచే దీనిపై అసెంబ్లీలో సైతం చర్చలు జరిపి 2005 జూలైలో (ఈవోఆర్డీనం:1047) రూ.5 కోట్లు నిధులు సీఎం హోదాలో మంజూరు చేసి తొలిగా కొండవీడు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. సమగ్రాభివృద్ధి చేయాలంటే కొండపైకి వెళ్లేందుకు అత్యవసరంగా మార్గం ఏర్పాటు చేయాలని నాడు మహానేత వైఎస్సార్ ఆలోచనకు ప్రతిరూపమే నేటి ఘాట్‌రోడ్డు నిర్మాణం.

ఒంపుల రహదారికి ఎన్నో ఒడుదొడుకులు

కొండవీడు రిజర్వ్‌ఫారెస్టు కావడంతో అక్కడ ఏ పని చేయాలన్నా కేంద్రం అటవీశాఖ అనుమతి కావాల్సిందే. ఒక్క ఘాట్‌రోడ్ నిర్మాణానికి అనుమతులు లభించేందుకు నాలుగేళ్ల కాలం పట్టింది. దీనికితోడు మహానేత వైఎస్సార్ అకాల మరణం, రాష్ట్ర విభజన, వరుస ఎన్నికలతో కొండవీడు అభివృద్ధి పనులకు తీవ్రజాప్యం ఏర్పడింది. 2008లో ఘాట్‌రూట్ సర్వేకు ఓఆర్ గ్రాంట్ కింద రూ.5లక్షలను విడుదల చేసింది. 2015 అక్టోబర్ 15న ఆర్‌అండ్‌బీ శాఖ ఘాట్‌రోడ్డు సర్వే తొలిదశ పనులకు శ్రీకారం చుట్టింది. 2009 జూన్ 20న రెండదశ పనులైన థియోడలైట్ (ఘాట్‌రోడ్డు మార్గం మధ్యస్తంగా గుర్తించే సర్వే మొదలుపెట్టి, మూడు నెలల తర్వాత మూడోదశ పనులు లెవలింగ్ ట్రాక్‌లైన్ ఏర్పాటు చేశారు. దీంతో మెటల్‌రోడ్డు వేసేందుకు మార్గం సులువైంది. ఈ ఘాట్‌రోడ్డుకు కొండవీడు అభివృద్ధి ప్రదాత వైఎస్సార్ పేరు పెట్టాలని అనుకున్నారు.

నాడు తండ్రి..నేడు తనయుడు..

2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజన్న తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేర నవరత్న సంక్షేమ పథకాలు, తండ్రి ఆశయమైన కొండవీడు అభివృద్ధి పనుల్ని నెరవేరుస్తూ వస్తున్నారు.

మంత్రి రజిని కృషి.. ప్రభుత్వ దృష్టి

నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి విడదల రజిని కొండవీడు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నగరవనం పేరిటా మరిన్ని నిధులు ఇవ్వడంతో అటవీశాఖ నాటి కట్టడాలకు పునర్వైభవం ఇచ్చి సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోంది. కొత్తపాలెం నుంచి ఘాట్ రోడ్డు, కోట గ్రామంలో మెట్లమార్గం ఉన్నందున కొండపైకి వెళ్లేందుకు సందర్శకులకు సులభతరమైంది. దీంతో ఇటీవలి కాలంలో వీరిసంఖ్య గణనీయంగా పెరిగింది. కొండవీడుకు రోజుకు 20 వేల మంది వచ్చే లక్ష్యంతో సుందరీకరణ చేస్తున్నారు.

కొండవీడు చాంతాడంత అభివృద్ధి

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక అటవీ, ఆర్‌అండ్‌బీ, పురావస్తు, పర్యాటక, విద్యుత్తు, పంచాయతీ రాజ్, దేవదాయ తదితర శాఖల ఆధ్వర్యంలో రూ.100 కోట్లతో కొండవీడు అభివృద్ధి పథంలో దూసుకెళుతుంది. ఇవిగాక ప్రతిపాదిత పనుల నిధులు మంజూరు కావాల్సి ఉంది. కొండకింద నుంచి పైవరకు 5.1 కి.మీ ఘాట్‌రోడ్ గతంలోనే పూర్తి కాగా కొత్తగా కొండపైన స్వాగతద్వారం నుంచి పురాతన కట్టడాలకు చేరుకునేందుకు రూ.11.80 కోట్లతో చేపట్టిన 0.660 కి.మీ రెండోదశ ఘాట్‌రోడ్డు పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ ఏడాది జనవరిలో రూ.13.35 కోట్లతో నగరవనం పనులకు అప్పటి అటవీశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయా నిధులతో ఘాట్‌రోడ్డు ప్రారంభంలోనే చెక్‌పోస్ట్, టిక్కెట్ కౌంటర్, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. రూ.70 లక్షలతో 4 పగోడాలు, మరో రూ.20 లక్షలతో గజబుల నిర్మాణం, రూ.46 లక్షలతో పురాతన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం పునరుద్ధరణ చేశారు. పర్యావరణానికి ప్రతీకగా విధంగా భారీ చెట్టు (మాను) ఆకారంలో రూ.15 లక్షలతో తీర్చిదిద్దిన స్వాగతద్వారం ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.

నిధులు మంజూరైన పనులు

- పునర్నిర్మితమైన లక్ష్మీనర్సింహస్వామి గుడి ప్రతిష్టకు విగ్రహాలతో పాటు రూ.30 లక్షలు
- కొండకింద ఘాట్‌రోడ్ సమీపాన రూ.3 కోట్లతో విద్యుత్‌సబ్‌స్టేషన్ యడ్లపాడు, నాదెండ్ల, ఫిరంగిపురం మండలాల నుంచి కొండవీడు చేరే బీటీరోడ్లకు రూ.30 కోట్లతో విస్తరణ పనులు
- కొత్తపాలెం గ్రామం వెలుపలిగా అప్రోచ్‌మార్గాన్ని కలిపే లింకు(సీసీ)రోడ్డు రూ.60లక్షలు

నగర వనం కింద పనులు

- విలువిద్య క్రీడ అందుబాటులోకి తేవడం
- బురుజుల వద్ద అబ్బుర పరిచే ఎడ్వెంచర్స్ గేమ్స్
- ముత్యాలమ్మ చెరువులో వాటర్ ఫౌంటైన్ స్థాపన
- వెదుళ్ల చెరువులో పెడల్ బోటింగ్ కొండంతా వీక్షణకు వృద్ధులు, పిల్లలకు బ్యాటరీతో నడిచే వాహనాలు, సందర్శకులకు విశ్రాంతి స్థలాలుగా గుడారాల ఏర్పాటు

ప్రతిపాదనలలో మరికొన్ని...

- కొండపై శివాలయం తొలగింపులో బయల్పడిన బౌద్ధచైత్యం మరమ్మతులు
- తొలగించిన శివాలయాన్ని మరోప్రదేశంలో పునర్నిర్మాణం
- కోట గ్రామం వైపు కొండపై మిగిలిన ఉన్న 400 మీటర్లలో మెట్ల నిర్మాణం

తెలుసుకోవాల్సినవి.. చూడాల్సినవి

ఇక్కడి అడవుల్లో 56 రకాల ఎంతో విలువైన ఔషధ మొక్కలు ఉన్నాయి. అద్దంకి రెడ్డిరాజులు రాజ ప్రసాదాలు, సైన్యం నివాసాలు, నేతికొట్టు, అశ్వ, గజ, వజ్ర, ధాన్యాగారాలు, చెరువులు, బురుజులు, నేలబావులు, శైవవిష్ణు ఆలయాలు నిర్మించి తమ రెండో రాజధానిగా శతాబ్దానికి పైగా పాలించారు. రాజ్యం ఏర్పడక ముందే శాతవాహనుల కాలంనాటి బౌద్ధ చైత్యం ఉంది. తర్వాత వచ్చిన బహమనీ సుల్తానులు ఫాచావలి, పలు మసీదులు, దర్గాలు, చావిళ్లను కట్టించారు. విజయనగర చక్రవర్తులు విజయస్తూపంతోపాటు వారి పాలనా వైభవానికి సంబంధించిన ఆనవాళ్లను ఇక్కడ మిగిల్చారు. కొండకింద కొత్తపాలెంలో పూలు, పండ్లతోటలు, కొండవీడులో పురాతన దాదాపీర్ దర్గా, గోశాల, కుండల తయారీ కేంద్రాలు, కత్తుల బావి, చెంఘీజ్‌ఖాన్‌పేటలో ప్రపంచంలోనే మరెక్కడ కానరాని అరుదైన భారీ వెన్నముద్దల బాలకృష్ణుడు విగ్రహం, ఇదేగ్రామంలో ఉన్న ఇస్కాన్ టెంపుల్. ఇవన్నీ ప్రతి ఒక్కరు చూడాల్సిన పర్యాటక ప్రదేశాలు.



కొండవీడు కొండపై అందాల స్వాగత ద్వారం

పరిష్కారం చూపుతారు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు.. సకల అవయవాల సమూహం మానవ శరీరం, అట్టి శరీరానికి వెలుగునిచ్చేది నేత్రాలే. నేడు మారుతున్న జీవనశైలి, కాలుష్యం, సమతుల ఆహారం లోపించడం, నిద్రలేమి, కార్పొరేట్ చదువులు వెరసి కంటి సమస్యలతో బాధపడేవారు అధికమయ్యారు. అప్పట్లో అరవై దాటినవారికొచ్చే కంటి సమస్యలు నేడు చిన్నారులను సైతం వేధిస్తుండడం విచారకరం. నేత్ర సమస్యలు ఎన్నున్నా వాటన్నిటికీ జీజీహెచ్‌లో ఉచితంగా పరిష్కారం లభిస్తుండడం విశేషం.



జీజీహెచ్‌లోని కంటి వైద్య విభాగం



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పసుమర్తి రాజశేఖర్

- జీజీహెచ్‌లో కంటి జబ్బులకు కార్పొరేట్ వైద్యం
- ఉచితంగా కంటి ఆపరేషన్‌లు
- షుగర్ బాధితులకు రెటీనా పరీక్షలు

గుంటూరు మెడికల్‌: శరీరంలోని ఏ అవయవ లోపం ఉన్నా జీవితాన్ని నెట్టుకురావచ్చునేమో గాని కళ్లు లేకపోతే అంధకారమే. అందమైన ప్రపంచాన్ని చూడాలంటే చూపు సక్రమంగా ఉండాలి. అంతటి ప్రాముఖ్యత ఉన్న నేత్రాలకు ఎలాంటి అనారోగ్యం వాటిల్లినా గుంటూరు జీజీహెచ్‌లో ఉచితంగా కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు అందిస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీ పడుతూ పేదలకు ఆధునిక వైద్య సేవలను చేరువ చేస్తున్నారు.

వైద్యసేవలు పొందాలంటే ...

జీజీహెచ్‌లో సోమవారం నుంచి శనివారం వరకు 28వ నంబరు ఓపీ విభాగంలో కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఓపీ విభాగంలో పరీక్షలు చేసిన పిదప అవసరమైన వారిని వార్డులో అడ్మిట్ చేసుకుని ఆపరేషన్‌లు చేస్తున్నారు. ప్రతిరోజూ ఓపీ విభాగంలో 120 నుంచి 150 మంది చికిత్సలు పొందుతున్నారు. ప్రతిరోజూ పది మందికి కంటి ఆపరేషన్‌లు చేస్తున్నారు. కంటి శుక్లాలు, కంటికి గాయాలు, కంటిలో గడ్డలు, కంటి చూపు సక్రమంగా కనిపించకపోవడం, కళ్లు తరచుగా మంటలు పుట్టడం, కనుగుడ్లు నొప్పులు, మెల్లకన్ను, ఇతర కంటి సమస్యల వారికి వైద్య సేవలు లభిస్తున్నాయి. షుగర్ బాధితులకు సైతం కంటి చూపు పోకుండా ఉచితంగా రెటీనా పరీక్షలను చేస్తున్నారు.

24 గంటలూ అందుబాటులో వైద్య సిబ్బంది...

జీజీహెచ్ కంటి వైద్యవిభాగాధిపతిగా డాక్టర్ కొండపల్లి సత్యప్రకాశం రమేష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనతో పాటు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండి కంటి సమస్యలు ఉన్నవారికి వైద్య సమస్యలు అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కంటికి తీవ్ర సమస్య ఏర్పడినప్పుడు తక్షణమే అత్యవసర ఆపరేషన్‌లను సైతం జీజీహెచ్ వైద్యులు చేస్తున్నారు.

అంధత్వం రావడానికి కారణాలు..

మూడు మీటర్ల పరిధి దాటి ఏమీ కనిపించకపోతే దానిని అంధత్వంగా పేర్కొంటారు. మెల్లకన్ను, నీటి కాసులు, విటమిన్ ఏ లోపం, రెటీనా వ్యాధులు, శుక్లాలు, కార్నియా మీద తెల్లటి మచ్చలు, కంటి దెబ్బ తగలటం తదితర కారణాలతో అంధత్వం వస్తుంది. పాఠశాలలో పిల్లలు బ్లాక్ బోర్డు కనిపించటం లేదని ఫిర్యాదు చేస్తే తక్షణమే కంటి వైద్యుడిని సంప్రదించటం ద్వారా సమస్యను నివారించవచ్చు.

అంధత్వం రాకుండా....



అంధత్వం రాకుండా కంటి చూపు బాగుండాలంటే పోషకాహారం తీసుకోవాలి. తాజా పచ్చని ఆకుకూరలు, క్యారెట్లు, గుడ్లు, చేపలు, మాంసం లివర్, పాలు, బొప్పాయి, మామిడి ఆహారంలో తీసుకోవాలి . విటమిన్ ఏ కల్గిన ఆహారం తీసుకోవాలి. సూర్య కిరణాలు నేరుగా కళ్లలో పడకుండా జాగ్రత్త పడాలి. ఎండలో ప్రయాణించేటప్పుడు చలువ అద్దాలు పెట్టుకోవాలి. వెల్డింగ్ పనులు చేసే వారు కంట్లో రవ్వలు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆటలు ఆడేవారు, పనులు చేసేవారు కళ్లకు దెబ్బలు తగుల కుండా చూసుకోవటం ద్వారా చూపు పోకుండా కాపాడుకోవచ్చు. చనిపోయిన వారు నేత్రదానం చేసినట్లయితే చనిపోయిన వారి నేత్రాలను సేకరించి అంధులకు అమర్చడం ద్వారా దేశంలో అంధత్వాన్ని నివారించవచ్చు.

– డాక్టర్ కొండపల్లి సత్యప్రకాశం రమేష్‌కుమార్, కంటి వైద్య విభాగాధిపతి, గుంటూరు జీజీహెచ్

గో..గో..కార్గో!

మారుతున్న కాలానికి తగ్గట్టుగా తనను తాను మార్చుకునే సంస్థ పది కాలాలపాటు మనగలుగుతుంది. మూసధోరణిలో పోతే మొదటికే మోసమొచ్చే ప్రమాదముంది. ఇన్నాళ్లు ప్రజా రవాణాలో అగ్రగామిగా నిలిచిన ఆర్టీసీ కార్గో సేవలకు సైతం సై అంటోంది. 24 గంటల్లోనే సురక్షితంగా పార్శిళ్ల రవాణా అంటూ నినాదమివ్వడమే కాకుండా ఆచరణలో చూపుతుండడంతో ప్రజల నుంచి విశేష ఆదరణ దక్కడమే కాకుండా, ఆదాయమూ లభిస్తోంది ..



ఆర్టీసీ కంటైనర్ వాహనం

- కార్గో సేవల్లో పురోగమిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ
- ప్రైవేటు పార్శిల్ సర్వీసులకు భిన్నంగా కేవలం 24 గంటల్లోనే బట్వాడా
- రోజుకు రూ.30 వేలు ఆర్జిస్తున్న తెనాలి ఆర్టీసీ డిపో

తెనాలి: పేదవాడి ప్రయాణ సాధనమైన ఆర్టీసీ... అనగానే చాలామందిలో ఒక చిన్నచూపు. ఎర్ర బస్సెక్కి వచ్చాడ్రా...అంటూ వెటకారాలూ మామూలే..! ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాల పోటీతో ఆర్టీసీ సతమతమవుతున్న పరిస్థితులు గతంలో చూశాం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం తెలిసిందే. ఆర్టీసీ ఉద్యోగులు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులయ్యారు. అలాగే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ప్రయాణీకులను ఆకర్షించేలా తీర్చిదిద్దుతూ, లాభాల బాటలో పయనింపజేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది.

వేగంగా.. సురక్షితంగా..

ఆర్టీసీలో సంస్కరణలతోపాటు కార్గో సేవలను ఆరంభించింది. ప్రజల ప్రయాణ అవసరాలను తీరుస్తూ, పార్శిళ్ల రవాణాను చేపట్టింది. కోరినవారికి డోర్ డెలివరీ సౌలభ్యాన్నీ తీసుకొచ్చింది. ఆర్టీసీ నెట్‌వర్క్ రాష్ట్రవ్యాప్తంగా ఉండటంతో కార్గో సేవలు ఊహించినట్టే విజయవంతమయ్యాయి. గుంటూరు జోన్ పరిధిలో సుధీష ప్రొఫైల్స్ అనే ఏజెన్సీ ద్వారా అధికారుల పర్యవేక్షణలో ఈ సేవలను అందజేస్తున్నారు. తెనాలిలోని ఆర్టీసీ డిపోకు ప్రారంభంలో రోజుకు రూ.7–9 వేల ఆదాయం వచ్చేది. ప్రజల ఆదరణ పెరగటంతో ప్రస్తుతం రోజుకు రూ.26 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం లభిస్తోంది. ఆర్టీసీ బస్‌స్టేషనులో ఉదయం 5.30 గంటల్నుంచి రాత్రి 10.30 గంటల వరకు పనిచేసే కౌంటరులో నిత్యం 150 మందికి పైగా పార్శిళ్లను అందజేస్తున్నారు. 24 గంటల్లోనే ఎక్కడికైనా పార్శిలును చేరవేయటం ఆర్టీసీ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అది కూడా సురక్షితంగా...ఎలాంటి డామేజీ లేకుండానే ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ప్రజల ఆదరణతో తెనాలి డిపో మరో ముందడుగు వేసింది. భారీ పార్శిళ్ల రవాణాకూ శ్రీకారం చుట్టింది. ఇంటి సామగ్రితో సహా ఎలాంటి భారీ వస్తువులైనా రవాణా చేస్తోంది. కిలో నుంచి 10 టన్నుల వరకు సామగ్రి రవాణాకు ఓకే అనేస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా 12 టన్నుల కెపాసిటీ కలిగిన కంటైనర్ వాహనాన్ని తెనాలి డిపో సమకూర్చుకుంది. సరుకు లోడ్ చేసుకున్న వెంటనే గమ్యస్థానానికి బయలుదేరుతోంది. చెప్పిన సమయానికి డెలివరీ ఇచ్చేస్తోంది.

అదనంగా రూ.15 చెల్లిస్తే డోర్ డెలివరీ..

ప్రైవేటు పార్శిల్ సర్వీసుల్లో ఏదైనా ఒక పట్టణానికి సరుకు బుక్ చేస్తే, అదే పట్టణానికి వాహనానికి సరిపడా సరుకు బుక్ అయింతర్వాతనే బయలుదేరుతుంది. ఇందుకు రెండు నుంచి మూడురోజుల వ్యవధి పడుతుంది. ఆర్టీసీలో అలాంటి ఇబ్బందులేం లేవు. 24 గంటల్లోనే డెలివరీ ఇస్తుండటంతో ఆదరణ లభిస్తోంది. పైగా ఎలాంటి డ్యామేజీ లేకుండా ఇస్తుండటం మరో అదనపు ప్రయోజనమని చెబుతున్నారు. సాధారణ ఛార్జీకి అదనంగా రూ.15 చెల్లిస్తే డోర్ డెలివరీ ఇస్తున్నారు. హెవీ పార్శిల్ అయ్యుండీ, అర్జంటు అయితే రానుపోను కిలో మీటరుకు రూ.45 చార్జి చేస్తున్నట్టు డిపో మేనేజరు ఎ.రాజశేఖర్ వెల్లడించారు. అంతేకాకుండా మనం బుక్ చేసిన సరుకు ఎప్పుడు బయలుదేరిందీ... ఇప్పుడు ఎక్కడుంది? ఎప్పుడు డెలివరీ అవుతుంది...అనేది తెలుసుకోవటానికి జీఆర్‌పీఎస్ ట్రాకింగ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు. దీనితో సరుకును ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేసుకొనే వెలుసుబాటు ఉంది.



రవాణాకు సిద్ధమైన పార్శిళ్లు

ఆదరణ కొనసాగితే మరో కౌంటర్...

కేవలం 24 గంటల్లోనే సరుకు డెలివరీ సేఫ్టీగా అందుతున్న కారణంగానే ఆర్టీసీ కార్గోకు ఆదరణ రోజురోజుకీ పెరుగుతోంది. ఇలాగే కొనసాగితే తెనాలిలో చినరావూరు పార్కు వద్ద మరో పార్శిల్ కౌంటరును ప్రారంభించాలనే యోచనలో ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

– ఎ.రాజశేఖర్, డిపో మేనేజర్

అమ్మాయిలకు అదిరే ఆఫర్ !

- గ్రాడ్యుయేషన్ కోర్సుకు రూ.కోటికి పైగా స్కాలర్‌షిప్పులు
- విజయవాడ విద్యార్థినుల అంతర్జాతీయ ప్రతిభ
- అమెరికా డ్రెక్సెల్ విశ్వ విద్యాలయం నుంచి అవకాశం


విద్యార్థినులను అభినందిస్తున్న జేవీ మూర్తి, కృష్ణమోహన్

లబ్బీపేట(విజయవాడతూర్పు): బెజవాడ అమ్మాయిలు అంతర్జాతీయస్థాయిలో ప్రతిభకబర్చి అమెరికా నుంచి అదిరే ఆఫర్ అందుకున్నారు. నగరంలోని ఓ స్కూల్లో 12వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు తమలోని సృజనాత్మకతకు పదును పెట్టారు. వీరు రూపొందించిన ప్రాజెక్టులతో స్టార్టప్‌లు సైతం ప్రారంభించవచ్చంటే ఎంత నైపుణ్యం కలిగి ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. విజయవాడలో సరికొత్త డ్రెయినేజీ వ్యవస్థ రూపుదిద్దడం, విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై తేలికగా పట్టు సాధించడం, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు తెలుసుకునే యాప్‌తో పాటు తాము చదివే విద్యా సంస్థకు సంబంధించి వెబ్‌సైట్‌లు సైతం తయారు చేశారు. విద్యార్థినుల అకడమిక్ రికార్డు, కరిక్యులర్ యాక్టివిటీస్‌ను పరిశీలించి ప్రతిభను గుర్తించి అమెరికాలోని ప్రతిష్టాత్మక డ్రెక్సెల్ విశ్వ విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ కోర్సు చేసేందుకు అవకాశం కల్పించారు. ముగ్గురు విద్యార్థినులు రూ.కోటికిపైగా స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆ విద్యార్థినులు శిక్షణ పొందిన ఇన్విక్ట కెరీర్ సంస్థ సీఈఓ జేవీ మూర్తి వెల్లడించారు. గాయత్రినగర్‌లోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎవ్వరూ దక్కించుకోని విధంగా...

ఇప్పటి వరకూ గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి రాష్ట్రంలోనే ఎవరూ దక్కించుకోని విధంగా ముగ్గురు విద్యార్థినులు రూ.కోటికిపైగా స్కాలర్‌షిప్ పొందినట్లు చెప్పారు. కానూరుకు చెందిన చల్లా జోషిక రూ.1.50 కోట్లు, మొగల్రాజపురానికి చెందిన వేమూరి అక్షర రూ.1.25 కోట్లు, కానూరుకు చెందిన యుక్తటాటా కోగంటి రూ. 1.03 కోట్లు అమెరికాలోని రెండవ ఉత్తమ యూనివర్శిటీ అయిన డ్రెక్సల్ నుంచి స్కాలర్‌షిప్ పొందినట్లు తెలిపారు. వీరు ముగ్గురు ఐలెట్స్‌లో 9/8 పాయింట్లు సాధించడంతో పాటు, అకడమిక్ రికార్డు, కరిక్యులర్ యాక్టివిటీస్‌ను పరిశీలించి స్కాలర్‌షిప్‌ను ప్రకటించినట్లు తెలిపారు. వీరిలో యుక్త టాటా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొత్త డ్రైనేజీ విధానం ఎలా ఉండాలి అనే అంశంపై ప్రాజెక్టు రూపొందించడంతో పాటు, 8వ తరగతి విద్యార్థులు ఇంగ్లీషుపై పట్టు సాధించేలా యాప్‌ను రూపొందించి స్టార్టప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. మరో విద్యార్థిని అక్షర వేమూరి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వల వివరాలు తెలిపేలా యాప్‌ను రూపొందించడమే కాకుండా, నాసా పోటీల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందుకున్నట్లు తెలిపారు. మరో విద్యార్థిని జోషికా చల్లా తాను చదివే స్కూల్‌కు సంబంధించిన సమగ్ర సమాచారంతో వెబ్‌సైట్ రూపొందించినట్లు తెలిపారు. సంస్థ డైరెక్టర్ కెఎస్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

సంక్షేమ సేవకులు

- ప్రభుత్వం, ప్రజల మధ్య వారధుల్లా వలంటీర్లు
- పొద్దుపొడవక ముందే పింఛన్ల పంపిణీ
- దివ్యాంగ వలంటీర్లు సైతం ప్రజా సేవలోనే..

కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామానికి చెందిన వితంతు మహిళకు ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసింది. ఆమె అనారోగ్యంతో మంగళగిరి ఎయిమ్స్‌లో చికిత్స పొందుతోంది. గ్రామానికి వచ్చి పింఛన్ అందుకోలేని పరిస్థితి ఆమెది. ఆమె అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న గ్రామ వలంటీర్ బొక్కా కోటయ్య ఎయిమ్స్‌కు వెళ్లి పింఛన్ నగదు అందజేసి ఆమె కళ్లలో వెలుగు నింపారు.

వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన సామాజిక పింఛన్ దారుడు షరీఫ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని మెడిసిటీ హాస్పిటల్లో చేరారు. వైద్యులు ఆయనను ఐసీయూలో ఉంచారు. షరీఫ్ మూడు నెలల పాటు గ్రామానికి రాలేకపోయారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ శీలం లక్ష్మి సొంత ఖర్చుతో ఒకటి కాదు రెండు కాదు 300 కిలోమీటర్లు ప్రయాణం చేసి షరీఫ్‌కు పింఛను అందజేశారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గ్రామ/వార్డు వలంటీర్లు సేవే పరమావధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషిచేసి లబ్ధిదారుల మన్ననలు పొందుతున్నారు. ఎండ, వాన, చలిని లెక్క చేయక, కరోనా వంటి విపత్తు సమయంలోనూ వెనకడుగు వేయక తమ పరిధిలోని ప్రజలకు సేవలు అందిస్తున్నారు. నవరత్న పథకాలు అర్హులు అందరికీ అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పొద్దు పొడవక ముందే తలుపు తట్టి అవ్వాతాతలకు పింఛన్లు అందజేసి వారి మోముల్లో చిరునవ్వులు పూయిస్తున్నారు. వలంటీర్ల సేవాతత్పరతను శెభాష్ అంటూ ప్రజలు మెచ్చుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు పది వేల మంది వలంటీర్లు ఉన్నారు.

దివ్యాంగ వలంటీర్లు సైతం

దివ్యాంగులు సైతం వలంటీర్లుగా సేవలందిస్తున్నారు. వైకల్యాన్ని మరిచి సాధారణ వ్యక్తుల్లా ప్రజా సేవలో దూసుకెళ్తున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు, అర్హులందరికీ నవరత్నాల సంక్షేమ పథకాలను అందేలా చూస్తూ తృప్తి చెందుతున్నారు. సేవకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తున్నారు. అవినీతిలేని, వివక్షత లేని నూతన వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టి తమను భాగస్వాములను చేశారని మురిసిపోతున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది ఎన్టీఆర్ జిల్లాలో 9023 మంది వలంటీర్లకు సేవామిత్ర, 131 మందికి సేవారత్న, 35 మందికి సేవా వజ్ర పురస్కారాలు ఇచ్చి సత్కరించింది.


జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వృద్ధురాలికి పింఛను ఇస్తున్న వలంటీర్ (ఫైల్)

వైకల్యం అడ్డుకాదు



నా పేరు బి.సుధీర్. విజయవాడ లబ్బీపేట 85వ సచివాలయ పరిధిలో వలంటీర్‌గా పనిచేస్తున్నాను. ఇతరులకు సేవ చేయాలన్న నా సంకల్పం జగనన్న పెట్టిన వలంటీర్ వ్యవస్థతో తీరింది. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, పెన్షన్ పంపిణీ ఇలా ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అర్హులకు అందిస్తూ ఎంతో సంతృప్తి పొందుతున్నాను. వలంటీర్‌గా నన్ను లబ్ధిదారులు ఎంతో గొప్పగా గౌరవిస్తున్నారు. సేవ చేయాలనేది మనసుకు సంబంధించినదని, వైకల్యం అందుకు అడ్డురాదని నిరూపించుకునే అవకాశం దక్కింది. సేవా మిత్ర అవార్డు పొందాను. సంతోషంగా ఉంది.

సేవకు సత్కారం



వలంటీర్‌గా ఎంతో తృప్తిగా పనిచేస్తున్నాను. నా పనికి ప్రోత్సాహకంగా ప్రభుత్వం సేవా వజ్రతో సత్కరించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్నీ పేదలకు చేరువ చేస్తున్నాను. గ్రామానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతోందని తెలుసుకుని ఆస్పత్రికి వెళ్లి పెన్షన్ ఇచ్చాను. ఆ సమయంలో ఆమె కళ్లలో ఆనందం చూసి నాకు జగనన్న గొప్ప అవకాశం ఇచ్చాడని ఫీలయ్యాను.

– బొక్కా కోటయ్య, వలంటీర్, గండేపల్లి

ఎంతో సంతోషంగా ఉంది



నా పనులు నేను చేసుకుంటూనే వలంటీర్‌గానూ సేవలు అందిస్తున్నాను. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా నిరంతరం కృషి చేస్తున్నాను. నా పరిధిలోని 50 ఇళ్లలో ఎవరు ఏ పథకానికి అర్హులో గుర్తించి వారితో ఆ పథకానికి దరఖాస్తు చేయిస్తున్నాను. లబ్ధిదారులతో మమేకమై పోయాను. వలంటీర్‌గా సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. నా సేవలను గుర్తించిన ప్రభుత్వం సేవా మిత్ర అవార్డుతో సత్కరించింది.

– బి.వీరారెడ్డి, వలంటీర్

సేవ చేస్తూ బాధను మరిచిపోతున్నాను



నాకు కిడ్నీ సమస్య ఉంది. డయాలసిస్ చేయించుకుంటున్నాను. థైరాయిడ్, హైబీపీ సమస్యలు కూడా ఉన్నాయి. అయినా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వలంటీర్‌గా చేరాను. ఎవరిపైనా ఆధారపడకుండా జీవిస్తున్నాను. ప్రభుత్వం అందించే నవరత్న పథకాలు పేదల గడపకు చేరుస్తున్నాను. లబ్ధిదారులు చూపించే ఆప్యాయత ఎప్పటికీ మర్చిపోలేను. మూటలు మోసే ఉద్యోగం, ఎప్పుడుపడితే అప్పుడు తలుపులు కొడతారు అంటూ ఎంతో మంది వలంటీర్లను హేళనగా మాట్లాడారు. అవినీతి, వివక్షకు తావులేకుండా పేదలకు సేవ చేయడం సంతృప్తిగా ఉంది. వారికి సేవ చేస్తూ నా బాధను మరిచిపోతున్నాను.

సాంబశివరావు, వలంటీర్

సర్కారు బడిలో స్మార్ట్ పాఠాలు

- జాతీయ స్థాయిలో పోటీపడేలా చదువులు
- విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ
- ఆన్‌లైన్ పాఠాలు వీక్షణకు స్కూళ్లలో ఏర్పాట్లు
- ఈ నెల 21న లాంఛనంగా ప్రారంభం


ఎంఈవోలకు ట్యాబ్‌లను అందజేస్తున్న డీఈవో తాహెరా సుల్తానా

మచిలీపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్త చదువులకు వడివడిగా అడుగులు ముందుకు పడుతున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యా బోధన సాగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ఈ నేపథ్యంలోనే కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఉన్నత పాఠశాలల్లో 'స్మార్ట్ పాఠ్యాంశాలు' బోధన సాగేలా విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 'బైజూస్ కంటెంట్'తో కూడిన ట్యాబ్‌లు ఇప్పటికే జిల్లాలకు చేరుకోగా, వీటిని ఎంఈవోల ద్వారా ఎంపిక చేసిన హైస్కూళ్లకు పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 21న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల డీఈవోలు తాహెరా సుల్తానా, సీవీ రేణుక తమ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

జాతీయ స్థాయిలో పోటీపడేలా....

ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడేలా పాఠశాల స్థాయిలోనే తగిన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. దీనిలో భాగంగానే అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన బైజూస్ సంస్థ ద్వారా పాఠ్యాంశాల బోధన చేపట్టేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందుకోసమని తొలుత 8వ తరగతి విద్యార్థులను ఎంపిక చేశారు. గణితం, సైన్సు, సోషల్ స్టడీస్ సబ్జెక్టులతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగకరంగా ఉండే జనరల్ నాలెడ్జ్ వంటి అంశాలతో రూపొందిన పాఠ్యాంశాలను ట్యాబ్‌లో నిక్షిప్తం చేశారు. విద్యార్థులతో వీటిని సాధన చేయించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు తర్ఫీదు ఇస్తున్నారు.

ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ....

బైజూస్ ప్రీమియం కంటెంట్‌తో కూడిన పాఠ్యాంశాల బోధనకు వీలుగా విద్యార్థులకు ట్యాబ్‌లను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసింది. తొలుత 8వ తరగతి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నందున కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఒక్కో మండలానికి 180 చొప్పున ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈవోల ద్వారా వీటిని మండలాల పరిధిలోని హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు అందజేసేలా ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు ఎంతో మేలు



బైజూస్ కంటెంట్ పాఠ్యాంశాల బోధనకు పాఠశాలల్లో తగిన ఏర్పాట్లు చేశాం. జిల్లాకు కేటాయించిన ట్యాబ్‌లను ఎంఈవోలకు అందజేశాం. వీటి వినియోగంపై ఇప్పటికే సీఆర్పీలకు శిక్షణ ఇచ్చాం. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులకు బైజూస్ కంటెంట్ పాఠ్యాంశాల బోధనతో ఎంతో మేలు జరుగుతుంది.

– తాహెరా సుల్తానా, డీఈవో, కృష్ణా జిల్లా

ప్రత్యేక దృష్టి సారించాం



ప్రభుత్వ స్కూళ్లలో విద్యా బోధనలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మన విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్లేలా ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుంది. బైజూస్ కంటెంట్‌తో కూడిన పాఠ్యాంశాల బోధన వల్ల విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడే అవకాశం ఉంటుంది. దీన్ని పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసేలా దృష్టి సారిస్తున్నాం.

– యూవీ సుబ్బారావు, డెప్యూటీ డీఈవో, మచిలీపట్నం

23న ఆగ్రో, ఫుడ్ ప్రాసెసింగ్, స్టార్టప్ పరిశ్రమల స్థాపనకు శిక్షణ

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఈనెల 23వ తేదీన విజయవాడలోని ఎంఎస్ఎంఈ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆగ్రో, ఫుడ్ ప్రాసెసింగ్ స్టార్టప్ పరిశ్రమల స్థాపన కోసం రాష్ట్ర వ్యాప్త ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ దాసరి దేవరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైమరీ, సెకండరీ ప్రాసెసింగ్ పరిశ్రమలపై ఆసక్తి ఉన్న వారు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకింగ్, డ్రైయింగ్, మిల్లింగ్, క్యానింగ్, పల్పింగ్, సీవింగ్, మెషినరీ, డాక్యుమెంటేషన్, చట్టబద్ధమైన అనుమతులు, మార్కెటింగ్, ఎగుమతులు, బేకరీ, కుకీలు, సుగంధ ద్రవ్యాలు, మినుములు, తృణ ధాన్యాలు, పప్పులు వంటి వాటిని స్థాపించడానికి సమాచార మార్గదర్శకత్వం, మద్దతును తెలియజేస్తామన్నారు. వివిధ బ్యాంకుల ద్వారా ఈ బ్యాంకింగ్ రుణ మద్దతు, సబ్సిడీ సహాయం, పన్ను ప్రయోజనాలు, సేవలకు సంబంధించి పవర్ టారిఫ్ డిస్కౌంట్లు అందిస్తారన్నారు. ఆసక్తి కలిగిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఈనెల 22వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 63059 41717, 80747 30408 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

ఎత్తుకు పై ఎత్తులు

- చదరంగంలో రాణిస్తున్న సామాన్య విద్యార్థులు
- శిక్షణపై మక్కువ కనబరుస్తున్న వైనం



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వారంతా సామాన్య, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు... ప్రపంచ ఆటలలో ప్రఖ్యాతి వహించిన చదరంగంపై మక్కువ పెంచుకున్నారు... ఎలా అయినా ఆటపై పట్టు సాధించాలనే తపన.. ఓ విశ్వనాథన్ ఆనంద్‌లా... ఓ పెండ్యాల హరికృష్ణలా... కోనేరు హంపిలా... ద్రోణవల్లి హారికలా... తాము కూడా చరిత్ర సృష్టించాలనే ఆశయంతో సాధన చేస్తున్నారు. తమ పిల్లల ఇష్టాన్ని గుర్తించిన ఆ తల్లిదండ్రులు కూడా వారికి చెస్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ విజేతలుగా తీర్చిదిద్దాలని ఆశపడి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన పలువురు విద్యార్థులు 'చదరంగం' పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల జరిగిన పలు పోటీల్లో తమ సత్తా చాటారు.

గ్రాండ్ మాస్టర్ కావడమే నా లక్ష్యం



చెస్ అంటే చిన్ననాటి నుంచి మక్కువ ఎక్కువ. గతేడాది నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో అండర్-16 విభాగంలో మొదటి స్థానాన్ని సాధించాను. గీతం యూనివర్సిటీలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ టోర్నమెంట్‌లో బిలో 1600లో 1192 రేటింగ్ సాధించాను. అలానే హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో 1214 రేటింగ్ సాధించాను. గ్రాండ్ మాస్టర్ కావాలనేది నా జీవిత లక్ష్యం. ఎంత కష్టపడి అయినా నా లక్ష్యాన్ని నేను చేరుకోవాలనే ఆశయంతో సాధన చేస్తున్నాను.

– అవ్వారు విజయ్‌కుమార్, ఇంటర్

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



నాన్న పండ్ల వ్యాపారి, నేను సింగ్‌నగర్ ఎంకే బేగ్ మున్సిపల్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాను. చెస్ మీద ఆసక్తితో పలు టోర్నమెంట్‌లలో విజయాలు సాధించాను. చెస్‌లో మరింత పట్టుసాధించాలని ప్రత్యేకంగా కోచింగ్ తీసుకుంటున్నా. ఇటీవల నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్‌లో అండర్-14 విభాగంలో సెకండ్ ప్లేస్ సాధించాను. విజయనగరంలో జరిగిన ఇంటర్నేషనల్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో 1016 రేటింగ్ పొందాను. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చి దేశ ఖ్యాతిని తప్పకుండా చాటుతాను.

– బత్తుల భానుప్రకాష్, 9వ తరగతి

రాష్ట్రానికి మంచి పేరు తేవాలని నా కల



చదరంగం అంటే చాలా ఇష్టం. నా ఇష్టాన్ని గమనించిన నాన్న ఆటోడ్రైవర్ అయినా సరే నాకు చెస్ కోచింగ్ ఇప్పిస్తున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్‌లో ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్‌లో బిలో 1600లో 1143 సాధించాను. జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలనేది నా కల. అందు కోసం చెస్ కోచింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాను.

– పలిశెట్టి జ్యోతి స్వరూప్ తేజ ఇంటర్

విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు



ఇటీవల కాలంలో చదరంగం ఆట మీద విద్యార్థులు అధిక ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది పట్టుదలతో సాధన చేస్తున్నారు. వారి శ్రమకు తగ్గట్టుగానే ప్రతి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు. చెస్ ఆడడం వల్ల మేథోశక్తి బాగా పెరుగుతుంది. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో అయినా రాణించగలిగే సామర్థ్యం, ఎత్తుకు పైఎత్తులు వేసే చాతుర్యం లభిస్తుంది. మా దగ్గర కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థుల్లో ఒక్కరినైనా గ్రాండ్ మాస్టర్‌ను చేయాలనే ఎజెండాతో శ్రమిస్తున్నాము.

– రామకృష్ణ (చెస్ కోచ్)

ప్రకాశం జిల్లాకు చెందిన 35 ఏళ్ల యువకుడికి గత ఏడాది మేలో కోవిడ్ సోకింది. కోలుకున్న ఆరు నెలలు తర్వాత తుంటిలో నొప్పి రావడంతో స్థానికంగా ఉన్న వైద్యులకు చూపించాడు. తుంటి బాల్ అరిగినట్లు డాక్టర్లు తెలిపారు. ఖరీదైన ఆపరేషన్ కావడంతో మూడు నెలల పాటు ఏ విధమైన చికిత్స తీసుకోకుండా అలాగే గడిపాడు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ వర్తింపచేయడంతో ఆపరేషన్ ఉచితంగా చేయించుకొని ఊపిరిపీల్చుకున్నాడు.

గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన 40 ఏళ్ల వ్యక్తికి గత ఏడాది కోవిడ్ సోకింది. ఆ తర్వాత రెండు నెలలుగా నడవలేని స్థితికి చేరుకున్నాడు. వైద్య పరీక్షలు చేయగా తుంటి కీలు అరిగిపోయిందని డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యశ్రీలో తుంటికీలు మార్పిడి ఆపరేషన్ చేయించుకున్నారు. కోవిడ్ సోకిన వారిలో ఇటీవల ఎంతో మందికి తుంటికీలు సమస్యలు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

తుంటి కీలుపై కోవిడ్ దెబ్బ

- కొందరు కోవిడ్ బాధితుల్లో అరుగుతున్న తుంటి కీళ్లు
- భరించలేని నొప్పితో అల్లాడుతున్న వైనం
- ఆపరేషన్లను ఆరోగ్యశ్రీలో చేర్చిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): కోవిడ్ తగ్గిన తర్వాత బాధితులను అనేక దుష్ఫలితాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఎంతో మంది రోగులు పోస్ట్ కోవిడ్ సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రధానంగా చిన్న రక్తనాళాల్లో బ్లాక్స్ కారణంగా తుంటి సమస్యలు తలెత్తుతున్నాయి. 30-35 ఏళ్ల వయస్సు వారికి సైతం తుంటికీళ్లు అరిగి నడవలేని స్థితికి చేరుకుంటున్నారు. ఇలాంటి వారి కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్‌ను ప్రవేశ పెట్టడం వరంగా మారింది. దీంతో ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీలో భాగంగా ఉచితంగా తుంటి రీప్లేస్‌మెంట్ ఆపరేషన్‌లు చేయించుకోగలుగుతున్నారు.

ఎందుకిలా అంటే....

కోవిడ్ సోకిన సమయంలో స్టెరాయిడ్స్‌ను ఎక్కువగా వాడారు. అప్పుడు ప్రాణాలు కాపాడేందుకు అలా వాడాల్సి వచ్చింది. అలా స్టెరాయిడ్స్ వాడటం, చిన్న రక్తనాళాల్లో బ్లాక్స్ కారణంగా తుంటి ఎముకకు రక్తప్రసరణ తగ్గిపోయింది. దీంతో ఎముక మెత్తబడి షేప్ మారుతుంది. క్రమేణా అరుగుదల ప్రారంభమవుతుంది. ఈ విధంగా జరిగేదానిని ఎవాస్క్యులర్ నైక్రోసిస్, హెడ్ ఆఫ్ ది ఫీమర్‌గా పేర్కొంటారని వైద్యులు అంటున్నారు. ఇలాంటి రోగులకు ప్రభుత్వం అభయం ఇస్తూ ఆరోగ్యశ్రీలో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ చికిత్సలను చేర్చింది. దీంతో ఎంతో మంది రోగులకు ఉపయోగకరంగా మారింది.


తుంటి కీళ్లు అరుగుదల

అరుగుదల లక్షణాలివే.....

- కారణం లేకుండా తుంటిలో నొప్పి రావడం
- రెస్ట్‌లో ఉన్నా నొప్పి రావడం
- రాత్రి నిద్రలో నొప్పి రావడం
- నడవలేక కుంటడం
- చివరి స్టేజ్‌లో భరించరాని నొప్పి
- క్రమేణా దినచర్యలు చేసుకోవడం కూడా కష్టంగా మారుతుంది.

నిర్ధారణ, చికిత్సలు....

కారణం లేకుండా తుంటినొప్పి వస్తుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. తొలుత ఎక్స్‌రే తీసి, ఎంఆర్ఐ స్కాన్ చేస్తారు. తొలిదశలో గుర్తించేందుకు ఎంఆర్ఐ స్కాన్ దోహదపడుతుంది.

- మొదటి దశలో నొప్పి నివారణ మాత్రలతో పాటు, ఎముకను బలపరిచే ఇంజక్షన్స్, రక్తప్రసరణ పెంచే మందులను ఇస్తారు.
- రెండో దశలో ఉన్న వారికి చిన్న ఆపరేషన్ అవసరమవుతుంది. తుంటలో ఒత్తిడి తగ్గించి రక్తప్రసరణ పెంచడానికి కోర్ డి కంప్రెషన్ సర్జరీ చేసి, ఎముకలోనికి ఇంజక్షన్ ఇస్తారు.
- భరించలేని నొప్పి ఉన్నా, కీలుపూర్తిగా డ్యామేజ్ అయినా తుంటి మార్పిడి ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది.
- పెద్ద వయస్సు వారికి టైటానియమ్, చిన్న వయస్సు వారికి సిరామిక్, ఆక్సినియమ్ కృత్రిమ కీళ్లను వేయడం వలన 30 ఏళ్లు మనుగడ సాధించవచ్చు.
- ఆపరేషన్ తర్వాత అన్ని పనులు చేసుకోవచ్చు. నొప్పిలేని నడకతో జీవితం సాగించవచ్చు.

తుంటి కీళ్ల సమస్యలు పెరిగాయి



కోవిడ్ తర్వాత తుంటికీళ్ల అరుగుదల సమస్యలు పెరిగాయి. కోవిడ్ సోకిన వారిలో రెండు శాతం మందిలో తుంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఒకప్పుడు వయస్సుమీరిన వారు, ఆల్కాహాల్ సేవించేవారిలో ఇలాంటి సమస్యలు చూసేవాళ్లం. ఇప్పుడు కోవిడ్ కారణంగా మధ్య వయస్సు వారిలోనూ తుంటి కీళ్ల అరుగుదల చూస్తున్నాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చడం ఎంతో మందికి ప్రయోజనంగా మారింది. రూ.3 లక్షలు విలువ చేసే ఆపరేషన్‌ను ఉచితంగా చేస్తున్నాం.

డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు, అధ్యక్షుడు, ఆరోగ్యశ్రీ నెట్‌వర్ హాస్పటల్స్ అసోసియేషన్

అలాంటి కేసులు చూస్తున్నాం



పోస్టు కోవిడ్ రోగుల్లో తుంటి కీలు అరిగిన కేసులను చూస్తున్నాం. అలాంటి వారు వారంలో ఇద్దరు ముగ్గురు వస్తున్నారు. వారిలో 30 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు వారు కూడా ఉంటున్నారు. తొలిదశలో వచ్చిన వారికి మందులు ఇచ్చి పంపుతున్నాం. అవసరమైన వారికి ఎంఆర్ఐ స్కానింగ్ చేస్తున్నాం. ఇలాంటి వారు నొప్పి తీవ్రంగా ఉంటుంది భరించలేక పోతున్నామని చెబుతున్నారు. వారికి నొప్పి నివారణ మందులు అందచేస్తున్నాం. కీలు అరిగిన వారికి రీప్లేస్‌మెంట్ చేయాల్సిన అవసరం ఉంటుంది.

డాక్టర్ కె.సుధాకర్, ఆర్థోపెడిక్ సర్జన్, జీజీహెచ్

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 18 । డిసెంబర్ । 2022



వరల్డ్ రికార్డుల కోసం..

విజయవాడ కల్చరల్: పది వరల్డ్ రికార్డుల కోసం ప్రభుత్వ సంగీత కళాశాలలో శనివారం నృత్య ప్రదర్శన జరిగింది. 500 మంది కళాకారులు జయజయహే మహిషాసుర మర్దని స్తోత్రానికి నర్తించారు.



క్రీడాపోటీలు ప్రారంభం

ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల జాతీయ క్రీడలు విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం మొదలయ్యాయి. కేంద్ర మంత్రి అర్జున్ ముండా, డెప్యూటీ సీఎం రాజన్నదొర పాల్గొన్నారు.




పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 45.0513 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 4200 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 2200 క్యూసెక్కులు వదులుతున్నారు.

వలపు సెల్‌గాటం

- ఫేస్‌బుక్, వాట్సాప్‌లో పరిచయం
- న్యూడ్ వీడియో కాల్‌తో కవ్వింపు
- ఆపై రికార్డ్ చేసి బ్లాక్ మెయిలింగ్
- బాధితుల నుంచి రూ.లక్షల్లో దండుకుంటున్న సైబర్ కేటుగాళ్లు
- విజయవాడలో పెరుగుతున్న ఘటనలు



విజయవాడ స్పోర్ట్స్: అందమైన యువతి ఫొటోతో ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెడతారు. స్కూల్/కాలేజీ స్నేహితులమంటూ నమ్మిస్తారు. రిక్వెస్ట్ అంగీకరించి స్నేహితుల జాబితాలో చేర్చిన తరువాత మెస్సెంజర్‌లో ఫోన్ నంబర్ తీసుకుని చాటింగ్ చేస్తారు. ఆ తరువాత ఫోన్‌చేసి తియ్యని మాటలతో ఆకట్టుకుంటారు. న్యూడ్ వీడియో కాల్ అంటూ కవ్విస్తారు. దిగంబరంగా ఉన్న దృశ్యాలను రికార్డింగ్ చేసిన అనంతరం తమ అసలు రంగు బయటపెడతారు. రికార్డ్ చేసిన డర్టీ పిక్చర్‌ను వాట్సాప్ ద్వారా పంపిస్తారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తామని, పోలీస్ కేసు పెట్టి పరువు తీస్తామని బ్లాక్ మెయిల్‌కు దిగుతారు. ఆపై రూ.లక్షల్లో గుంజుకుంటూనే ఉంటారు. ఈ తరహా సైబర్ మోసాలు ఇటీవల కాలంలో విజయవాడలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఉన్నత ఉద్యోగులు, వ్యాపారాలు చేసుకునే బడా బాబులు సైతం బాధితులుగా మారుతున్నారు.

డేటాబేస్‌లో నంబర్లు సేకరించి..

స్మార్ట్ ఫోన్ చేతిలో లేనిదే నేటి తరానికి రోజు గడవదు. పాలు, పూల నుంచి దుస్తులు, బంగారం కొనుగోళ్ల వరకు మొత్తం ఆన్‌లైన్‌లోనే సాగిపోతోంది. ప్రైవసీ ఉంటుందనుకునే ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్ వీడియోలకు అలవాటు పడుతున్నారు. మనం చేసే ట్రాన్సాక్షన్లు, చూసే వీడియోల ఆధారంగా మన ఫోన్ నంబర్ కొన్ని డేటాబేస్‌ల్లోకి చేరుతుంది. రెస్టారెంట్‌లు, బ్యాంక్‌లు, వస్త్ర దుకాణాలు, కొన్ని ప్రభుత్వరంగ సంస్థల వద్ద నంబర్ నిక్షిప్తమవుతుంది. ఆన్‌లైన్ లావాదేవీలు అత్యధికంగా చేస్తున్న వ్యక్తుల నంబర్లను ఆయా డేటాబేస్‌ల నుంచి సైబర్ నేరగాళ్లు సేకరిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వలపు వల విసురుతున్నారు.

చిక్కరు.. దొరకరు

రాజస్థాన్‌లోని భరత్‌పూర్ కేంద్రంగా ఈ తరహా సైబర్ నేరం జరుగుతోందని పోలీసులు గుర్తించారు. అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న నేరగాళ్లు నిత్యం పోలీసులపై పైచేయి సాధిస్తున్నారు. ఫేస్‌బుక్‌తో పని లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే చాట్ చేసి ప్రజలను ముగ్గులోకి దించుతున్నారు. ప్రత్యేక ప్రోగ్రామింగ్‌తో కొన్ని వెబ్‌సైట్‌లను ఏర్పాటు చేసి న్యూడ్ వీడియో కాల్ చాటింగ్ సాగిస్తున్నారు.

ఒక్కొక్కరి నుంచి రూ.లక్షల్లో వసూళ్లు

విజయవాడకు చెందిన 55 ఏళ్ల వ్యక్తి ఇటీవల ఇదే తరహాలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కాడు. ముందుగా యువతి కవ్వింపు మాటలకు ముగ్ధుడై ఆమె చెప్పిన విధంగానే కొన్ని వెబ్‌సైట్ లింకులను ఓపెన్ చేశాడు. దీంతో అతని కాల్‌డేటా, ఫోన్‌లో సేవ్ చేసిన నంబర్లు, గ్యాలరీలో ఫొటోలు సైబర్ నేరగాళ్లకు చేరాయి. ఆ తరువాత యువతితో న్యూడ్ వీడియో కాల్ వలకు చిక్కి రూ.4.50 లక్షలు సమర్పించుకున్నాడు. ఈ తరహా ఘటనలు విజయవాడలో రోజు 15 వరకు జరుగుతున్నాయని సమాచారం. సభ్య సమాజం సిగ్గు పడే పని చేశామని బ్లాక్ మెయిల్‌కు గురైన తరువాత తెలుసుకుని భయపడి నేరగాళ్ల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నారు. స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక, పోలీసులకు ఫిర్యాదు చేయలేక నలిగిపోతూ రూ.లక్షలు సమర్పించుకుంటున్నారు.

అప్రమత్తతే రక్ష



న్యూడ్ కాల్ పేరిట జరిగే మోసాలను సైబర్ భాషలో 'హనీ'ట్రాప్ అంటారు. అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించకూడదు. వాట్సాప్‌లో గుర్తు తెలియని వ్యక్తులతో చాటింగ్, వీడియో కాల్‌లో మాట్లాడకూడదు. వీడియో కాల్‌లో న్యూడ్‌గా కాకుండా సాధారణంగా మాట్లాడినా ముఖం వరకు క్యాప్చర్ చేసి మార్ఫింగ్ చేసి బెదిరిస్తున్నారు. ఫేస్‌బుక్ ప్రొఫైల్‌ను లాక్ చేసుకోవాలి. వాట్సాప్ ప్రొఫైల్‌లో సొంత ఫొటో పెట్టుకునే వారు అప్రమత్తంగా ఉండాలి. ప్రొఫైల్ ఫొటో తెలిసిన వారికి మాత్రమే కనిపించేలా సెట్టింగ్స్‌లో ఏర్పాట్లు చేయాలి.

– ఎల్.రాజవర్శ, ఎస్ఐ, సైబర్‌క్రైం పోలీస్ స్టేషన్, విజయవాడ



ఇరుముడులు సమర్పిస్తున్న భవానీ మాలధారులు

శరణు.. శరణు భవానీ

- కొనసాగుతున్న భవానీ దీక్షల విరమణ
- రాత్రి 10 గంటల నుంచి అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భవానీ దీక్షల విరమణ కొనసాగుతోంది. శనివారం భవానీమాలధారుల రద్దీ ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకు సాధారణంగా కనిపించింది. ఆ తరువాత అనూహ్యంగా రద్దీ పెరిగింది. రాత్రి 11 గంటలకు వినాయకుడి గుడి వద్ద క్యూలైన్‌లోకి భవానీలు రాకుండా నిలుపుదల చేశారు. వారిని వీఎంసీ కార్యాలయం సమీపంలోని కంపార్టుమెంట్‌లోకి మళ్లించారు. క్యూలైన్‌లో ఉన్న భవానీలందరికీ అమ్మవారి దర్శనం కల్పిస్తారని దేవస్థానం మైక్‌లో ప్రచారం చేసింది. ఆదివారం తెల్లవారుజాము రెండు గంటల నుంచే భవానీలను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఆలయ ఈఓ భ్రమరాంబ ప్రకటించారు. మహామండపం వద్ద ఇరుముడులు సమర్పించే కౌంటర్లు, హోమ గుండాలు, లడ్డూ ప్రసాదం కౌంటర్ల వద్ద భవానీల తాకిడి కనిపించింది. గిరి ప్రదక్షిణ మార్గం భవానీలు, భక్తులతో కిటకిటలాడింది. ఇరుముడులు, హోమ గుండాల్లో నేతి కొబ్బరి కాయలను సమర్పించిన అనంతరం భవానీ మాలధా రులు మహా మండపం వద్ద దేవస్థానం ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వస్థలాలకు తిరుగు ప్రయాణమవుతున్నారు.

ఉచిత బస్సులు

దీక్షల విరమణకు విచ్చేసే భవానీల సౌకర్యార్థం దుర్గగుడి నగరంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ నుంచి ఉచిత బస్సులను ఏర్పాటు చేసింది. రైల్వేస్టేషన్, బస్టాండ్ నుంచి భవానీలను స్నానఘాట్లకు తరలించడంతో పాటు దీక్షలు విరమించిన అనంతరం వారిని తిరిగి బస్టాండ్, రైల్వేస్టేషన్లలో దింపుతున్నారు. ఉచిత బస్సు సర్వీసులు నడపడంపై భవానీలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. రూ.500 టికెట్లు కొనుగోలు చేసిన భవానీలను ఘాట్‌రోడ్డులోని ఓంటర్నింగ్ వరకు బస్సుల్లో అనుమతిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

భవానీలకు కోరినన్ని లడ్డూలు

దీక్ష విరమణలకు విచ్చేసే భవానీలు అమ్మవారిని దర్శించుకున్న అనంతరం లడ్డూ ప్రసాదాలను కొనుగోలు చేస్తున్నారు. కనకదుర్గనగర్‌లో దేవస్థానం ఏర్పాటు చేసిన పది లడ్డూ కౌంటర్లలో భవానీలకు కావాల్సినన్ని లడ్డూలను దేవస్థానం సరఫరాచేస్తోంది. శనివారం సాయంత్రానికి 10.50 లక్షల లడ్డూలను విక్రయించగా, మరో ఐదు లక్షలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. చివరి రెండు రోజులు భవానీలు కోరినన్ని లడ్డూలు ఇచ్చేలా తయారు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

సోమవారంతో ముగియనున్న దీక్షల విరమణ

ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన భవానీ దీక్షల విరమణ మహోత్సవాలు సోమవారంతో ముగియనున్నాయి. ఆ రోజు ఉదయం 11 గంటలకు అమ్మవారి ఆలయ యాగశాలలో మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. పూర్ణాహుతితో దీక్షల విరమణ లాంచనంగా పూర్తవుతుంది.



22న ఎంబీఏ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

మచిలీపట్నంటౌన్: కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, ఎంసీఏ, నూజివీడులోని డాక్టర్ ఎంఆర్ అప్పారావు కాలేజ్ ఆఫ్ పీజీ స్టడీస్‌లో ఎంబీఏ కోర్సుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి సంబంధించి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 22వ తేదీన నిర్వహిస్తామని యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయ విభాగం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ రోజు ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యాలయంలో రిపోర్ట్ చేసిన అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ల ప్రాసెసింగ్ ఫీజును రూ.1000గా నిర్ణయించామని తెలిపారు. మరిన్ని వివరాలకు 94408 72455 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు.

కన్నీటి సంద్రంగా దర్శిపేట

- కృష్ణా నదిలో గల్లంతైన ఐదుగురు చిన్నారులు
- శనివారం మూడు మృతదేహాలు లభ్యం
- శుక్రవారమే లభించిన ఇద్దరి మృతదేహాలు
- అశ్రునయనాల మధ్య చిన్నారుల అంత్యక్రియలు



మృతదేహాలను ఒడ్డుకు చేరుస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది





చిన్నారుల మృతదేహాలు

పటమట(విజయవాడ తూర్పు): అల్లారు ముద్దుగా పెంచుకుంటూ.. కంటికి పాపలా కాపాడుకుంటున్న బిడ్డలు దూరమవడంతో ఆ తల్లులు తల్లడిల్లిపోయారు. కృష్ణమ్మ ఒడిలో సరదాగా ఈత కొడదామని వెళ్లిన వారంతా విగతజీవులుగా మారడంతో కన్నీరు మున్నీరయ్యారు. మేమేం పాపం చేశామని నూరేళ్లకు సరిపడా శిక్ష విధించావు దేవుడా అంటూ భోరున విలపించారు. విజయవాడ నగరంలోని పటమట దర్శిపేటకు చెందిన ఐదుగురు బాలురు శుక్రవారం ఈత కోసం పెనమలూరు మండలం యనమలకుదురు నుంచి గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోని ప్రాతూరు వద్దకు వెళ్లి కృష్ణా నదిలో గల్లంతైన విషయం విదితమే. ఈ ప్రమాదంలో ఇనకొల్లు గుణశేఖర్, తోట కామేష్ మృతదేహాలు శుక్రవారమే లభించాయి. షేక్ హుస్సేన్, షేక్ బాజీ, మద్దాల బాలు ఆచూకీ కోసం శనివారం ఉదయం నుంచే ముమ్మురంగా గాలింపు చర్యలు చేపట్టారు. పటమట లంకకు చెందిన మత్స్యకార సంఘం అధ్యక్షుడు నడికుదుటి కాళీ తన సహచరులతో నాలుగు పడవల్లో, ఎన్‌డీఆర్ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందం ఒక పడవలో గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం 8.30 గంటలకు షేక్ బాజీ (15) మృతదేహం లభించింది. 10.30 గంటల సమయంలో దూదేకుల హుస్సేన్ (15), మద్దాల బాలు (15) మృతదేహాలను గుర్తించారు.

భోరుమన్న దర్శిపేట

శనివారం జరిగిన గాలింపుల్లో షేక్ బాజీ, దూదేకుల హుస్సేన్, మద్దాల బాలు మృతదేహాలు లభించడంతో పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం ఇనకొల్లు గుణశేఖర్, తోట కామేష్, షేక్ బాజీ, దూదేకుల హుస్సేన్, మద్దాల బాలు ఐదుగురు చిన్నారుల మృతదేహాలను దర్శిపేటకు తరలించారు. విగతజీవులుగా మారిన చిన్నారులను చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం చిన్నారుల అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధువుల అశ్రునయనాల మధ్య జరిగాయి.

సహాయక చర్యల్లో మత్స్యకారులు

చిన్నారుల ఆచూకీ కోసం పటమట లంక మత్స్యకార సంఘం అధ్యక్షుడు నడికుదిటి కాళీ బృందం తీవ్రంగా గాలించింది. శుక్ర, శనివారం రెండు రోజులు కలిపి సుమారు 13 గంటలపాటు కృష్ణానది నీటిలోనే ఉంది. ఈ బృందంలోని పీతా ఏడుకొండలు వేటకు వెళ్తున్న సమయంలో గల్లంతైన చిన్నారుల స్నేహితుడు పిన్నింటి శ్రీను కేకలతో అప్రమత్తమయ్యాడు. పీతా ఏడుకొండలు, నడికుదుటి కాళీ, నడికుదుటి శ్రీను, బొట్టు మీరా హుస్సేన్, భాస్కరరావు శుక్రవారం మధ్యాహ్నం నుంచి రాత్రి పది గంటల వరకు, శనివారం ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకు చిన్నారుల కోసం గాలించారు. వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సహకారంతో తామంతా చిన్నారుల కోసం గాలింపు చేపట్టామని, గతంలో కూడా కొంత మంది యువకులు, విద్యార్థులను రక్షించామని కాళీ బృందం తెలిపింది. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబయ్య ఘటనాస్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. ప్రమాదం గుంటూరు జిల్లా పరిధిలో జరిగినందున మృతదేహాలకు పోస్టుమార్టం అక్కడే నిర్వహించాలని రెవెన్యూ సిబ్బంది, పోలీసులు హడావుడి చేశారు. అయితే అధికారులతో మాట్లాడి మృతదేహాలను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి, అక్కడ పోస్టుమార్టం చేసి తల్లిదండ్రులకు అప్పగించే వరకు వారితోనే ఉన్నారు.



ఏటి ఒడ్డున బిడ్డల ఆచూకీ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు

ప్రతిభను ఏ శక్తీ అడ్డుకోలేదు

ఏఎన్‌యూ: ప్రతిభకు ధనిక, పేద, కులం, మతం అనే ఏ తేడా లేదని ప్రతిభను ఏ శక్తీ అడ్డుకోలేదని ఏపీ పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శనివారం రాత్రి జరిగిన యూనివర్సిటీ అంతర్ కళాశాలల యువజనోత్సవాల ముగింపు సభకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మంత్రి మాట్లాడుతూ యువతలో దాగిఉన్న కళానైపుణ్య ప్రదర్శనకు యువజనోత్సవాలు మంచి వేదిక అన్నారు. సినీ నటుడు సంపూర్ణేష్ బాబు, ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, యువజనోత్సవాల సమన్వయకర్త ఆచార్య కె.సునీత ప్రసంగించారు. యువజనోత్సవాలలో యూనివర్సిటీ కళాశాలలు, అనుబంధ కళాశాలల కేటగిరీల్లో తొలి రెండు స్థానాలు సాధించిన కళాశాలల కళా బృందాలకు మంత్రి బహుమతులు అందజేశారు.

సాంబారు గిన్నెలో పడి చిన్నారి మృతి


మృతి చెందిన చిన్నారి లిఖిత్

పెనమలూరు: ప్రమాదవశాత్తూ సాంబారు గిన్నెలో పడి చిన్నారి మృతి చెందిన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ గోవిందరాజు తెలిపిన కథనం ప్రకారం ...కానూరు గ్రామానికి చెందిన ఎస్.శ్యామల, వెంకటేశ్వరరావు భార్యాభర్తలు. వీరిద్దరూ స్థానికంగా ఉన్న హోటల్లో పని చేస్తున్నారు. వీరి కుమారుడు లిఖిత్‌ను (3) ఈ నెల 11న పని చేస్తున్న హోటల్‌కు తీసుకెళ్లారు. ఆడుకుంటూ లిఖిత్ సాంబారు గిన్నెలో పడ్డాడు. వెంటనే తల్లిదండ్రులు లిఖిత్‌ను బయటకు తీసి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి చిన్నారి మృతి చెందాడు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్కేటింగ్ జాతీయ పోటీల్లో చైత్ర సత్తా


బంగారు పతకం సాధించిన చైత్రదీపిక

విజయవాడ స్పోర్ట్స్: 60వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో విజయవాడ క్రీడాకారిణి చైత్రదీపిక సత్తా చాటింది. బెంగళూరులో శనివారం నిర్వహించిన ఫెయిర్ స్కేటింగ్ పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకుంది. గత ఏడాది చండీగఢ్‌లో జరిగిన 59వ స్కేటింగ్ పోటీల్లోనూ ప్రిసిషన్ విభాగంలో సిల్వర్, ఫెయిర్ విభాగంలో బ్రౌంజ్ మెడల్‌ను సాధించింది. జాతీయ పోటీల్లో సత్తా చాటుతున్న చైత్రదీపికను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి అభినందించారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై విచారణ

కోనేరుసెంటర్: మచిలీపట్నంలోని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఓ అధ్యాపకురాలితో ఆయన సాగించిన అసభ్య కార్యకలాపాలను అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సేకరించిన సమాచారం మేరకు....
మచిలీపట్నంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్ పాఠశాలలోనే ఉంటాడు. అదే పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై పని చేస్తున్న ఓ అధ్యాపకురాలితో ఆనంద్‌కుమార్ తన ఆఫీసులో శృంగార కార్యకలాపాలు మొదలు పెట్టాడు. గురువారం రాత్రి అధ్యాపకురాలు ప్రిన్సిపాల్ గదిలోకి వెళ్లటాన్ని గమనించిన ఇద్దరు విద్యార్థులు వారి శృంగారలీలలను సెల్‌ఫోన్‌లో బంధించారు. ఈ వీడియోను చూసిన తోటి విద్యార్థుల్లో కొందరు జరిగిన విషయాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆగ్రహంతో ఊగిపోయిన ప్రిన్సిపాల్ శుక్రవారం పాఠశాలకు వెళ్లి వీడియో తీసిన విద్యార్థులను ఇంకా సిలబస్ పూర్తి కాని సబ్జెక్ట్‌లకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చెప్పలేకపోవటంతో కోరుకొల్లుకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఆకాష్‌ను చితకకొట్టాడు. ఈ విషయం కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం తెలుసుకున్న చిలకలపూడి పోలీసులు రంగంలోకి దిగారు. విద్యార్థి నుంచి వివరాలు తీసుకుని ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్‌ను స్టేషన్‌కు తరలించారు. బాధిత విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా ప్రిన్సిపాల్ ఆనంద్‌కుమార్, అధ్యాపకురాలి వ్యవహారం కాస్తా బయటికి పొక్కటంతో రాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ డెప్యూటీ సెక్రటరీ మహమ్మద్ ఉబేతుల్లా శనివారం సాయంత్రం గురుకుల పాఠశాలకు వచ్చి ఘటనపై విచారణ నిర్వహించారు. సేకరించిన వివరాల నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ ఆనంద్‌కుమార్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మహమ్మద్ ఉబేతులా చెప్పారు. అధ్యాపకురాలిపై తక్షణమే చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రిన్సిపాల్ చేతిలో దెబ్బలు తిన్న ఆకాష్ బందరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు చిలకలపూడి పోలీసులు తెలిపారు.


మైనార్టీ గురుకుల పాఠశాలలో విచారణ నిర్వహిస్తున్న రాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ డెప్యూటీ సెక్రటరీ మహమ్మద్ ఉబేతుల్లా

బ్యాడ్మింటన్‌లో సూర్య చరిష్మా ప్రతిభ



తాను సాధించిన పతకాన్ని ప్రిన్సిపాల్ పద్మజకు చూపుతున్న సూర్య చరిష్మా

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఈ నెల 12నుంచి 15 వరకూ బంగ్లాదేశ్‌లో జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ ఇంటర్నేషనల్ సిరీస్ 2022 బ్యాడ్మింటన్ పోటీల్లో నగరానికి చెందిన టి.సూర్యచరిష్మా విజేతగా నిలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం ఆమె చదువుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పద్మజ, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, సహచర విద్యార్థినులు ఆమెకు అభినందనలు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన బీఆర్టీఎస్ రోడ్డులో చోటుచేసుకుంది. సత్యనారాయణపురం పోలీసుల కథనం ప్రకారం.... మీసాల నారాయణరావు (36) అనే వ్యక్తి నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డులో నడచుకుంటూ వస్తుండగా వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో నారాయణరావు ఎగిరి కొంతదూరంలో పడి తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడిపోయాడు. స్థానికులు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కొంత సేపటికి మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ప్రమాదానికి కారణమైన కారును సీజ్ చేసి, డ్రైవరుపై కేసు నమోదు చేశారు. మృతుడు కూలీ పనులు చేసుకుంటు రాత్రిళ్లు రోడ్లపై నిద్రిస్తుంటాడని, ఇతర వివరాలు తెలియాల్సింది ఉందని పోలీసులు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

పెనమలూరు: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం...పెనమలూరు గ్రామానికి చెందిన పర్వతనేని సామ్రాజ్యం (66) ఈనెల 12న ఆమె సోదరుడు చెన్నుపాటి వెంకటేశ్వరరావు ఇంటికి వచ్చింది. అక్కడ ఆమె ఒక్కసారిగా బైక్ దిగుతూ కిందపడింది. దీంతో ఆమెను వైద్యం నిమిత్తం విజయవాడకు తరలించారు. అత్యవసర వైద్యం పొందుతూ ఆమె శనివారం మృతి చెందింది. ఘటనపై పోలీసులు అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేశారు.

క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న బొప్పన భవకుమార్

పటమట(విజయవాడతూర్పు): కృష్ణానదిలో శుక్రవారం ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన దూదేకుల హుస్సేన్, షేక్ బాజి మృతదేహాలు దర్శిపేటలోని వారి నివాసానికి చేరుకోగానే వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబయ్య, బాదుల్లా, ఆకుమాళ్ల నాని పాల్గొన్నారు.

కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలి



సదస్సులో మాట్లాడుతున్న నాయకులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఈపీఎఫ్–95 పెన్షన్‌దారులకు కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పర్సన్స్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్(ఏపీఆర్‌పీఏ) నాయకులు డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీఆర్‌పీఏ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జీవరత్నం అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పట్ల మొండిగా వ్యవహరిస్తోందన్నారు. సదస్సులో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఎన్‌వీ శాస్త్రి, ఎం.ఎన్ పాత్రుడు, కేఎస్‌ఎస్‌సి బోస్ ప్రభుదాసు, రామయ్య పాల్గొన్నారు.

ఘనంగా అంబిటస్ వార్షికోత్సవం



అంబిటస్ వార్షికోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శన

లబ్బీపేట(విజయవాడ తూర్పు): గుణదల ఇన్నర్ రింగ్‌రోడ్డులోని అంబిటస్ వరల్డ్ స్కూల్ 4వ వార్షికోత్సవ వేడుకలు(షేడ్స్) శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త, శారద విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ వై.శారదాదేవి, విశిష్ట అతిథిగా మాజీ ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. శారదాదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను వారి అభిరుచులకు తగ్గట్టుగా తీర్చిదిద్దాలన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం మాట్లాడుతూ విద్య అనేది ప్రతి మానవుడిలో అంతర్లీనమై ఉంటుందన్నారు. సాధన చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, చైర్మన్ నరేంద్ర ఈడ్పుగంటి, కరస్పాండెంట్ డైరెక్టర్ వంశీ దొప్పలపూడి, డైరెక్టర్ మానస ఈడ్పుగంటి పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం నగరశాఖ కార్యవర్గం ఎన్నిక



2023 డైరీను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నగరశాఖ కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికై ంది. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం వాకర్స్ హాల్లో జరిగిన విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్.పాండురంగారావు, అసోసియేట్ అధ్యక్షుడిలుగా ఎం.సూర్యారావు, పీ పాండురంగారావు, ఉపాధ్యక్షులుగా కె.సాయిబాబు, ఎస్ఎస్ ఆనంద్, ఏడీ నాగేశ్వరరావు, ఏహెచ్ ప్రసాద్, బీ జనార్దన సింగ్ కార్యదర్శిగా కేఎస్ హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.రామచంద్రరావు, కోశాధికారిగా వీ ఆంజనేయశర్మ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎస్‌వీఎల్ నరసింహారావు వ్యవహరించారు. పీ లక్ష్మణసాయి ఎన్నికలను పర్యవేక్షించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అఖిలభారత పెన్షనర్స్‌డే సందర్భంగా 12 మంది సీనియర్, సూపర్ సీనియర్ పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కె.ఆల్ఫ్రెడ్ చేతుల మీదుగా 2023 డైరీని ఆవిష్కరించారు.

క్రీడలతో ఆరోగ్యవంతమైన సమాజం

రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ శామ్యూల్ జొనాథన్



క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న శామ్యూల్ జోనాథన్, ప్రిన్సిపాల్ పద్మజ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి విద్యార్థి క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టించగలమని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ పి.శామ్యూల్ జోనాథన్ అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని నలంద విద్యానికేతన్ 25వ వార్షిక స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పి.శామ్యూల్ జోనాథన్ విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుడు తన హృదయంలో ఆశతో పరుగెత్తుతాడనీ, దానిని మంచి మార్గంలో తీర్చిదిద్దుకుని ఉన్నత స్థానాన్ని పొందటమనేది మన చేతుల్లోనే ఉందన్నారు. క్రీడలకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తున్న నలంద యాజమాన్యాన్ని అభినందించారు. కాగా ఇంటర్ స్కూల్స్ కాంపిటీషన్స్ ఓవరాల్ చాపియన్‌గా నలంద విద్యార్థులు మొదటి స్థానం పొందగా, కేసీపీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. ఈ పోటీల్లో నగరంలోని అన్ని సీబీఎస్‌ఈ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. స్పోర్ట్స్‌మీట్‌లో భాగంగా తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి, విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక భావాన్ని, బృంద స్ఫూర్తిని, శారీరక దృఢత్వాన్ని, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు సహాయపడతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ అధినేత విజయబాబు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధంకండి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

కృష్ణలంక(విజయవాడతూర్పు): కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభలు నిర్ణయించాయని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 15,16 తేదీలలో వన్‌టౌన్‌లో జరిగిన మహాసభ నిర్ణయాలను వెల్లడించారు. రెండు రోజుల పాటు మహాసభలో జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కార్యాచరణను చర్చించినట్లు పేర్కొన్నారు. వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న 34 సమస్యలపై మహాసభ తీర్మానాలు చేసిందన్నారు. మహాసభల సందర్భంగా సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా డి.వి.కృష్ణ, పిల్లి నరసింహారావు, సుప్రజ, సీతారాములు, కె.దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్‌సీహెచ్ శ్రీనివాస్, కార్యదర్శులుగా ఎ.కమల, ఎం.వి.సుధాకర్, మహేష్, వెంకటేశ్వరరావు, ఎన్.కోటిబాబు, నారాయణ, గోపాల్, సీహెచ్ సుధాకర్, గజలక్ష్మీ, కోశాధికారిగా ఎం.శ్రీనివాస్‌తో పాటు 45 మందితో జిల్లా కమిటీని, 80మందితో జిల్లా కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, సీతారాములు, కె.దుర్గారావు, కమల, నారాయణ, ఎన్.కోటబాబు పాల్గొన్నారు .

ఉత్కంఠభరితంగా 'ఈపీఎల్' క్రికెట్ టోర్నీ



67 పరుగుల తేడాతో విజయం సాధించిన 2వ డివిజన్ జట్టు

విజయవాడ స్పోర్ట్స్: దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈస్ట్ ప్రీమియర్ లీగ్(ఈపీఎల్) పురుషుల టీ–20 చాంపియన్‌షిప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. నగరంలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీ, యనమలకుదురులోని కేకేఆర్ గ్రౌండ్స్, పెదఅవుటపల్లిలోని క్రికెట్ మైదానాల్లో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లలో జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ నేతృత్వంలో జరుగుతున్న ఈ పోటీలను వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు కడియాల బుచ్చిబాబు పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విన్నర్ జట్టుకు రూ.లక్ష, రన్నర్ జట్టుకు రూ.25 వేలను నిర్వాహకులు ప్రకటించిన విషయం తెలిసిందే.

హోరాహోరీగా పోరు

సిద్ధార్థ మెడికల్ కాలేజీ మైదానంలో ఉదయం జరిగిన మ్యాచ్‌లో 4వ డివిజన్ జట్టుపై 7వ డివిజన్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో 22వ డివిజన్ జట్టుపై 2వ డివిజన్ జట్టు 67 పరుగుల తేడాతో భారీ విజయాన్నందుకుంది. పెదఅవుటపల్లి మైదానంలో ఉదయం జరిగిన మ్యాచ్‌లో 3వ డివిజన్ జట్టుపై 6వ డివిజన్ జట్టు 32 పరుగుల తేడాతో, మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో 16వ డివిజన్ జట్టుపై 11వ డివిజన్ జట్టు ఏడు వికెట్ల తేడాతో గెలిచాయి. కేకేఆర్ మైదానంలో ఉదయం జరిగిన మ్యాచ్‌లో 12వ డివిజన్ జట్టుపై 18వ డివిజన్ జట్టు ఐదు వికెట్ల తేడాతో, మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో 9వ డివిజన్ జట్టుపై 19వ డివిజన్ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఘనంగా పాప్‌-పల్ ఫెస్ట్ వేడుకలు



బటన్ నొక్కి లైబ్రరీని ప్రారంభిస్తున్న డీఆర్‌ఎం శివేంద్రమోహన్

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ సమీపంలోని జాక్ అండ్ జిల్ స్కూల్‌లో 'పాప్–అప్ ఫెస్టివల్' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విజయవాడ రైల్వే డీఆర్‌ఎం శివేంద్రమోహన్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పాప్–అప్ ఫెస్ట్‌లు నిర్వహించడం వలన విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకత పెరుగుతుందన్నారు. యూనిసెఫ్ నినాదమైన శారీకర, మానసిక ఆరోగ్యంపై దృష్టిపెట్టి ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆరోగ్యానికి అధిక ప్రాధన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం స్కూల్‌లో ఏర్పాటు చేసిన 'బొధి స్కూల్ లైబ్రరీ'ని ప్రారంభించారు. ఈ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేసి 'గిఫ్ట్ ఏ బుక్' క్యాంపెయిన్ ద్వారా వేలాది పుస్తకాలను సమకుర్చిన ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు.

ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జయ మోహన్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం పాఠశాలలో ఇటువంటి ఫెస్ట్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలు ఆటలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం, టాలెంట్ షోలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు డీఆర్‌ఎం చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎంలు డి.శ్రీనివాసరావు, ఎం.శ్రీకాంత్, సీఎంఎస్ డాక్టర్ ఎం.శ్రీలక్ష్మీ, ఏసీఎమ్ఎస్ డాక్టర్ శారద, సీనియర్ డీఎమ్ఈ రవికిరణ్, పీఆర్‌ఓ నుస్రత్ మండ్రుప్కర్ పాల్గొన్నారు.

శతక సాహిత్యం విస్తృతం కావాలి



'విజయవాడ శతకం' ఆవిష్కరిస్తున్న జొన్నవిత్తుల, బుద్ధప్రసాద్, రామస్వామి తదితరులు

విజయవాడ కల్చరల్: శతక సాహిత్యం విస్తృతం కావాలని తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకుడు తోటకూర ప్రసాద్ అన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో సినీ పాటల రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు రచించిన విజయవాడ శతకం ఆవిష్కరణ సభను మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారికే సొంతమైన సాహిత్య ప్రక్రియ శతక సాహిత్యమని, దానిలో భాషా సంపదపాతోపాటు సాంస్కృతిక వైభం కనిపిస్తునట్లు తెలిపారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ శతకాలను నేటి తరం బాల బాలికలకు నేర్పించాల్సిన అవసముందన్నారు. విజయవాడ శతకాన్ని సంగీత విద్వాంసుడు అన్నవరపు రామస్వామి ఆవిష్కరించారు.

శతక రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శతకంలోని పద్యాలను వినిపించారు. బీజేపీ నాయకుడు వామరాజు సత్యమూర్తి, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు శతక సాహిత్యం అంశంగా ప్రసంగించారు.

సంగీత సరస్వతికి నాదామృతం

కర్నాటక సంగీతంలో లబ్ధప్రతిష్టులైన విద్వాంసులు అన్నవరపు రామస్వామి, మృదంగ విద్వాంసులు డాక్టర్ ఎల్ల వెంకటేశ్వరరావు, అన్నమయ్య సంకీర్తనల ప్రచారకుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ పలు సంప్రదాయ కీర్తనలను ఆలపించారు. కళాశాల విద్యార్థులు వాయిద్య పరికరాలపై పలు అంశాలను ప్రదర్శించారు.

వార్డు వలంటీర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 95 మంది వార్డు వలంటీర్ల ఎంపిక కోసం అర్హులైన నిరుద్యోగ యువత నుంచి ఆన్‌లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు 10వ తరగతి ఉత్తీర్ణు, 18–35 ఏళ్లలోపు, నగర పరిధిలో నివసించే అభ్యర్థులు మాత్రమే అర్హులు అని పేర్కొన్నారు. అర్జీదారులు తమ పూర్తి విద్యార్హతలు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో జతపరచి హెచ్‌టీటీపీ://40.81.241.107/ఏపీవలంటీర్20/ఏపీవలంటీర్090420201049డాట్‌వీటి వెబ్ సైట్ ద్వారా ఈ నెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిఆపరు. వివరాలకు అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) లేదా వార్డు స్పెషల్ సెల్ నెంబర్ 81859 33187లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు విద్యార్థులకు గణితంలో పోటీలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మాస్టర్ మైండ్స్ కళాశాలలో ఆదివారం గణితంలో పోటీలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల అడ్మిన్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు మొగల్రాజపురం రత్నమాంబవీధిలోని ఏఎస్ గ్రాండ్‌లో ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. గణిత సిలబస్ ఆధారంగా మ్యాథ్స్ ఫెస్ట్ నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 92484 45612కు ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

కారు ఢీకొని ఆటో ప్రయాణికులకు గాయాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): కారు ఢీకొనడంతో ఆటోలోని ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరానికి చెందిన కొప్పుల వంశీకృష్ణ, కొప్పుల విజయ్‌కుమార్, మరో ముగ్గురితో కలిసి శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో వడ్డేశ్వరం నుంచి విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఆటోలో బయలుదేరారు. వారధి చెక్ పోస్టు వద్దకు ఆటో రాగానే తాడేపల్లి వైపు నుంచి విజయవాడకు వస్తున్న కారు ఆటోను వెనుకవైపున ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వంశీకృష్ణ, విజయ్‌కుమార్‌కు ఆటోలో ఇనుప రాడ్‌లు తగిలి స్వల్పంగా గాయపడ్డారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించండి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని



కృష్ణలంక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె శనివారం కృష్ణలంకలోని యూపీహెచ్‌సీ–7ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టి, ఓపీ నిర్వాహణ, ల్యాబ్ పరీక్షలు తదితర రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశిస్తూ తగు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో పరికరాలు, సిబ్బందిని సమకూర్చించిందని, ఇక్కడకు వచ్చే ప్రతిరోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణులకు రెగ్యులర్‌గా పరీక్షలు చేసి, తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు పిల్లల పట్టిక ఆధారంగా ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది ఎ.లత, వై.విమలాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణి, ఫార్మసిస్ట్ తేజస్విని పాల్గొన్నారు.

విజయవాడలో 'బి 2 బి' ప్రదర్శన



మీడియాతో మాట్లాడుతున్న బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ బులియన్ గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బి 2 బి జ్యూయలరీ ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. చెన్నైకు చెందిన యునైటెడ్ ఎగ్జిబిషన్స్ వారి సహకారంతో లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బులియన్ గోల్డ్, సిల్వర్, అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయకుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన జ్యూయలరీ వర్తకులు ఈ ప్రదర్శనలో స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడలో తమ తయారీలను పరిచయం చేసేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న జ్యూయలరీ తయారీదారులకు ఈ ప్రదర్శన చక్కని అవకాశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శాంతిలాల్‌జైన్, శంకరరావు బొమ్మిశెట్టి పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాఠశాల క్రీడా పోటీలు



మాంట్‌ఫోర్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌కుమార్

విజయవాడ స్పోర్ట్స్: మాంట్‌ఫోర్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పేరుతో పటమటలోని ఎస్ఎస్ఎం స్కూల్‌లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. మునిసిపల్ పరిపాలనా విభాగం రాష్ట్ర కమిషనర్ ప్రవీణ్‌కుమార్ శనివారం ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు, ఆరోగ్యకరమైన జీవనానికి క్రీడలు దోహదపడతాయన్నారు. 18 పాఠశాలల నుంచి 700 మంది క్రీడాకారులు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించి వాలీబాల్, బాస్కెట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయి. పోటీల ప్రాంగణంలో తొలుత నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో మాంట్‌ఫోర్ట్ విద్యా సంస్థల చైర్మన్ షైన్ ఎలెక్స్, గన్నవరం సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, ఎస్ఎస్ఎం స్కూల్ ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి, కరస్పాండెంట్ మాంట్‌ఫోర్ట్, వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శన



పక్కింటి మొగుడు నాటకంలోని సన్నివేశం

విజయవాడ కల్చరల్: పీఎంకేఎం ఆర్ట్స్, డాక్టర్ వైఎస్సార్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గాంధీనగర్‌లోని హనుమంతరాయా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 40వ జాతీయ స్థాయి నాటిక పోటీలు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. పండు క్రియేషన్స్ కొప్పోలు వారి పక్కింటి మొగుడు అనే హాస్యనాటికను ప్రదర్శించారు. రచన, దర్శకత్వం బీ నాగేశ్వరరావు. సామాజిక అంశాలను సమాజంలో పాతుకుపోయిన మూఢాచారాలను ప్రస్తావిస్తూ సీ మల్లేశ్వరరావు, కృష్ణ హితేష్ రచించిన మనసున మనసై నాటికను ప్రదర్శించారు. చివరిగా సిరిమువ్వ కల్చరల్ ఆర్ట్స్ హైదరాబాద్ వారి దారుణం నాటికను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ పరిషత్ నాటికల పోటీలకు కళాక్షేత్రం ఉచితంగా ఇవ్వాలని సూచించారు. నాటకం తెలుగు వారి ఆత్మ అని నాటక రంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. వివిధ రంగాల ప్రముఖులను నిర్వాహకులు సత్కరించారు. శారదా కళాసమితి అధ్యక్షుడు డోకిపర్తి శంకర్రావు. నాటక రంగ ప్రముఖులు బీ నరసయ్య, మల్లేశ్వరరావు పట్నాయక్ పాల్గొన్నారు.


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు చిరకాలంగా ఎదురుచూస్తున్న పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62కు పెంచిన సందర్భంగా శనివారం ఆ సంస్థ ఉద్యోగులు ఠాగూర్ గ్రంథాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు ఉద్యోగులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగుల చిరకాల కోరికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చి, ఉద్యోగుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలమ్మ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రంథాలయ ఉద్యోగులకు చేసిన మేలు మరువలేనిదన్నారు. ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్లేపల్లి మధుసూదనరాజు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగుల కోరిక మేరకు పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని గ్రంథాలయ ఉద్యోగులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలకు రాష్ట్ర వ్యాప్తంగా క్షీరాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు.

20న చిన్నయసూరి జయంత్యుత్సవం



భవానీపురం(విజయవాడపశ్చిమ): తెలుగు భాషకు శాశ్వతత్వాన్ని సాధించిన పరవస్తు చిన్నయసూరి 216వ జయంత్యుత్సవాన్ని ఈ నెల 20వ తేదీన నగరంలోని బెంజి సర్కిల్ వద్దగల వాసవ్య మహిళా మండలి జూబ్లీ హాల్‌లో నిర్వహించనున్నట్లు పరవస్తు చిన్నయ్య సూరి సాహితీ పీఠం అధ్యక్షుడు టీ శోభనాద్రి తెలిపారు. విద్యాధరపురంలోని సాహితీ పీఠం కార్యాలయంలో జయంత్యుత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ శతాబ్దిలో ప్రధానాంధ్ర పండితుడిగా ప్రశస్తి పొందిన చిన్నయ్య సూరి జయంతి సభా కార్యక్రమంలో సాహితీ వేత్తలతో భాషా సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. తెలుగు భాషకు విశేష కృషి చేస్తున్న సాహితీవేత్తలను సత్కరించనున్నట్లు తెలిపారు. మహనీయుడు చిన్నయసూరి భాషా స్ఫూర్తిని నేటి తరానికి అందించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. తెలుగు భాషా ప్రేమికులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సాహితీ పీఠం సభ్యులు ఎస్పీ శేషగిరిరావు, ఎస్.శ్రీనివాస్ సూరి, పీ వెంకటేశ్వరరావు, ఏవీ ప్రసాద్ పాల్గొన్నారు.



'మూడు'తో ముగించిన క్రొయేషియా

ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో క్రొయేషియా జట్టు మూడో స్థానాన్ని సాధించింది. మూడో స్థానం కోసం శనివారం జరిగిన మ్యాచ్‌లో లుకా మోడ్రిచ్ సారథ్యంలోని క్రొయేషియా 2-1 గోల్స్ తేడాతో మొరాకో జట్టును ఓడించింది. క్రొయేషియా తరఫున జోస్కో గ్వార్డియోల్ (7వ ని.లో), మిస్లావ్ ఒర్సిచ్ (42వ ని.లో)... మొరాకో తరఫున అష్రాఫ్ డారి (9వ ని.లో) ఒక్కో గోల్ సాధించారు. క్రొయేషియా జట్టుకు 2 కోట్ల 70 లక్షల డాలర్లు (రూ. 223 కోట్లు)... మొరాకో జట్టుకు 2 కోట్ల 50 లక్షల డాలర్లు (రూ. 206 కోట్లు) ప్రైజ్‌మనీగా లభించాయి. ప్రపంచకప్ టోర్నీలో టాప్-3లో నిలువడం క్రొయేషియాకిది మూడోసారి కావడం విశేషం. 1998లోనూ మూడో స్థానంలో నిలిచిన క్రొయేషియా 2018లో రన్నరప్ ట్రోఫీతో సంతృప్తి పడింది.

మరో 4 వికెట్లు...



తొలి టెస్టులో భారత్ విజయం కాస్త ఆలస్యం... నాలుగో రోజే ప్రత్యర్థి ఆట ముగిద్దామనుకున్న టీమిండియా మరో 4 వికెట్ల దూరంలో ఆగిపోయింది. తొలి ఇన్నింగ్స్‌తో పోలిస్తే ఈసారి కాస్త పోరాటపటిమ కనబర్చిన బంగ్లాదేశ్ శనివారం ఆలౌట్ కాకుండా పట్టుదలగా నిలబడింది. ఆడిన తొలి టెస్టులోనే జాకీర్ హసన్ శతకం సాధించగా, మరో ఓపెనర్ నజ్ముల్ రాణించి జట్టును ఆదుకున్నారు. అయితే బౌలింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై చివరి రోజు మిగిలిన బంగ్లా బ్యాటర్లు నిలబడటం అంత సులువు కాదు కాబట్టి భారత్ గెలుపు లాంఛనమే కావచ్చు.

- తొలి టెస్టులో విజయానికి చేరువైన భారత్
- రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 272/6
- జాకీర్ హసన్ సెంచరీ


జాకీర్ హసన్

చట్టోగ్రామ్: బంగ్లాదేశ్‌పై టెస్టుల్లో తమ అజేయ రికార్డును నిలబెట్టుకునేందుకు భారత్ మరింత చేరువైంది. 513 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న బంగ్లా శనివారం ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 272 పరుగులు చేసింది. జాకీర్ హసన్ (224 బంతుల్లో 100; 13 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ సాధించగా, నజ్ముల్ హొస్సేన్ (156 బంతుల్లో 67; 7 ఫోర్లు) రాణించాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 124 పరుగులు జోడించడం విశేషం. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 3 వికెట్లు తీశాడు. క్రీజ్‌లో షకీబ్ అల్ హసన్ (69 బంతుల్లో 40 బ్యాటింగ్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), మెహదీ హసన్ (9 బ్యాటింగ్) ఉండగా బంగ్లా గెలుపు కోసం మరో 241 పరుగులు చేయాల్సి ఉంది.

భారీ భాగస్వామ్యం...

ఓవర్‌నైట్ స్కోరు 42/0తో ఆట కొనసాగించిన బంగ్లాదేశ్ తొలి సెషన్‌లో అదే జోరు కొనసాగించింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై ఓపెనర్లు నజ్ముల్, జాకీర్ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కోవడంతో పార్ట్‌నర్‌షిప్ వంద పరుగులు దాటింది. ఈ క్రమంలో 108 బంతుల్లో ముందుగా నజ్ముల్, ఆ తర్వాత 101 బంతుల్లో జాకీర్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నారు. టెస్టుల్లో భారత్‌పై బంగ్లా ఓపెనర్లు శతక భాగస్వామ్యం నమోదు చేయడం కూడా ఇదే తొలిసారి. లంచ్ వరకు మన బౌలర్లు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. ఎట్టకేలకు విరామం తర్వాత ఈ భాగస్వామ్యాన్ని ఉమేశ్ విడదీశాడు. నజ్ముల్ ఆడిన షాట్‌కు బంతి స్లిప్‌లో కోహ్లి చేతుల్లోకి వెళ్లగా, అతడు అందుకోలేకపోయాడు. అయితే పక్కనే అప్రమత్తంగా ఉన్న పంత్ ఎడమ చేత్తో క్యాచ్ పట్టేశాడు. యాసిర్ అలీ (5) విఫలం కాగా, లిటన్ దాస్ (19) కూడా ప్రభావం చూపలేకపోయాడు. మరోవైపు జాకీర్ మాత్రం పట్టుదలగా ఆడాడు. కొన్ని చక్కటి షాట్లతో అతను ఇన్నింగ్స్‌ను నడిపించాడు. మూడు వికెట్లతో రెండో సెషన్‌ను భారత్ ముగించింది. టీ బ్రేక్ తర్వాత కుల్దీప్ ఓవర్లో భారీ సిక్స్ బాదిన జాకీర్, అక్షర్ బౌలింగ్‌లో ఫోర్‌తో 219 బంతుల్లో కెరీర్‌లో తొలి సెంచరీని అందుకున్నాడు. అయితే అదే స్కోరు వద్ద అశ్విన్ బౌలింగ్‌లో అతను వెనుదిరిగాడు. ఒక పరుగు వద్ద అక్షర్ బౌలింగ్‌లో షకీబ్ ఎల్బీ కోసం అప్పీల్ చేసిన భారత్‌కు రివ్యూలో ప్రతికూల ఫలితం రాగా, తర్వాతి రెండు బంతుల్లో షకీబ్ 4, 6 బాదాడు. అయితే అక్షర్ బౌలింగ్‌తోనే భారత్ మళ్లీ పైచేయి సాధించింది. ఒకే ఓవర్లో అతను ముష్ఫికర్ (23), నూరుల్ (3)లను అవుట్ చేసి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. అనంతరం 14 ఓవర్లపాటు మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన షకీబ్, మెహదీ 34 పరుగులు జత చేశారు. నాలుగో రోజు మొత్తం 90 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్ 6 వికెట్లు కోల్పోయి 230 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 404; బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్: 150; భారత్ రెండో ఇన్నింగ్స్: 258/2 డిక్లేర్డ్; బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్: నజ్ముల్ (సి) పంత్ (బి) ఉమేశ్ 67; జాకీర్ (సి) కోహ్లి (బి) అశ్విన్ 100; యాసిర్ (బి) అక్షర్ 5; లిటన్ దాస్ (సి) ఉమేశ్ (బి) కుల్దీప్ 19; ముష్ఫికర్ (బి) అక్షర్ 23; షకీబ్ (బ్యాటింగ్) 40; నూరుల్ (స్టంప్డ్) పంత్ (బి) అక్షర్ 3; మెహదీ హసన్ (బ్యాటింగ్) 9; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (102 ఓవర్లలో 6 వికెట్లకు) 272. వికెట్ల పతనం:** 1-124, 2-131, 3-173, 4-208, 5-234, 6-238. **బౌలింగ్:** సిరాజ్ 15-3-46-0, ఉమేశ్ 15-3-27-1, అశ్విన్ 27-3-75-1, అక్షర్ 27-10-50-3, కుల్దీప్ 18-2-69-1.

మెస్సీ X ఫ్రాన్స్

నాలుగు వారాలుగా విశ్వవ్యాప్తంగా ఉర్రూతలూగించిన ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఆఖరి ఘట్టానికి చేరుకుంది. వరుసగా రెండోసారి టైటిల్ సాధించి మేటి బ్రెజిల్, ఇటలీ జట్ల సరసన చరిత్ర పుటల్లో నిలవాలని ఫ్రాన్స్... 36 ఏళ్లుగా ఊరిస్తున్న ప్రపంచ కప్‌ను అర్జెంటీనాకు అందించడంతోపాటు తన అంతర్జాతీయ కెరీర్‌కూ ఘనంగా వీడ్కోలు పలకాలనే లక్ష్యంగా మెస్సీ... ఈ నేపథ్యంలో నేడు దోహాలోని లుసైల్ స్టేడియంలో సాకర్ అంతిమ సమరం జరగనుంది. ఈ మెగా ఈవెంట్ ప్రారంభానికి ముందు ఎన్నో వివాదాలు చోటు చేసుకున్నా.. 'కిక్' మొదలుకాగానే అన్నీ తెర వెనక్కి వెళ్లిపోయాయి. అందరి దృష్టి ఆటపైనే నిలిచింది. ఆఖరికి రెండు మేటి జట్ల హోరాహోరీ పోరుతో ప్రపంచకప్ దిగ్విజయంగా ముగియడం ఖాయమైంది.

నేడే ప్రపంచకప్ ఫుట్‌బాల్ ఫైనల్

అందరి కళ్లు అర్జెంటీనా కెప్టెన్‌పైనే

మెస్సీని నిలువరించడంపైనే ఫ్రాన్స్ దృష్టి

పటిష్టంగా డిఫెండింగ్ చాంప్

రాత్రి గం. 8:30 నుంచి స్పోర్ట్స్ 18 చానెల్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం



దోహా: ఎనిమిదేళ్ల క్రితం ప్రపంచకప్ అందినట్టే అంది చేజారిన క్షణం ఇప్పటికీ అర్జెంటీనా కెప్టెన్ లయనెల్ మెస్సీకి గుర్తుండే ఉంటుంది. ఎనిమిదేళ్ల తర్వాత ప్రపంచకప్‌ను ముద్దాడే అవకాశం మళ్లీ మెస్సీ ముంగిట వచ్చింది. ఈరోజు జరిగే ప్రపంచకప్ ఫైనల్ తన అంతర్జాతీయ కెరీర్‌లో అర్జెంటీనా తరఫున చివరి మ్యాచ్ కాబోతుందని ఇప్పటికే ప్రకటించిన 35 ఏళ్ల మెస్సీ ఈ తుది సమరాన్ని చిరస్మరణీయం చేసుకోవాలని పట్టుదలతో ఉన్నాడు. పేరుకు అర్జెంటీనా–ఫ్రాన్స్ జట్ల మధ్య సాకర్ ప్రపంచకప్ ఫైనల్ అంటున్నా... దీనిని మెస్సీ, ఫ్రాన్స్ మధ్య పోరుగానే అభివర్ణించాల్సి ఉంటుంది. తటస్థ అభిమానులందరూ అర్జెంటీనా గెలిచి మెస్సీ తన కెరీర్‌ను ఘనంగా ముగించాలని కోరుకుంటున్నా... అత్యంత పటిష్టంగా ఉన్న ఫ్రాన్స్ మెస్సీ కల కలగానే మిగిలిపోవాలనే లక్ష్యంతో పోరాటం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

అంతా తానై...

టైటిల్ ఫేవరెట్స్‌లో ఒకటిగా ఖతర్‌కు వచ్చిన అర్జెంటీనాకు తొలి మ్యాచ్‌లో సౌదీ అరేబియా చేతిలో అనూహ్య ఓటమి ఎదురైంది. దాంతో మెస్సీపైనే కాకుండా అర్జెంటీనా జట్టు సత్తాపై అందరికీ సందేహం కలిగింది. అయితే కెప్టెన్‌గా మెస్సీ రెండో మ్యాచ్ నుంచి అంతా తానై జట్టును ముందుండి నడిపించాడు. మెరుపు కదలికలతో ప్రత్యర్థి డిఫెండర్లను బోల్తా కొట్టిస్తూ ఐదు గోల్స్ చేయడంతోపాటు సహచరులు గోల్స్ చేయడానికి తోడ్పడ్డాడు. ముఖ్యంగా క్రొయేషియాతో జరిగిన సెమీఫైనల్లో మెస్సీ విశ్వరూపం ప్రదర్శించాడు. ఆ మ్యాచ్‌లో మెస్సీ మ్యాజిక్‌తోనే అర్జెంటీనా మూడో గోల్ చేయగలిగింది. క్రొయేషియా డిఫెండర్ గ్వార్డియోల్ ఎంత వెంటపడ్డా మెస్సీ తన పాదరసంలాంటి కదలికలతో అతడిని తప్పిస్తూ సహచరుడు అల్వారెజ్‌కు అందించిన పాస్, క్షణాల్లో నమోదైన గోల్‌ను ఎప్పటికీ మర్చిపోలేము. అయితే ఫ్రాన్స్‌తో జరిగే ఫైనల్‌ను అర్జెంటీనా కెప్టెన్ మెస్సీతోపాటు అతడి సహచరులు తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఆడినా తమ నుంచి ట్రోఫీ మరోసారి చేజారిపోతుందని అర్జెంటీనాకు తెలుసు. మెస్సీతోపాటు ఈ టోర్నీలో నాలుగు గోల్స్ చేసిన అల్వారెజ్, ఎంజెల్ డి మారియా, రోడ్రిగో డి పాల్, ఎంజో ఫెర్నాండెజ్, గోల్‌కీపర్ మార్టినెజ్ రాణించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అర్జెంటీనా ఆద్యంతం పకడ్బందీగా ఆడి ట్రోఫీని అందుకుంటుందా లేక ఆఖరి మెట్టుపై తడబడి నాలుగోసారి ట్రోఫీని చేజార్చుకుంటుందో మరి కొన్ని గంటల్లో తేలిపోతుంది.

ఎంబాపె ఒక్కడే కాదు...

అర్జెంటీనా విజయావకాశాలు మెస్సీ ఆటపై ఆధారపడి ఉండగా... ఫ్రాన్స్ మాత్రం ఒకరిద్దరిపై ఆధారపడకుండా సమష్టి ఆటతో ఫైనల్‌కు చేరుకుంది. 23 ఏళ్ల కిలియాన్ ఎంబాపె ఐదు గోల్స్‌తో అదరగొట్టగా... 36 ఏళ్ల ఒలివియర్ జిరూడ్ నాలుగు గోల్స్‌తో మెరిపించాడు. థియో హెర్నాండెజ్, చువమెని, రాన్‌డల్, రాబియోట్ ఒక్కో గోల్ చేయగా... గ్రీజ్‌మన్ గోల్స్ చేయకున్నా సహచరులు గోల్స్ చేయడానికి తోడ్పడ్డాడు. గోల్‌కీపర్, కెప్టెన్ హ్యుగో లోరిస్ ఏకంగా 53 సార్లు గోల్స్ కాకుండా అడ్డుగోడలా నిలబడ్డాడు. 1998లో తొలిసారి విశ్వవిజేతగా నిలిచిన ఫ్రాన్స్ జట్టులో సభ్యుడిగా ఉన్న దీదీర్ డెషాంప్స్... కోచ్‌గా మారి 2018లో ఫ్రాన్స్‌కు రెండోసారి ప్రపంచ కప్‌ను అందించాడు. ఈ నేపథ్యంలో అత్యంత పటిష్టంగా కనిపిస్తున్న ఫ్రాన్స్ జట్టుకు మరోసారి గెలవాలంటే ఎలా ఆడాలో తెలుసు కాబట్టి నేటి ఆఖరి సమరం రంజుగా సాగుతుందని కచ్చితంగా చెప్పవచ్చు.

అర్జెంటీనా	ఫైనల్ చేరాయిలా...	ఫ్రాన్స్
సౌదీ అరేబియా చేతిలో 1-2తో ఓటమి మెక్సికోపై 2-0తో గెలుపు పోలాండ్‌పై 2-0తో గెలుపు	గ్రూప్ దశ	ఆస్ట్రేలియాపై 4-1తో విజయం డెన్మార్క్‌పై 2-1తో విజయం ట్యునీసియా చేతిలో 0-1తో ఓటమి
ఆస్ట్రేలియాపై 2-1తో గెలుపు	ప్రిక్వార్టర్ ఫైనల్	పోలాండ్‌పై 3-1తో విజయం
'షూటౌట్'లో నెదర్లాండ్స్‌పై 4-3తో గెలుపు	క్వార్టర్ ఫైనల్	ఇంగ్లండ్‌పై 2-1తో విజయం
క్రొయేషియాపై 3-0తో గెలుపు	సెమీఫైనల్	మొరాకోపై 2-0తో విజయం

6 అర్జెంటీనాకిది ఆరో ప్రపంచకప్ ఫైనల్. 1978, 1986లలో విజేతగా నిలిచిన అర్జెంటీనా 1930, 1990, 2014లలో రన్నరప్‌గా నిలిచింది. నేటి ఫైనల్లో అర్జెంటీనా ఓడిపోతే అత్యధిక సార్లు ఫైనల్లో ఓడిపోయిన జట్టుగా జర్మనీ (4 సార్లు) పేరిట ఉన్న రికార్డును సమం చేస్తుంది.

4 ఫ్రాన్స్ జట్టుకిది నాలుగో ప్రపంచకప్ ఫైనల్. 1998, 2018లలో టైటిల్ నెగ్గిన ఫ్రాన్స్ 2006లో రన్నరప్‌గా నిలిచింది.

3 నేటి ఫైనల్లో ఫ్రాన్స్ గెలిస్తే ఇటలీ (1930, 1934), బ్రెజిల్ (1958, 1962) జట్ల తర్వాత వరుసగా రెండుసార్లు ప్రపంచకప్ గెలిచిన మూడో జట్టుగా చరిత్ర సృష్టిస్తుంది.

4 ప్రపంచకప్ చరిత్రలో ఫ్రాన్స్, అర్జెంటీనా జట్ల మధ్య జరగనున్న నాలుగో మ్యాచ్ ఇది. 1930లో అర్జెంటీనా 1-0తో... 1978లో అర్జెంటీనా 2-1తో ఫ్రాన్స్‌పై గెలిచింది. 2018 ప్రిక్వార్టర్ ఫైనల్లో ఫ్రాన్స్ 4-3తో అర్జెంటీనాను ఓడించింది.

10 దక్షిణ అమెరికా జట్లతో జరిగిన గత 10 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఫ్రాన్స్ ఓడిపోలేదు. ఆరు మ్యాచ్‌ల్లో గెలిచి, నాలుగు మ్యాచ్‌లను 'డ్రా' చేసుకుంది. చివరిసారి దక్షిణ అమెరికా జట్టు చేతిలో ఫ్రాన్స్ ఓడిపోవడం 1978లో (అర్జెంటీనా చేతిలో 1-2తో) జరిగింది.

11 దక్షిణ అమెరికా, యూరోప్ ఖండాలకు చెందిన దేశాల మధ్య జరగనున్న 11వ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇది. ఏడుసార్లు దక్షిణ అమెరికా జట్లకు టైటిల్ లభించగా... మూడుసార్లు యూరోప్ జట్ల ఖాతాలో టైటిల్ చేరింది.

నేషన్స్ కప్ మహిళల హాకీ టోర్నీ విజేత భారత్



వాలెన్సియా: తొలిసారి నిర్వహించిన నేషన్స్ కప్ అంతర్జాతీయ మహిళల హాకీ టోర్నీలో భారత జట్టు విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో సవితా పూనియా నాయకత్వంలోని టీమిండియా 1–0 గోల్ తేడాతో ఆతిథ్య స్పెయిన్ జట్టును ఓడించింది. ఆరో నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గుర్జీత్ కౌర్ గోల్‌గా మలిచింది. ఈ విజయంతో భారత్ 2023–2024 ప్రొ లీగ్‌కు నేరుగా అర్హత సాధించింది. టైటిల్ నెగ్గిన భారత జట్టు సభ్యులకు రూ. 2 లక్షల చొప్పున హాకీ ఇండియా నగదు పురస్కారం ప్రకటించింది.

జైపూర్ పింక్ పాంథర్స్‌కు ప్రొ కబడ్డీ టైటిల్

ముంబై: ఎనిమిదేళ్ల విరామం తర్వాత ప్రొ కబడ్డీ లీగ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ జట్టు విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో జైపూర్ 33–29తో పుణేరి పల్టన్ జట్టును ఓడించింది. జైపూర్ జట్టు తరఫున సునీల్, అర్జున్, అజిత్ ఆరు పాయింట్ల చొప్పున స్కోరు చేశారు. పుణేరి జట్టు తరఫున ఆకాశ్, అభినేష్, నబీబక్ష్ నాలుగు పాయింట్ల చొప్పున సాధించారు. బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ యజమానిగా ఉన్న జైపూర్ 2014లో ప్రొ కబడ్డీ లీగ్ సీజన్–1లో టైటిల్ సాధించింది.

భారత్ 'హ్యాట్రిక్'

వరుసగా మూడోసారి అంధుల టి20 ప్రపంచకప్ టైటిల్ సొంతం



బెంగళూరు: సొంతగడ్డపై జరిగిన అంధుల టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు చాంపియన్‌గా నిలిచింది. చిన్నస్వామి స్టేడియంలో శనివారం జరిగిన ఫైనల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అజయ్ కుమార్ రెడ్డి సారథ్యంలోని భారత జట్టు 120 పరుగుల ఆధిక్యంతో బంగ్లాదేశ్‌పై గెలిచింది. ఇప్పటివరకు ఈ మెగా ఈవెంట్ మూడుసార్లు (2012, 2017, 2022) జరగ్గా మూడుసార్లూ భారతే గెల్చుకోవడం విశేషం. బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్లో మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 277 పరుగులు చేసింది. సునీల్ రమేశ్ (63 బంతుల్లో 136 నాటౌట్; 24 ఫోర్లు, 1 సిక్స్), అజయ్ కుమార్ రెడ్డి (50 బంతుల్లో 100 నాటౌట్; 18 ఫోర్లు) అజేయ సెంచరీలు సాధించారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 248 పరుగుల భాగస్వామ్యం జోడించారు. అనంతరం 278 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 157 పరుగులే చేసి ఓడిపోయింది. అజయ్‌కు ఒక వికెట్ లభించింది. దాంతో ఈ టోర్నీని భారత్ అజేయంగా ముగించింది. 'బి3' విభాగంలో సునీల్ రమేశ్... 'బి2' విభాగంలో అజయ్ కుమార్ రెడ్డి 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డులు గెల్చుకున్నారు. విజేత టీమిండియాకు రూ. 3 లక్షలు... రన్నరప్ బంగ్లాదేశ్‌కు రూ. లక్షా 50 వేలు నగదు పురస్కారం లభించింది.

సిరీస్ చేజారింది

ముంబై: భారత మహిళల జట్టుతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను ఆస్ట్రేలియా జట్టు మరో మ్యాచ్ మిగిలిన ఉండగానే సొంతం చేసుకుంది. శనివారం జరిగిన నాలుగో మ్యాచ్‌లో ఆసీస్ 7 పరుగులతో భారత్‌ను ఓడించింది. ముందుగా ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేయగా, భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 181 పరుగులకే పరిమితమైంది. దాంతో 3–1తో ఆస్ట్రేలియా సిరీస్ గెలుచుకోగా, చివరి టి20 మంగళవారం జరుగుతుంది. ఎలైస్ పెర్రీ (42 బంతుల్లో 72 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడైన బ్యాటింగ్‌తో జట్టు భారీ స్కోరులో కీలక పాత్ర పోషించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' యాష్లీ గార్డ్‌నర్ (27 బంతుల్లో 42; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించింది. ఛేదనలో భారత్‌కు సరైన ఆరంభం లభించలేదు. స్మృతి (16), షఫాలీ (20), జెమీమా (8) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. హర్మన్‌ప్రీత్ (30 బంతుల్లో 46; 6 ఫోర్లు, 1 సిక్స్), దేవిక (26 బంతుల్లో 32; 3 ఫోర్లు), రిచా ఘోష్ (19 బంతుల్లో 40 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) శాయశక్తులా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు.

ఒకే రోజు 15 వికెట్లు

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టెస్టు ఆసక్తికరంగా మొదలైంది. బౌలర్లకు పూర్తిగా అనుకూలించిన 'గాబా' బౌన్సీ పిచ్‌పై తొలి రోజే 15 వికెట్లు నేలకూలాయి. ముందుగా దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకే ఆలౌటైంది. వెరీన్ (64), బవుమా (38) మినహా అంతా విఫలమయ్యారు. స్టార్క్, లయన్ చెరో 3 వికెట్లు తీయగా... బోలండ్, కమిన్స్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఆస్ట్రేలియా ఆట ముగిసే సమయానికి 5 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. హెడ్ (78 బ్యాటింగ్; 13 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీ సాధించాడు.

పాకిస్తాన్ 304 ఆలౌట్

కరాచీ: ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 79 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. బాబర్ ఆజమ్ (78; 9 ఫోర్లు), ఆగా సల్మాన్ (56; 6 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో లీచ్ 4, రేహన్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఇంగ్లండ్ ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ కోల్పోయి 7 పరుగులు చేసింది.

సినిమా

నువ్వు శ్రీదేవి.. నేను చిరంజీవి...


● చిరంజీవి, శ్రుతీహాసన్

చిరంజీవి టైటిల్ రోల్‌లో, హీరో రవితేజ ఓ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. ఇందులో శ్రుతీహాసన్ హీరోయిన్. కేఎస్ రవీంద్ర (కొల్లి బాబీ) దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా జనవరి 13న రిలీజ్ కానుంది. ఈ సినిమాలోని 'నువ్వు శ్రీదేవి... నేను చిరంజీవి' అనే పాట లిరికల్ వీడియోను ఈ నెల 19న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించి, కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరకర్త.

పాత రవితేజగారిని చూస్తారు


● త్రినాథరావు నక్కిన

''**ర**వితేజగారు ఎనర్జిటిక్ హీరో. నా దర్శకత్వంలో వచ్చిన 'నేను లోకల్', 'సినిమా చూపిస్త మావ', 'హలో గురు ప్రేమకోసమే', 'మేం వయసుకు వచ్చాం' సినిమాలూ ఎనర్జిటిక్‌గా ఉంటాయి. రవితేజగారి ఎనర్జీ, నా సినిమాల్లో ఉండే ఎనర్జీ... ఈ రెండూ కలిస్తే ఎలా ఉంటుందనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో వచ్చింది. ఈ సినిమాకు 'డబుల్ ఇంపాక్ట్' అనే క్యాప్షన్ పెట్టడానికి ఓ కారణం ఇదే'' అన్నారు దర్శకుడు త్రినాథరావు నక్కిన. రవితేజ ద్విపాత్రాభినయం చేసిన తాజా సినిమా 'ధమాకా: డబుల్ ఇంపాక్ట్'. ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటించారు. బెజవాడ ప్రసన్నకుమార్ కథ అందించిన ఈ సినిమాను టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 23న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ– ''నాకు ఇష్టమైన హీరోల్లో ఒకరైన రవితేజగారితో సినిమా చేయాలనే కల 'ధమాకా'తో నెరవేరింది. ఆయనతో సినిమా చేసే చాన్స్ రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. రవితేజగారితో సినిమా అంటే ప్రయోగాలు చేయాలనుకోను. ఈ విషయమే రవితేజగారికీ చెప్పాను. పాత రవితేజను ప్రేక్షకులు ఎక్కడో మిస్ అయ్యారు. మళ్లీ ఆ రవితేజను ఈ సినిమాలో చూస్తారు. ఇందులో స్వామిగా, ఆనంద్ చక్రవర్తిగా ఆయన రెండు పాత్రలు చేశారు. అయితే హీరోయిన్ ఒక్కరే. ఈ ఇద్దరిలో హీరోయిన్ ఫైనల్‌గా ఎవర్ని ఇష్టపడుతుందనేది సిల్వర్ స్క్రీన్ పైనే చూడాలి. శ్రీ లీల ఎనర్జిటిక్ అండ్ ట్యాలెంటెడ్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు.. మంచి డ్యాన్సర్ కూడా. ఈ సినిమాకు సొంతంగా డబ్బింగ్ చెప్పింది. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడతో నాకు 'సినిమా చూపిస్త మావ' నుంచే జర్నీ ఉంది. 'ధమాకా'కి మంచి ఇచ్చారు. త్వరలో ఆయన మంచి దర్శకుడు కాబోతున్నారు. భీమ్స్ అందించిన పాటలతో 'ధమాకా' మ్యూజికల్ బ్లాక్ బస్టర్ అయ్యింది. విశ్వప్రసాద్, వివేక్‌గార్లు కంఫర్టబుల్ నిర్మాతలు. నా నెక్ట్స్ మూవీస్‌ని మైత్రీ మూవీ మేకర్స్, 'దిల్' రాజు, కృష్ణగార్ల సంస్థల్లో చేయాల్సి ఉంది'' అన్నారు.

అందుకే మా చిత్రానికి ఇంటర్వెల్ ఉండదు


● అశ్విన్ శరవణన్

''ప్రేక్షకులు చూపు తిప్పుకోకుండా చూసే సినిమాలు తెరకెక్కించడానికి ఇష్టపడతాను. గతంలో నేను చేసిన సినిమాలు అలాంటివే. ఇప్పుడు చేసిన 'కనెక్ట్' కూడా ఆ తరహా చిత్రమే'' అన్నారు దర్శకుడు అశ్విన్ శరవణన్. నయనతార కథానాయికగా 'మయూరి', తాప్సీ లీడ్ రోల్‌లో 'గేమ్ ఓవర్' వంటి చిత్రాలను తెరకెక్కించారు అశ్విన్ శరవణన్. మళ్లీ నయనతార కథానాయికగా ఆయన దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'కనెక్ట్'. ఈ నెల 22న యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా అశ్విన్ శరవణన్ మాట్లాడుతూ – ''హారర్ థ్రిల్లర్ సబ్జెక్ట్‌తో 'కనెక్ట్' చిత్రాన్ని రూపొందించాను. లాక్‌డౌన్‌లో పనుల మీద వేరే ప్రాంతానికి వెళ్లినవాళ్లు కుటుంబానికి దూరంగా అక్కడే స్టక్ అయ్యారు. అలా ఓ తల్లీకూతురు ఒక ఇంట్లో ఉండిపోతారు. అయితే కొన్ని రోజులకు కూతురు ప్రేతాత్మ ఆవహించినట్లు ప్రవర్తిస్తుంటుంది. అప్పుడు కూతుర్ని కాపాడుకోవడానికి ఆ తల్లి ఏం చేసింది? అనేది కథ. మామూలుగా హాలీవుడ్ చిత్రాలకు ఇంటర్వెల్ ఉండదు. కథ ఒక ఫ్లోలో వెళుతున్నప్పుడు విరామం ఇస్తే ప్రేక్షకులు డైవర్ట్ అవుతారని పెట్టరు. మా 'కనెక్ట్'కి కూడా ఉండదు. ఈ సినిమా నిడివి గంటన్నర మాత్రమే. అదే మూడు గంటల సినిమా అయితే ఇంటర్వెల్ ఇవ్వాల్సి వచ్చేది. ఇక నయనతార మంచి నటి. ఆమె ఈ కథ విని అంతర్జాతీయ స్థాయి సినిమాగా నిర్మిస్తే బాగుంటుందనుకున్నారు. అందుకే తన భర్త విఘ్నేష్‌తో కలిసి నిర్మించారామె'' అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కమ్మ/38yrs/MBA/మంచి ఉద్యోగము అస్తి కలదు. చదువు, అస్తి, కులము పట్టింపులేని వరునికి 2వ మ్యారేజ్ వధువు కావలెను. Ph: 8978609410 [HA-14596]

క్రిస్టియన్ మాల/కట్నప్రసక్తిలేదు/B.Tech/ Govt. Asst. Exq. ఇంజినీర్/R&B Dept/ 80,000/- pm/ 5'9" ఎత్తు/ 27 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13125]

కాపు/B.Tech/ Govt. A.E/ ఇరిగేషన్ Dept./ 82,000/- pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడుకి వధువు కావలెను. Ph: 8886512010 [HA-13125]

2వ పెళ్లి/కుల పట్టింపులేదు/39yr/Govt. ఎంప్లాయ్/ 2,50,000/- (pm)/ బాగా స్థిరపడిన వరుడికి అందమైన వధువు కావలెను. (పిల్లలు ఉన్న Ok). సంప్రదించండి: 9959815362 [H-792671]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్/80,000/- pm/ 5'10" ఎత్తు/ 38 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13127]

SC మాల/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్/ 50,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13127]

SC మాల/M.Tech/ Govt. బ్యాంక్ ఎంప్లాయి/ 1 Lakh pm/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. Ph: 9515658310 [HA-13127]

యాదవ/B.Tech (సివిల్)/M.Tech, IIT/ Govt. AEE/ ఇరిగేషన్ Dept/ 65,000/-pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-13127]

SC మాల & క్రిస్టియన్/M.Tech, IT/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. Ph: 9676995093 [HA-13127]

వడ్డెర/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. మెకానికల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-13127]

రెడ్డి / డైవర్స్/40yrs/ బిజినెస్ వెల్‌సెటిల్డ్ వరుడికి రెడ్డి, కమ్మ, కాపు, వర్మ ఓన్లీ వధువు కావలెను. ఒక పాప / బాబు ఉన్న ఓకే. 9491875799 (నో బ్రోకర్స్) [NA-5161]

కాపు/27 / 5'10" / B.Tech / Software Engineer/17Lakh PA / Hyderabad వరుడికి వధువు కావలెను. 7673973520 [H-792557]

రెడ్డి/27/ 5'10"/ B.Tech/ Software Engineer/ 19 Lakhs PA/Hyderabad /50Crore Property వరుడికి వధువు కావలెను. 8374476729 [H-792557]

బిసి/కుల పట్టింపులేదు/ విడోయర్/ వయస్సు: 60 సం॥లు/ పెన్షనర్/ వరునకు OC/BC వధువు కావలెను. డైరెక్ట్ (నో బ్రోకర్స్). సంప్ర: 8309158580 [HA-13123]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Business/HYD/B.Tech/MBA /Very Hand Some Boy/1993/ 5'10"/ 200Acres/Hyd/BIG Value. * Cont : K.C. Reddy- Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee)/B.Tech/ MBA/ Royal Family/ 1994/ 5'10"/ 00 Cr. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee) MBBS/ 1994/5'9" / MD/ 50Cr. *1985/5'8 1/2"/MD/50Cr. *B.Tech/ Business/1979/5'9"/300Cr. * Cont : K.C. Reddy - Hyd. Ph: 9347807015/9849321309

Reddy/BE / BITS / Job / UK / Now in Hyd/ 1994/5'11"/1.5Cr Per Yr/10Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd-24L /Yr/100 Cr/Father-Burocrat. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBA/UK/Business-Hyd/ Handsome Boy/1994 /5'11" / 250Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy/1995/6 Feet/ 100Cr /3L/M/ Rental income/Hyd. * Cont: K.C. Reddy Ph: 9849321309/9347807015

Reddy/ Business/B.Tech/1990/6'/ 1000Cr/Handsome Boy.* Cont : K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD / 1995/5'10" /300Cr.* 1994/5'9"/ 50Cr. *1994/5'9"/ 75Cr. * USA Doct - 1989/5'9". *1992/5'11". * 1988/6'.* Cont:K.C. Reddy- Hyd. Ph:9849321309

Reddy/B.Tech/IIT/MS/USA/230K/ Rich Family/1994/5'7"/ *IIT/Job India/ 1992/5'9"/25L/yr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech/Most Beautiful/Rich. *LLM/1995/5'3"/150Cr.*MS/1996/5'9"/ 100 Cr. *BBA/1997/5'4"/100Cr. *1994/ 5'6"/ 100Cr. *1995/5'8"/100Cr * 9347807015

Reddy/B.Tech/MBBS/100Cr above. *1997/ 5'6"/300Cr. *1999 /5'4"/200Cr. *1995/5'5"/ 100Cr. *1995/5'7"/150Cr. *1994/5'3"/200Cr. *1988/5'3"/200Cr. K.C. Reddy-9849321309

Reddy/USA/Doctors / Citizen. *1992/ 5'7"/50Cr. *1992/5'4"/50Cr. *1992/ 5'5". *1992 / 5'4". *1991 / 5'5". *1981 / 5'1". * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K/100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBA/Most Beautiful/(Father Burocrat)/1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / 1994 / 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015 [D-4251]

2nd మ్యారేజ్/CNB/ 43y/ 5'6"/ MBA/ Business/ 1 Lakh per month/ 5 Cr. Property/ Hyd వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 9248011114 [HA-13123]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/37y/ MBBS, MD, Govt. డాక్టర్/ 2 లక్షలు pm/ V.Fair/ పిల్లలులేని వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 7396213324 [H-792672]

2వ పెళ్లి/కుల పట్టింపులేదు/59y/ M.Sc, M.Ed/ Govt. టీచర్ + 2 ఓన్ స్కూల్స్/ 5 లక్షలు pm, ఏ బాదరబందీలేని వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8519990447 [H-792672]

పద్మశాలి/30 సం॥/5'10"/ B.Tech/ MBA/MS in USA/SWE Job 7 L PM బాగా స్థిరపడిన వరుడికి తగిన వధువు కావలెను. 88970 91964 [HA-10725]

బెస్త అగ్నికుల క్షత్రియ/32 సం॥/ 5'10"/B.Tech/IIT/MS in USA/SWE Job 25 L P/A Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 6301621607 [HA-10725]

Late Marriage/ Brahmin/ Harithasa 6N/49y/5'4"/MCA/ SWE/ 2 Lakhs pm/ Required Any Brahmin, Graduate, Height 4'10" to 5'2". Cont: 9440734840 [H-787462]

Reddy Groom / 2వ పెళ్ళి/ 36/ 5'9"/ MBBS, MS * CNB Groom/ 34/5'10"/ MBBS, MS. Cont: Prabhakar Reddy- 9391198332 [HA-5369]

Reddy Gr / 27/5'9"/ B.Tech, MS / US/ 36 Cr *27/5'10"/ B.Tech, MS/ Australia/ 40 Cr. Cont: Prabhakar Reddy- 9391198332 [HA-5369]

Reddy Gr / 30/5'10"/ MBBS, MD *32/5'10"/ MBBS, MS/ US. Cont: Prabhakar Reddy- 9391198332 [HA-5369]

★★

BC/65+Y/Rtd.Govt.పెన్షనర్/Pm.50వేలు, వెల్ సెటిల్డ్ వారికి, కులప్రసక్తిలేని 50Y పైబడిన సాంప్రదాయ లైఫ్ పార్టనర్ (వధువు) కావలెను. కాంటాక్ట్ : 8886339797 [S-1182412]

డైరెక్ట్/40/5.5/M.com,B.Ed/Own Shop ఉన్న వరుడికి కుల, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. ఇల్లరికం అయిన OK. సెల్: 85199 34926 [L-775576]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MBBS, MD, DNBSS, 27, 6', PG Doctor, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 9", Analyst, 130 K, 8 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, PGDM, 29, 5' 8", Sr Analyst, 21 L P/A, Rich, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 7", Developer, 120 K, 8 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, MBA, 26, 5' 3", 190 K, H1, USA, Rich, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 2", Sr Consultant, 90,000 P/M, 7 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 7", Sr SWE, 190 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 26, 5' 5", Manager, 10 L P/A, 40 Crores, Hyd, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE IIIT, 29, 5' 8", SWE, 40 L P/A, Rich, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 27, 6' 1", Manager, 75 K, 35 Crores Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 30, 5' 9", Developer, 130 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MBBS, MD, 37, 5' 9", PG Doctor, 70 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 28, 5' 7" Sr SWE, 150 K, H1, 30 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Interior Designer, 30, 5'2", 5 Crores, Fair& Slim, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 7", Doctor, 2 Crores, Slim, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 29, 5' 2", SWE, 9 L P/A, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 98480118

LETTER

హిందూ మాదిగ / 30yrs / MBBS, MS (ఆర్థోపెడిక్) డాక్టర్ వరుడికి తగిన డాక్టర్ (MBBS/MS/MD) వధువు కావలెను. కాంటాక్ట్ డైరెక్ట్ : 9290833510. [NA-5160]

క్రిస్టియన్ మాల 38, 6ft, ప్రైవేట్ జాబ్ వరుడికి వధువు కావలెను. కట్నం పట్టింపులేదు. విడోయర్స్, డైవర్సీస్. నో బ్రోకర్స్. ఓన్లీ జెన్యూన్ పర్సన్స్ కాల్ డైరెక్ట్ సెల్ : 95509 13919 [Y-772717]

డైరెక్ట్, కమ్మ/39/5'7"/ 60,000/- నెలకు, 2 కోట్లు ఆస్తి, కాకినాడలో వ్యాపారం గల 1వ వరుడికి తగిన 1వ, 2వ వధువు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7993640784, 8978040784 [H-776381]

డైరెక్ట్, కాపు/31/5'9"/ B.Tech, MS, US, H1B. Work permit 8 Lakhs per month గల వరుడికి B.Tech చదివిన 1వ, 2వ వధువు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7993640784 [H-776381]

Reddy : 26 yrs / 5.10' / B.Tech. Anantapur / VSWS Govt. Employee. No siblings / Direct Contact : 9959600485. [A-752405]

వరుడు కావలెను



కమ్మ/కుల పట్టింపులేదు/ఫెయిర్/Govt. ఎంప్లాయ్/ 60 K (pm)/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & 3 సొంత ఇళ్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9492081545 [H-792671]

రెండవ పెళ్లి/డైవర్సీ/46y/ Medical, Health & Family Welfare Dept./ 2L pm/ సొంత విల్లా/ 30 ఎ॥ ల్యాండ్స్, కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9573275162 [H-787462]

రజక/ఏకైక కుమార్తె/B.Tech/ C. Govt. బ్యాంక్ క్యాషియర్/SBI/ 32,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9581317506 [HA-13125]

క్రిస్టియన్/డైవర్సీ/కులప్రసక్తిలేదు/B.Tech/ SWE/ 55,000/-pm/ 5'4" ఎత్తు/ 33 సం॥ల అందమైన పిల్లలులేని వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8374801504 [HA-13125]

వడ్డెర/B.Tech/ C. Govt. బ్యాంక్ క్లర్క్ & మేనేజర్/ SBI/ 38,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13125]

Reddy Bride/ 2వ పెళ్ళి/ 31/5'3"/ MBBS/ Govt. డాక్టర్ *31/5'3"/V. Fair/ B.Tech/ SWE/ 25 Cr. Cont: Prabhakar Reddy- 9391198332 [HA-5369]

ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను/56y/ విడో/5'4"/ బిజినెస్/ 1L pm/ సాంప్రదాయమైన కుటుంబం, పిల్లలులేరు. Ph: 9985093832 [H-776684]

కమ్మ/విడో/51y/5'5"/ V.Fair/ ఫ్యామిలీ పెన్షన్/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల మాగాణి, బిజినెస్‌లు/ 2.5 L Income గల ఏబాదరబందీలేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-776684]

బ్రాహ్మణ/విడో/60y/ డిగ్రీ/ రిటైర్డ్ టీచర్/Own House గల వెల్‌సెటిల్డ్ వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7995704687 [H-776684]

పద్మశాలి/54y/ విడో/10th Class/ ఫ్యామిలీ పెన్షనర్/ సొంత ఇల్లు/ 6 ఎకరాల పొలం గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9121433952 [H-776684]

రెడ్డి/విడో/58y/ తెల్లని ఛాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ మూడు వాటాల ఇల్లు గల సాంప్రదాయ వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9948402716 [H-776684]

2వ పెళ్లి/కుల పట్టింపులేదు/35yr/Govt. ఎంప్లాయ్/ 2,00,000/- (pm)/ బాగా స్థిరపడిన వధువుకి అందమైన వరుడు కావలెను. (పిల్లలు ఉన్న Ok). సంప్రదించండి: 9502046384 [H-792671]

SC మాదిగ/B.Tech/ C. Govt. బ్యాంక్ P.O/ SBI/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13127]

వడ్డెర/40 లక్షల ఆస్తి/B.Tech/C. Govt. Asst. మేనేజర్/ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్/ 50,000/-pm/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13127]

యాదవ/B.Sc/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept./ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-13127]

బ్రాహ్మణ/30/5'2"/B.Com *34/5'2"/ఇంటర్ *35/5'3"/B.Tech *36/5'4"/ఇంటర్ *38/5'3"/ఇంటర్ వధువులకు జాబ్/బిజినెస్/పురోహితం వరులు కావలెను. వాట్సప్: 7893005879 [HA-13127]

ఆర్యవైశ్య, రాజులు, కమ్మ, కాపు, నాయిబ్రాహ్మణులు, 10th to B.Tech. అమ్మాయిలకు ఏదైనా జాబ్ / బిజినెస్ వరులు A.P, T.S లో కావలెను. (ఇల్లరికం అయినా OK) సంప్ర॥ 9059492387. [A-752404]

పద్మశాలి, రెడ్డి, యాదవ, 1వ, 2వ పెళ్ళికి 25-55 సం॥ /10th to డిగ్రీ/ పిల్లలున్నా OK. ఏదైనా జాబ్ / బిజినెస్ వరులు కావలెను. ఇల్లరికం అయినా OK. Ph: 9059492387. [A-752406]

SC మాల : 33 Yrs / MBBS (M.D. Preventive Medicine) వధువుకు డాక్టర్ వరుడు కావలెను. నోబ్రోకర్స్. డైరెక్ట్‌గా సంప్ర : 94933 98816 [L-793125]

కుల పట్టింపు లేని/55/విడో/పెన్షనర్/కమర్షియల్ కాంప్లెక్స్‌పై 1 లక్ష ఆదాయం/ఆంధ్రా, తెలంగాణలలో భూములు కలిగిన వధువుకు ధన ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 7732008355 [H-792557]

No Caste Bar/1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph: 7794960803 [H-792557]

బ్రాహ్మణ/33Yrs/ 5'2"/ ఇంటర్/ 29Yrs/ 5'4"/ డిగ్రీ/అందమైన వధువులకు వరులు కావలెను/రిటైర్మెంట్/Pvt, Govt జాబ్ & పురోహితం అయినా OK. Ph: 91107 23130 [H-792557]

కుల ప్రసక్తిలేదు/ కాపు/ డైవర్సీ/ 45/ 5'6"/ సొంత బిజినెస్, కోట్ల ఆస్తి గల కాపు వధువుకి తగిన వరుడు కావలెను. వాట్సప్: 9030129988 [HA-13123]

CNB/ మాల/27/ 5'6"/ B.Tech/ 10L PA *మాదిగ/29/5'4"/MBA/ 50K *కమ్మ/26/ 5'7"/ B.Tech/ 12 Lakhs PA కోట్ల ఆస్తి గల అందమైన వధువులకు వరులు కావలెను. Ph: 9247217621 [HA-13123]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తిలేదు/A:30, Q: డిగ్రీ, బిజినెస్‌లు గల అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం Ok) సంప్ర: 9100717575 [HA-13123]

2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/30y/M.Tech/ C. Govt. ఆఫీసర్/ 2 లక్షలు pm/ పిల్లలులేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. Ph: 8519990447 [H-792672]

2వ పెళ్లి/ కుల పట్టింపులేదు/40y/MBBS, MD, గైనకాలజిస్ట్/ Govt. డాక్టర్/ 2 లక్షలు pm/ పిల్లలులేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. Ph: 7396213324 [H-792672]

CNB/కుల ప్రసక్తిలేదు/25y/ B.Tech/ SWE/ 50 వేలు pm/ V. Fair/ వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయినా Ok). Ph: 7729937291 [H-792672]

రెండవ పెళ్లి/విడో/49y/ ఒంగోలు/Govt. Job/ Own House (Rents)/ Well Settled/ పిల్లలులేని ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-787462]

కాపు/CNOB/II Match/43 సం॥ /5'4"/Govt. Job 12L P/A B.Sc Well Settled Family వధువుకు తగిన వరుడు కావలెను. 9966260233 [HA-10725]

పద్మశాలి/25 సం॥/5'4"/B.Tech/ MBA / Job / SWE / 15L P/A/Well Settled Family అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 8897091964 [HA-10725]

Wanted Bride Grome for P.G. Medico/ 27 Years/ 5'.4", Fair/ ONLY Daughter of A Special Chief Secretary. Preferably decent family Dalith / Tamil / Telugu Civil Servant/ P.G. Doctor or well Established Industrialist/ Business Man with IIT/IIM Background. 9701735718/9959225451. [T-361]

Reddy Bride/ 26/5'3"/ M.Com *26/5'6"/ B.Tech, MS/ H1 US/ 50 Cr *27/5'5"/ B.Tech, MS/ Australia. Cont: Prabhakar Reddy- 9391198332 [HA-5369]

★★

కుల పట్టింపు లేదు /55/ ఆంధ్ర Govt./ Own House/ Late Marriage/ ఏలాంటి బాదర బందీలేని వధువుకు వరుడు కావలెను. సంప్ర: 8309675570. [T-1720]

వేదికలు



మనిషి జీవితం శాశ్వతం కాదని ఉన్నంత కాలం సంతోషంగా ఉండాలనుకుంటున్నారా మీ జీవిత భాగస్వామి కోసం వెంటనే సంప్ర: 1వ/2వ/లేటు/విడో/ Govt/ఎంప్లాయ్/పెన్షనర్స్ వ: 35yr - 65yr. కులపట్టింపులేని వారికి Ph: 7286031653 [H-792671]

ఫ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులాల వారికి 1వ/2వ/లేటు తగిన సంబంధాలు చూడబడును. స్త్రీలకు ప్రత్యేకం. ధృవ మ్యారేజెస్. 9949395407 [H-776729]

వడ్డెర వధూవరుల వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ, తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-9564]

40 సంవత్సరాలుగా వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్, kaakateeya.com Ph: 9391999999, 9383999999. [HA-9559]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-776662]

ఫ్రీ రిజిస్ట్రేషన్. అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/ 1వ/2వ/లేట్/ AP/ TS 15 సం॥ Exp. Ph: 9100474440 [HA-28140]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155 / 9391265304. [H-792671]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. Ph: 9885144375 [H-787462]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13126]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13126]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13126]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13126]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13126]

15 రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, 94418 29644, 94920 33897, 94407 85888W [B-934]

అన్నపూర్ణ మ్యారేజెస్: అన్ని కులముల వారికి లక్ష సంబంధములు కుదిర్చిన సంస్థ మాది. మీ ఇంటిలో కూడ పెళ్ళి సంబరాలు జరుపుకోవాలంటే మమ్మల్ని సంప్రదించండి. సెల్: 81849 11555 [G-3750]

నూర్ బాషా ముస్లిమ్స్ (దూదేకుల): ఆంధ్ర, తెలంగాణ & దేశ విదేశాలలో జాబ్ చేయు SWE/ డాక్టర్/Govt./ Pvt., Banking జాబ్స్ చేయు 1వ, 2వ, డైవర్స్ వధూవరులకు సంబంధాలకై Ph: 9948820402 [H-787462]

CNOB II రెండో సంబంధము 25 సం॥ నుండి 65 సం॥ వరకు, SWE/ Pvt/ USA/ Govt.మెడికోస్/మొదలగు వారికి సంబంధములు చూడబడును. 9391646037 [HA-10725]

★★

బ్రాహ్మణ వధువు/25y/ 5'3"/ V.Fair/ B.Tech/ TCS/ Pay 6.5L వరుడు మరియు 33y/5'5"/V.Fair/ B.Tech/ SWE/ Pay 14.5 L వరునికి వధువు కావలెను. Ph: 8500747535 [H-776683]

సాయిలక్ష్మి మ్యారేజెస్: అన్ని కులముల వారికి డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్, రైల్వే జాబ్స్ చేస్తున్న 1st / 2nd & దేశ, విదేశీ సంబంధాలు ప్రత్యేక శ్రద్ధతో కుదర్చబడును. 7702394334 [G-782486]

మాల (క్రైస్తవ, హిందూ) వివాహ పరిచయ వేదిక 04-12-2022 సా. 5 గం.-8 గం. వరకు, విశాఖ పబ్లిక్ లైబ్రరీలో, B.V.R. కాలేజి ఎదురు, విశాఖపట్నంలో జరుగును. కళ్యాణమాల ✆ 9440545049. [B-1166471]

అధిపతి మ్యారేజ్ బ్యూరో: అన్ని కులాలకు సంబంధాలు కలవు. Dr, 28Y, 5'4", 50L ఆస్తి గల వధువుకు Dr, SWE, US, Govt. జాబ్ వరుడు కావలెను. Cast Nobar, ✆ 97043 78800 [B-764584]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1800/- for 4 Lines 485/- Extra Line	Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana : 1100/- for 4 Lines (Incl. Hyd) 300/- Extra Line	* Color 25% Extra

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లి గూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	:99516 02861

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225453

పిచ్చిరాతలు మానండి

- 'ఈనాడు' కథనాలపై వలంటీర్ల నిరసన



అన్నమయ్య జిల్లా కలకడ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వలంటీర్లు

కలకడ: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను గడపగడపకూ చేరుస్తున్న తమను వేగులుగా చిత్రీకరించడం సిగ్గుచేటని, తక్షణమే ఇటువంటి పిచ్చిరాతలు మానుకోవాలని పలువురు వలంటీర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఈనాడు'లో వచ్చిన అసత్య కథనాలను ఖండిస్తూ అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని వలంటీర్లు శనివారం నిరసన తెలిపారు. కలకడ ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని అన్ని గ్రామాల వలంటీర్లు ప్లకార్డులు పట్టుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. 'రామోజీరావ్ డౌన్ డౌన్.. ఈనాడులో తప్పుడు రాతలు మానుకోవాలి...' అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అర్హులకు అన్ని పథకాలు అందేలా చూస్తున్న తమపై తప్పుడు రాతలు రాయడం దుర్మార్గమన్నారు. రాజకీయ కోణంలో వలంటీర్ వ్యవస్థపై ప్రజల్లో అపోహలు సృష్టించేలా కథనాలు ప్రచురించడం మంచిపద్ధతి కాదన్నారు. మరోసారి ఇటువంటి అసత్య కథనాలు ప్రచురిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.



అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా



పల్నాడు జిల్లా తిమ్మాపురంలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి విడదల రజిని

మన ప్రభుత్వం



కృష్ణా జిల్లా అవనిగడ్డలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



శ్రీకాకుళం జిల్లా హిర మండలంలో ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆకాశమే హద్దుగా ప్రతిభ చాటండి

- గిరిజన క్రీడాకారులకు కేంద్ర మంత్రి రేణుకా సింగ్ పిలుపు
- అట్టహాసంగా ప్రారంభమైన గిరిజన విద్యార్థుల జాతీయ క్రీడలు
- ఈ నెల 22 వరకు పోటీలు

సాక్షి, అమరావతి: కృష్ణానది ఒడ్డున, దుర్గా మాత ఒడిలో గిరిజన బాలల జాతీయ క్రీడోత్సవాలు జరగడం పెద్ద సంబరమని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ సహాయ మంత్రి రేణుకా సింగ్ సరుట చెప్పారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీలు ప్రకృతిలో భాగమని, ఆకాశమే హద్దుగా ఆటలాడి ప్రతిభ చాటాలని, ప్రఖ్యాత క్రీడాకారులుగా రాణించాలని చెప్పారు. ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యార్థుల మూడో జాతీయ క్రీడలు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రేణుకా సింగ్, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర క్రీడా జ్యోతిని వెలిగించి జాతీయ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నేటి కాలంలో ఏకలవ్యుడి వంటి శిష్యులు ఎంతో మంది ఉన్నారని, మరెందరో ద్రోణాచార్యులు కూడా ఉన్నారని అన్నారు. కేంద్రం దేశవ్యాప్తంగా 30 లక్షల మందికి ఉపకార వేతనాలిచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. కాగా అంతకుముందు కేంద్ర మంత్రి రేణుకా సింగ్ విజయవాడలో ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు.



గిరిజన బాలల క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మంత్రులు

మన రాష్ట్రంలో జరగడం గర్వకారణం

గిరిజన విద్యార్థుల జాతీయ క్రీడలు మన రాష్ట్రంలో జరగడం గర్వించే విషయమని పీడిక రాజన్న దొర అన్నారు. గిరిజనులంటే సీఎం వైఎస్ జగన్‌కు ఎంతో ప్రేమ అని చెప్పారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల ఏర్పాటే ఇందుకు నిదర్శనమన్నారు. గిరిజన బాలలను విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడానికి ఐదు జిల్లాల్లో స్పోర్ట్స్ స్కూల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆరు పథకాల ద్వారా గిరిజన విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. 1.26 లక్షల గిరిజన కుటుంబాలకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాల కింద 2,48,887 ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే వి.కళావతి, తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు జరిగే ఈ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాల నుంచి 4344 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.

ఏపీ గిరిజన బాలలతో 'ధింసా' నృత్యం

కాగా ఏపీకి చెందిన గిరిజన బాలలు ప్రదర్శించిన ధింసా, లంబాడీ నృత్యాలు, తెలంగాణ బాలల గుస్సాడీ నృత్యం అందరినీ అలరించాయి.

క్రీడాకారులకు సీఎం శుభాకాంక్షలు

దేశంలోని 22 రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజన క్రీడాకారులకు సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సీఎం పంపిన సందేశాన్ని డిప్యూటీ సీఎం రాజన్న దొర చదివి వినిపించారు. 'స్వచ్ఛమైన మనసుతో నిర్మలంగా జీవించే గిరిజనులంతా నా కుటుంబ సభ్యులు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఉన్నతికి, అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తోంది. నవరత్నాల ద్వారా వారి అభివృద్ధి కాంక్షిస్తోంది. క్రీడాకారులకు, కోచ్‌లకు, అధికారులకు, ఈఎంఆర్‌ఐ స్కూల్స్ సిబ్బందికి నా శుభాభినందనలు' అని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

సత్యసాయి జిల్లాలో క్షిపణుల తయారీ

సాక్షి, అమరావతి: దేశ రక్షణ రంగంలో అత్యంత కీలకమైన అధునాతన క్షిపణులు (మిస్సైల్స్) రాష్ట్రంలో ఉత్పత్తి కానున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) సత్యసాయి జిల్లా పాలసముద్రం వద్ద 914 ఎకరాల్లో వీటి తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. క్షిపణులతోపాటు రాడార్ టెస్ట్ బెడ్, ఇతర రక్షణ రంగ ఉత్పత్తులను కూడా ఇక్కడ తయారు చేయనుంది. ఈ యూనిట్‌కు రూ.384 కోట్లు కేటాయిస్తూ శనివారం మచిలీపట్నంలోని బీఈఎల్‌లో జరిగిన సంస్థ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం నిర్వాకంతో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని రకాల అనుమతులు మంజూరు చేయించింది. 2016లో ఉమ్మడి అనంతపురం జిల్లా పాలసముద్రం వద్ద కేటాయించిన భూమి కన్వర్షన్, పర్యావరణ అనుమతులు తేవడంతో అప్పటి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. దీంతో ఈ యూనిట్ నిలిచిపోయింది. వైఎస్ జగన్ సీఎం అయ్యాక దీనిపై దృష్టి సారించారు. త్వరితగతిన అనుమతులు వచ్చేలా చర్యలు చేపట్టారు. మరోపక్క యూనిట్ పనులు ప్రారంభించకపోతే భూ కేటాయింపులు రద్దు చేయడంతో పాటు, పెనాల్టీ విధిస్తామంటూ బీఈఎల్‌కు ఏపీఐఐసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీంతో బీఈఎల్ కొంత సమయం ఇవ్వాలని, పెనాల్టీలు రద్దు చేయాలని కోరింది. గతంలోకంటే పెద్ద యూనిట్ ఏర్పాటు చేసేలా కొత్తగా సమగ్ర ప్రాజెక్టు ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీన్ని పరిశీలించిన ఏపీఐఐసీ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేసింది. అనుమతులు రావడంతో బీఈఎల్ కూడా యూనిట్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టింది. నిధులు కూడా కేటాయించింది. రక్షణ రంగంలో అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై బీఈఎల్ అధికారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం బోర్డు సమావేశం అనంతరం బెంగళూరు బీఈఎల్ డైరెక్టర్లు భాను పి.శ్రీవాత్సవ, వినయ్ కుమార్ కత్యాల్, మనోజ్ జైన్, డాక్టర్ పార్థసారథి మంగళగిరిలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని కలిసి ప్రభుత్వం చొరవను అభినందించారు. ఏమాత్రం ఆలస్యం కాకుండా వెంటనే టెండర్లు పిలిచి త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు. 6 నెలలకు ఒకసారి సమావేశమై పనుల పురోగతిని సమీక్షిస్తామన్నారు.



ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డితో చర్చిస్తున్న బీఈఎల్ డైరెక్టర్లు

21 నుంచి విద్యార్థులకు ట్యాబ్‌లు

- సీఎం జగన్ చేతుల మీదుగా పంపిణీ

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చి దిద్దేందుకు వారికి ప్రభుత్వం నాణ్యమైన ట్యాబ్‌లను అత్యుత్తమ ఈ-కంటెంట్‌ను ప్రీలోడ్ చేయించి అందించనుంది. ఈ నెల 21న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ట్యాబ్‌ల పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ శనివారం ఉత్తర్వులిచ్చారు. పిల్లలను ప్రపంచ పౌరులుగా తీర్చి దిద్దేలా ప్రభుత్వం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ఉచితంగా సమకూరుస్తున్న సంగతి తెలిసిందే. పిల్లల్లోని అభ్యాస అంతరాలను పరిష్కరించడం, తరగతికి తగ్గ నిర్దిష్ట అభ్యాస ఫలితాలను అందించడమే లక్ష్యంగా వీటిని సమకూరుస్తోంది. బైజూస్ ప్రీమియం కంటెంట్‌ను ముందుగా లోడ్ చేసి ఈ ట్యాబ్‌లను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు అందిస్తారు. మొత్తం 5.18 లక్షల ట్యాబ్‌లను ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. తప్పనిసరిగా ఎస్డీ కార్డ్‌తో ఇన్‌స్టాల్ చేసి పిల్లలకు పంపిణీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా పంపిణీ

సీఎం వైఎస్ జగన్ ట్యాబ్‌ల పంపిణీని ప్రారంభించాక ఈ నెల 22వ తేదీ నుంచి 28 వరకు మండల ప్రధాన కార్యాలయాల్లో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల సమక్షంలో వీటిని విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు.



విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ

- 30 వేల మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో అవకాశం
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



సాక్షి ప్రతినిధి, విజయనగరం: అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా మన విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. తమకు 30 వేల మంది వరకు నర్సుల అవసరం ఉందని జర్మనీకి చెందిన ఒక సంస్థ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించిందని వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ సహాయంతో దాదాపు 89 వేల మందిని సాఫ్ట్‌వేర్ నిపుణులుగా తీర్చిదిద్దామన్నారు. 26 వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు సింగపూర్ కంపెనీతో ఒప్పందం కుదిరిందని తెలిపారు. జేఎన్‌టీయూ గురజాడ -విజయనగరం వర్సిటీలో రూ.11 కోట్లతో పరీక్ష కేంద్రం, మరో రూ.8 కోట్లతో సమావేశ మందిరం నిర్మాణానికి శనివారం మంత్రి బొత్స శంకుస్థాపన చేశారు. కురుపాంలో జేఎన్‌టీయూ గిరిజన ఇంజనీరింగ్ కళాశాల రానున్న విద్యా సంవత్సరం నాటికి సిద్ధమవుతుందని వెల్లడించారు.

మరో 66 స్పెషలిస్ట్ వైద్యుల నియామకం

సాక్షి, అమరావతి: ఏపీ వైద్య విధాన పరిషత్ (ఏపీ వీవీపీ) ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల భర్తీకి చేపడుతున్న వాక్-ఇన్ ఇంటర్వ్యూల్లో భాగంగా శుక్రవారం నాలుగు స్పెషాలిటీల్లో 84 పోస్టులను నోటిఫై చేశారు. ఇందులో 37 శాశ్వత, 29 కాంట్రాక్ట్ విధానంలో కలిపి 66 పోస్టులు భర్తీ అయ్యాయి. శుక్రవారం రాత్రికే 35 మందికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వగా.. మిగిలిన వారికి శనివారం జూమ్ కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇప్పటివరకూ వాక్-ఇన్ ఇంటర్వ్యూల్లో 109 వైద్య పోస్టులను భర్తీ చేసినట్టు అయింది. 250 స్పెషలిస్ట్ వైద్య పోస్టుల భర్తీకి ఈ నెల 14, 16, 19 తేదీల్లో వైద్య శాఖ వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

స్కూళ్లలో ఇకపై రెండు సెమిస్టర్ల విధానంలో పాఠ్య పుస్తకాలు

- 1 నుంచి 9 తరగతులకు వచ్చే ఏడాది నుంచి అమలు
- 2024 - 25లో 10వ తరగతికి అమలు
- 2 సెట్లుగా పాఠ్యపుస్తకాల ముద్రణ
- స్కూళ్లు తెరిచిన రోజే అన్ని పుస్తకాలు పంపిణీ
- సగానికి తగ్గనున్న బ్యాగు బరువు
- చదువుకోవడమూ సులువు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పాఠశాలల విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి 2 సెమిస్టర్ల విధానంలో అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2023 - 24 విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు ఈ పాఠ్య పుస్తకాలు అందిస్తారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులకు కూడా ఇదే విధానంలో పాఠ్య పుస్తకాలు అందుతాయి. వీటిని మిర్రర్ ఇమేజ్‌లో బైలింగ్యువల్ (ద్విభాషా) విధానంలో ముద్రించి ఇస్తారు. ఇలా రెండు సెమిస్టర్ల విధానంలో పుస్తకాలు ఇవ్వడం వల్ల విద్యార్థుల బ్యాగు బరువు సగం మేర తగ్గుతుంది. విద్యార్థులు కూడా సులభంగా చదువుకోవచ్చని అధికారవర్గాలు చెబుతున్నాయి. నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం పాఠశాల విద్యలో పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఎస్సీఈఆర్టీ దశలవారీగా సిలబస్, పాఠ్య పుస్తకాలను సవరిస్తోంది. దీని కోసం దేశ, విదేశాల్లో ఉన్నత విధానాలపై అధ్యయనం చేసింది. ఎస్సీఈఆర్టీ, ఇతర రాష్ట్ర బోర్డుల పాఠ్యాంశాలు, సిలబస్‌ను సమగ్రంగా అధ్యయనం చేసి ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్కరణలు తీసుకువచ్చారు. 2020 - 2021 విద్యా సంవత్సరం నుండి 'ట్రైమెస్టర్ (మూడు) సిస్టమ్‌తో ద్విభాషా ఆకృతిలో 1 నుండి 5వ తరగతులకు పాఠ్యపుస్తకాలను, రెండు సెమిస్టర్ విధానంలో 6వ తరగతి పాఠ్య పుస్తకాలను అందించారు. 7, 8 తరగతులకు కూడా 2021 - 22 విద్యా సంవత్సరం నుండి రెండు సెమిస్టర్ విధానంలో పుస్తకాలు ఇచ్చారు. అయితే, వివిధ వర్గాలు, నిపుణుల అభిప్రాయాలను అనుసరించి క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలన చేసి టర్మ్ ఆధారిత సిలబస్ పాఠ్య పుస్తకాలలో ఏకరీతి నమూనాను అనుసరించాలని ఎస్సీఈఆర్టీ ఓ నివేదిక ఇచ్చింది. ఈ విధానం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంది. ఎస్సీఈఆర్టీ నివేదిక అన్ని తరగతులకు రెండు సెమిస్టర్ల విధానంలో పాఠ్య పుస్తకాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాప్ రెడ్డి శనివారం విడుదల చేసిన సర్క్యులర్‌లో వివరించారు. రెండు సెమిస్టర్ల పుస్తకాలను ఒకేసారి పాఠశాలలు తెరిచే రోజునే విద్యార్థులకు పంపిణీ చేస్తారు.

భావి కథకులకు కార్యశాల మార్గదర్శనం

- కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత విశ్వనాథరెడ్డి
- రాయలసీమ కథా కార్యశాల ప్రారంభం

కడప కల్చరల్: 'కథా కార్యశాల' ఎందరో భావి కథకులకు మార్గదర్శనం చేయగలదని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి అన్నారు. కవి సమ్మేళనం సాహిత్య వేదిక సహకారంతో యువ కథకులు వేంపల్లె షరీఫ్, కొత్తపల్లి సురేష్ ఆధ్వర్యంలో కడపలోని ఇంజినీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో రాయలసీమ కథా కార్యశాలను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యశాల భవిష్యత్తులో ఉత్తమ రచయితలు తయారయ్యేందుకు ఉపయోగపడగలదన్నారు. కథ బాగా రావడం కోసం తాను ఒక కథను 40 సార్లు తిరగ రాశానని చెబుతూ తాను రచించిన పలు కథలను ఉటంకించారు. సభాధ్యక్షులు, సీనియర్ కథకులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని మాట్లాడుతూ నాలుగు తరాలు గుర్తుండిపోయేలా కథలు రాయాలని సూచించారు. ప్రముఖ కథకులు బండి నారాయణస్వామి, డాక్టర్ శాంతి నారాయణ, రచయిత హరికిషన్, వైవీయూ ఆచార్యులు డాక్టర్ ఎస్.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి అతిథులు యువ రచయితల కథా సంకలనం 'యువ' పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ప్రాథమిక మెరిట్ జాబితా విడుదల

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీలో భాగంగా ప్రాథమిక మెరిట్ జాబితాను విడుదల చేశారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, లేటరల్ ఎంట్రీ జాబితాలను విడివిడిగా డీఎంఈ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అభ్యర్థులు తమ అభ్యంతరాలను ధీర్ఘుఇటుఛిటఆీర్ఘు: ఆఘ్ఘజీ . ఛౌరు మెయిల్‌కు సోమవారం రాత్రి 11:59 గంటల్లోగా పంపాల్సి ఉంటుందని డీఎంఈ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. 631 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న ఖాళీలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించడం ద్వారా ఏర్పడే ఖాళీలను గుర్తించి భర్తీ చేపట్టడానికి చర్యలు చేపట్టారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.